
# ఐక్య ఉపాధ్యాయ


ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 5 సంచిక -08 కృష్ణా/విజయవాడ ఆగస్టు - 2024 పేజీలు - 36 రూ.20.00



ఆగస్టు 10


## యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు


పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి శ్రీ కోనశశిధర్‌కు ప్రాతినిధ్యం


పాఠశాల విద్యాశాఖ కమీషనర్‌కు ప్రాతినిధ్యం


పాఠశాల విద్యాశాఖ ఎడిషనల్ డైరక్టర్‌కు ప్రాతినిధ్యం


ఏపిజిఎల్ఐ డైరక్టర్‌కు ప్రాతినిధ్యం


పాఠశాల విద్య జాయింట్ డైరక్టర్‌కు ప్రాతినిధ్యం


ఎస్.సి.ఇ.ఆర్.టి. డైరక్టర్‌కు ప్రాతినిధ్యం


ఏపిజిఎల్ఐ సహాయ సంచాలకులకు ప్రాతినిధ్యం


నెల్లూరు జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో
యుటీయఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు

## యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం



రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు



రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్

ఐక్యఉపాధ్యాయ
విద్యా విషయక మాసపత్రిక

సంపాదక వర్గం

ఎన్.కుమార్ రాజా
ప్రధాన సంపాదకులు

సంపాదకవర్గ సభ్యులు
కె.ఎస్.ఎస్.ప్రసాద్
నక్కా వెంకటేశ్వర్లు
ఐ.ప్రసాదరావు
ఎం.జోగిరాజు
ఎం.లలితశ్రీ

ఈ సంచికలో...


| | |
|---|---|
| పదవికాసం | - 04 |
| యుటియఫ్ మహా ప్రస్థానం | - 05 |
| రైతు వర్ధిల్లాలి | - 07 |
| ఉద్యమ పోరాట స్ఫూర్తి... | - 09 |
| యుటియఫ్ పతాక గేయ రచయిత | - 11 |
| రైలుబండి (పుస్తక సమీక్ష) | - 12 |
| కొత్త చట్టాలతో న్యాయం ఎవరికి? | - 13 |
| ప్రభుత్వ విద్యాపరిరక్షణ - కార్యాచరణ | - 15 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| సామెతలు - వర్గ కోణం | - 21 |
| విద్యారంగానికి జాంబియా ఒక స్ఫూర్తి | - 22 |
| అభ్యసనానికి అవరోధంగా పాల్ ల్యాబ్ | - 23 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | - 25 |
| ఉద్యమ వార్తలు | - 26 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 32 |



| | | |
|---|---|---|
| 5 సం॥ చందా : | ₹ | 850-00 |
| 2 సం॥ చందా : | ₹ | 375-00 |
| సం॥ చందా : | ₹ | 200-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641


ఐక్యఉపాధ్యాయ
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com

# స్వర్ణోత్సవాలకు సంసిద్ధులు కావాలి

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ చారిత్రక అవసరంగా 1974 ఆగష్టు 10న ఆవిర్భవించింది. 2024 ఆగష్టు 10కి 5 దశాబ్దాలు పూర్తిచేసుకుని స్వర్ణోత్సవాలకు సంసిద్ధమవుతున్నది.

ప్రాంతాలవారీగా, మేనేజ్‌మెంట్లవారీగా ఉపాధ్యాయ ఉద్యమం కొట్టుమిట్టాడుతున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని ప్రాంతాల, అన్ని మేనేజ్‌మెంట్ల, అన్ని కేడర్ల ఉపాధ్యాయులను సమైక్యపరచే వేదికగా ఉపాధ్యాయ ఉద్యమ సంఘంగా ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడింది.

అమరజీవి చెన్నుపాటి ఆశయాల బాటలో పయనిస్తూ నాటి ఉమ్మడి 23 జిల్లాల్లో విస్తరించింది. నేటి నూతన ఆంధ్రప్రదేశ్‌లోను 26 జిల్లాల్లో విస్తరించి రాష్ట్రంలోనే ఏకైక అతిపెద్ద సంఘంగా ఉంది. సంఘ ఆవిర్భావం 1974 నుండి నేటి 2024 వరకు ఈ 50 సం॥ల కాలంలో విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలకై నిరంతరం పోరాడింది. పాలకులు ఎవరున్నా, వారి విధానాలు ఏవైనా ఉపాధ్యాయుల పక్షాన నికరంగా నిలబడి అలుపెరగని పోరాటం చేసింది.

1975లో మూడవ పిఆర్‌సిలో ఎన్‌జిఓలతో సమానంగా స్టేజి, 1979లో ఎన్‌జిఓల కంటే ఉపాధ్యాయులకు ఒక అదనపు స్టేజి, 1982లో రీగ్రూపింగ్ స్కేల్స్, పదోన్నతులు సత్వరమే రానందున ఉపాధ్యాయులకు అప్రయత్న పదోన్నతి పథకం స్కేల్స్, భాషా పండితులకు గ్రేడ్-1 స్కేలు, మున్సిపల్ ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులకు సర్వీసు రూల్స్, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు డైరెక్ట్ పేమెంట్, 1998లో ఉపాధ్యాయ బదిలీలలో కౌన్సిలింగ్ విధానం, అప్రంటీస్ విధానం రద్దు, అప్రంటీస్ కాలానికి రెండు నోషనల్ ఇంక్రిమెంట్స్, ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించడం వంటి అనేక సమస్యల కోసం చేసిన పోరాటాలలో యుటియఫ్ పాత్ర అనిర్వచనీయమైనది. పాత పెన్షన్ విధానం అమలు కోరుతూ, కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రద్దుకై యుటియఫ్ నిరంతరం పోరాడుతూనే ఉన్నది.

నేడు పాఠశాల విద్యారంగం అనేక సవాళ్ళు ఎదుర్కొంటున్నది. పాఠశాల విద్యారంగంలో తరగతుల విలీనం పేరుతో ప్రాథమిక పాఠశాలల వ్యవస్థ కనుమరుగు అవుతున్నది. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అధికమయ్యాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అవసరమయ్యే ఉపాధ్యాయుల సంఖ్య క్రమేపి తగ్గుముఖం పడుతున్నది. దీర్ఘకాలంగా ఉపాధ్యాయ నియామకాలు లేవు. ఈ నేపథ్యంలో విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు చర్చించి, పరిష్కార మార్గాలు వెదకాలి. భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలి.

ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించి 50 సం॥లు పూర్తి అయిన సందర్భంగా 2024 డిసెంబర్ 14,15,16,17 తేదీలలో కాకినాడలో మన సంఘ స్వర్ణోత్సవ సభలు జరుగనున్నాయి. ఈ స్వర్ణోత్సవాల్లో గడిచిన ఐదు దశాబ్దాల ఉద్యమాలను సమీక్షించుకుని భవిష్యత్ ఉద్యమ స్ఫూర్తిని పొందుదాం. అలాగే ఈ స్వర్ణోత్సవ సభల్లో విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై చర్చించి ప్రభుత్వానికి విన్నవిద్దాం. అందుకై యుటియఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు విద్యారంగ శ్రేయోభిలాషులు ఈ స్వర్ణోత్సవాల్లో పాల్గొనేందుకు ఇప్పటినుంచే సంసిద్ధులు కావాలి.

PRINTED AND PUBLISHED BY KANDALA SATYA SUBRAHMANYA PRASAD, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. KUMAR RAJA

## పద వికాసం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | | | 3 | 4 | | |
| 5 | | | | 6 | | | | 7 |
| 8 | | | 9 | | | | 10 | |
| | | 11 | | | | 12 | | |
| | 13 | | | | 14 | | | |
| 15 | | | | 16 | | | | 17 |
| 18 | | | 19 | | | | 20 | |
| | | 21 | | | | 22 | | |
| | 23 | | | | 24 | | | |

## ఆధారాలు

– చక్రి

**అడ్డం**

1) అమెరికా గూఢాచారి సంస్థ
3) అమెరికా కుట్రకు బలైన చిలీ ప్రజా నాయకుడు
8) పేదలకు, బడుగు దేశాలకు ఆశా జ్యోతై అమెరికాకు ధీటుగా నిలబడ్డ ఒకప్పటి దేశం
9) రెండో ప్రపంచయుద్ధానికి కారణమైన నియంత
10) ఇప్పటికీ అమెరికా పక్కలో బల్లెంలా ఉన్న కమ్యూనిష్టు దేశం
13) హిట్లర్‌ను మట్టి కరిపించిన రష్యా అధ్యక్షుడు
14) జాత్యాహంకారంతో లక్షలాదిమంది యూదులు చంపబడ్డ దేశం
18) మొదట కార్మిక విప్లవం వచ్చిన దేశం
19) కట్టుబాటు
20) రోగం
23) చేలగట్టు
24) రక్షక భటుడు

**నిలువు**

2) జనం కలిసి ఉండడం - ఒక్కటై పోవడం
4) లేవండీ - మరోలా
5) కాస్త ఎత్తు పొలం
6) హిట్లర్ కాదు ఇతనో రకపు సర్వెంటు
7) నాన్న తమ్ముడు
11) చిన్న గుడ్డ ముక్క
12) దేహాన్ని కప్పి ఉంచే సహజ కవచం
15) లేత వయసు
16) అమెరికా ఈ తూర్పు దేశంతో పోరాడలేక తోక ముడిచింది
17) లోకం దీనికి దాసోహం
21) ఈ దేశ అభివృద్ధిని చూసి అమెరికా ఏడుస్తున్నది.
22) దక్షణ అమెరికాలో రాగి గనులకు ప్రసిద్ధి చెందిన దేశం

(సమాధానాలు వచ్చే సంచికలో..)

## పాఠకులకు సూచన

పూర్తి చేసిన పదవికాసం 2024 ఆగష్టు 20లోగా ఐక్య ఉపాధ్యాయ పత్రికకు పోస్టు ద్వారా పంపాలి. కరెక్టుగా పూర్తి చేసి పంపిన పాఠకుల పేర్లు వచ్చే సంచికలో ప్రచురించ బడతాయి. సమాధానాలు పంపిన మొదటి పదిమందికి తగిన బహుమతి అందజేయబడుతుంది.

## పదవికాసం జూలై నెల సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | 1 సా | 2 మా | ను | | 3 పో | 4 లీ | సు | |
| 5 బం | | వో | | 6 అం | | జు | | 7 ఆ |
| 8 గా | లం | | 9 ఏం | గి | ల్స్ | | 10 గాం | ధీ |
| రం | | 11 భూ | | లి | | 12 ఎం | | నం |
| | 13 రా | ము | డు | | 14 బం | ద | రు | |
| 15 నే | | లు | | 16 దో | | రో | | 17 ఖ |
| 18 పా | త | | 19 క | పి | ల | | 20 గ | ద్ద |
| లు | | 21 పా | | డీ | | 22 ర | | రు |
| | 23 పో | గా | లం | | 24 సు | ద్దు | లు | |

## పద వికాసం జూలై నెల విజేతలు

1. **జె. శివలీల,** ఇబ్రహీంపట్నం, ఎన్.టి.ఆర్. జిల్లా
2. **ఈడె వెంకట భరత కుమారి,** తిరువూరు, ఎన్.టి.ఆర్.జిల్లా
3. **ఎ.వి.సుబ్బారావు,** కోట, తిరుపతి జిల్లా
4. **పి.సాయిరాజు,** పమిడిముక్కల, కృష్ణా జిల్లా

విజేతలకు అభినందనలు. బహుమతి త్వరలో అందజేయ బడుతుంది.

కవిత

## తెలుగు ఘనత

– **ఈడే వెంకట భరతకుమారి,** తిరువూరు, ఎన్.టి.ఆర్.జిల్లా

పసితనమును వీడిపోక మునుపే
వేల రూపమునని వేడుకాయె
తల్లి భాష వీడి తరలిపోవుటకేను
భరత సూక్తి వినర భావిపౌర

చరిత ఘనత ఉన్న చక్కని మన భాష
తరతరముల కీర్తి తలచుకొనుచు
సర్వవిశ్వమందు సద్వ్యాప్తినొందగ
భరత సూక్తి వినర భావిపౌర

పదము పదముతోను పదునైన పలుకులు
వినగ వినగ విందు వీనులకేను
తెలుగు వెలుగు నింపు తెలుగు భాష
భరత సూక్తి వినర భావిపౌర

ఆది భట్ల చెప్పె అచ్చ తెలుగులోన
హరికథలను ఎంతొ అందముగను
నాటి జనులకెంతొ నచ్చు విధముగను
భరత సూక్తి వినర భావి పౌర




# 5 దశాబ్దాల యుటియఫ్ మహా ప్రస్థానం



ఎస్.కుమార్‌రాజా
ప్రధాన సంపాదకులు
ఐక్యఉపాధ్యాయ

2024 ఆగష్టు 10 నాటికి ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడి 50యేళ్ళు పూర్తి కానున్నాయి. ఈ 5 దశాబ్దాల యుటియఫ్ మహాప్రస్థానం సంక్షిప్తంగా...

1974 ఆగష్టు 10న ఆవిర్భవించిన ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యాయ ఉద్యమంలో నూతన మార్గదర్శనం చేసింది. అప్పటివరకు ప్రాంతాలవారీగా, మేనేజ్‌మెంట్ల వారీగా కేడర్ల వారీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యమాన్ని సంఘటితం చేస్తూ అన్ని మేనేజ్‌మెంట్లు, కేడరు ఉపాధ్యాయులను సంఘటితపరచి రాష్ట్ర వ్యాప్త ఉపాధ్యాయ ఉద్యమ సంఘంగా ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడింది. యుటియఫ్ సంఘం సామాజిక బాధ్యతలతో ఏర్పడిన సంఘం. ఉపాధ్యాయులను ఆర్థికంగా, సామాజికంగా నైతికంగా, వృతిపరంగా అభివృద్ధి చేయడం మన సంఘ ఆశయం. మొత్తం సమాజం యొక్క శ్రేయస్సుతోనే ఉపాధ్యాయుని శ్రేయస్సు ముడిపడి ఉన్నదనే నమ్మకంతో సామాజిక బాధ్యతతో ఏర్పడిన సంఘం. అందుకు అధ్యయనం-అధ్యాపనం-సామాజికస్పృహ కర్తవ్యాలుగా హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా పనిచేయా లన్నది యుటియఫ్ ఆశయం

యుటియఫ్ నిర్దేశించుకున్న ఈ ఆశయాలు, లక్ష్యాలు అందరికీ ఆదర్శాలు అయ్యాయి. మార్గనిర్దేశం చేసాయి. తొలితరం నాయకత్వం త్యాగాలు, క్రమశిక్షణ, పోరాటాలు, నిర్మాణ పద్ధతులు, మహాసభలు సాధించిన ఘన విజయాలు యువ కార్యకర్తలను, ఉపాధ్యాయులను ఉద్యమంలోకి ఆకర్షించాయి. ఏ ఏటికాయేడు సంఘ సభ్యత్వం గణనీయంగా పెరిగి పాతికేళ్ళనాటికే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో లక్ష ఇరవైవేల సభ్యత్వాన్ని దాటింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లోని 23 జిల్లాల్లో విస్తరించింది. ఈ 5 దశాబ్దాల నాటికి నవ్యాంధ్రప్రదేశ్‌లోనూ రాష్ట్రంలోని 26 జిల్లాలోనూ విస్తరించి లక్ష సభ్యత్వానికి చేరుకుంది. ఉపాధ్యాయ ఉద్యమంలో అతిపెద్ద ఉద్యమ సంఘంగా ఉపాధ్యాయ ఉద్యమానికే మార్గదర్శకంగా నిలిచింది.

రాష్ట్రంలో నేడు ఉపాధ్యాయులకు ఉన్న అనేక సౌకర్యాలు అన్ని పోరాడి ఉపాధ్యాయ ఉద్యమం ద్వారా సాధించుకున్నవే. ఈ పోరాటాలను యుటియఫ్ స్వతంత్రంగాను, ఇతర సంఘాల తోను కలిసి నిర్వహించింది. అనేక ఉమ్మడి పోరాటాలను ముందుండి నడిపించింది. రీగ్రూపింగ్ స్కేళ్ళ సాధన, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేల్స్, ఎయిడెడ్ టీచర్లకు డైరక్ట్ పేమెంట్, భాషా పండితులకు గ్రేడ్-1 స్కేలు, మున్సిపల్ టీచర్ల జీతాలు 010 పద్దుతో చెల్లింపు, నోషనల్ ఇంక్రిమెంట్స్ సాధన, అప్రంటీస్ విధానం రద్దు, బదిలీల కౌన్సిలింగ్ విధానం, ఉమ్మడి సర్వీసు రూల్సు సాధన కోసం యుటియఫ్ స్వతంత్రం గాను, సమైక్యంగాను ఉపాధ్యాయ ఉద్యమాలలో అగ్రభాగాన నిలిచి పోరాడింది. సిపిఎస్ రద్దు కోరుతూ యుటియఫ్ విభిన్న పద్దతుల్లో ఉద్యమాలు నిర్వహిస్తూనే ఉన్నది.

యుటియఫ్ ప్రతి 3 సం॥లకు ఒకసారి నిర్వహిస్తున్న మహాసభలు సంఘ విస్తరణకు తోడ్పడ్డాయి. మహాసభల్లో ప్రముఖ వక్తలు, సంఘ నాయకత్వం స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఆహూతలను ఆకర్షించి, అనేక ప్రాంతాల్లో ఉద్యమం విస్తరించ డానికి దోహదపడింది. ఆశయ నిబద్ధత కలిగిన కార్యకర్తలు అధికంగా ఉన్నందున యుటియఫ్ దిన దిన ప్రవర్ధమానం అయింది. యుటియఫ్ పుట్టుకకు, పెరుగు దలకు సుస్థిరతకు అవిశ్రాంత కృషి చేసిన, చేస్తున్న నాయకత్వం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో ఉంది. సంఘంలో హోల్ టైమర్స్‌గా ఉన్న నాయకత్వం ఉన్నారు. ఉపాధ్యాయులతో నిత్య సంబం ధాలు కలిగి, నాయకత్వం క్రింద సుశిక్షుతులైన సైనికులవలె పనిచేస్తున్న జిల్లా, మండల, పట్టణ శాఖలు కార్యకర్తలే యుటియఫ్ అభివృద్ధికి మూలం.

1975లో సంఘ అధికార పత్రికగా 'ఐక్యఉపాధ్యాయ' ప్రారంభించబడింది. పత్రిక ద్వారా యుటియఫ్ చేసిన ఉద్య మాలు సామాన్య ఉపాధ్యాయునికి సైతం చేరువయ్యాయి. 1980లో సంఘ డైరీ తొలుత ప్రారంభించబడింది. అనేక ప్రభుత్వ ఉత్తర్వులు సేకరించి అధ్యాపక దర్శినీలు పేరుతో అప్పటి నుండి ప్రచురించడం జరుగుతుంది. వ్యాయామ

ఉపాధ్యాయులకు వ్యాయమ అధ్యాపక దర్శిని ముద్రించబడింది. ప్రచురణల కమిటీని ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 10వ తరగతి పిల్లల కొరకు మోడల్ ప్రశ్నాపత్రాల పుస్తకాలు అందించబడుతున్నవి. యుటియఫ్ అకడమిక్ సెల్‌ను స్థాపించి విద్యా రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల దృష్టికి తేవడంతోపాటు ప్రభుత్వానికి తగు సూచనలు చేస్తున్నది. ఉపాధ్యాయ సంక్షేమ పథకాలను ప్రకాశం, తూర్పుగోదావరి, నెల్లూరు జిల్లాలలో ప్రారంభించి చనిపోయిన ఉపాధ్యాయుల కుటుంబాలకు ఆసరాగా నిలబడింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో ఉపాధ్యాయుల విరాళాలతో భవనాలు నిర్మించుకున్నాం. ఇప్పుడు అవి మన ఉపాధ్యాయ ఉద్యమ కేంద్రాలుగా వున్నాయి.

సంఘం స్థాపించిన నాటి నుండి అవినీతికి వ్యతిరేకంగా యుటియఫ్ పోరాడుతున్నది. సంఘ స్థాపన రోజుల్లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా అనేక రూపాలలో యుటియఫ్ నిరసన తెలిపింది. నిర్బంధ డిపాజిట్, నిర్బంధ రిటైర్‌మెంట్‌కు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించింది. ఈ పోరాటాల్లో సంఘు కార్యకర్తలు అనేక నిర్బంధాలు అనుభవించారు. ఇటీవల వరకు జరిగిన సిపిఎస్ రద్దు పోరాటాల్లో సైతం యుటియఫ్ నాయకత్వం, కార్యకర్తలు అనేకమార్లు అరెస్టు అయ్యారు.

1976 నుండి శాసనమండలిలో యుటియఫ్ బలపరచిన ఉపాధ్యాయ ప్రతినిధులు శాసనమండలి సభ్యులుగా ఎన్నియ్యారు. ప్రొగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ పేరుతో శాసనమండలిలో విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను ప్రస్తావిస్తూ యుటియఫ్ ఉద్యమానికి అండగా ఉన్నారు. ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా, మన విరాళాలతో వీరిని గెలిపించుకోవడం జరిగింది. ప్రభుత్వం 2 కోట్ల విలువైన స్థలాలు ఇస్తామంటే తిరస్కరించిన నిజాయితీ యుటియఫ్ బలపరచిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలది.

1991 నుండి యుటియఫ్ కృషి ఫలితంగా 2000 సం॥లో అఖిలభారత స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్‌టిఎఫ్‌ఐ) ఏర్పాటు జరిగింది. వివిధ రాష్ట్రాల ఉపాధ్యాయ సంఘాలతో జాతీయ స్థాయి ఉద్యమాల్లో యుటియఫ్ కీలకపాత్ర పోషించింది. సుదీర్ఘకాలం యుటియఫ్ నాయకత్వం, ఎస్‌టిఎఫ్‌ఐలో కీలక బాధ్యతలు నిర్వహించింది. ఇలా యుటియఫ్ ప్రస్థానంలో ఎన్నో...ఎన్నెన్నో...

ఇంతటి మహోన్నత 5దశాబ్దాల ఉన్నత ఉద్యమ చరిత్ర కలిగిన సంఘం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్. ఈ ఉద్యమ ప్రస్థానం మరింత చైతన్యంతో రాబోయే సంవత్సరాలలో ముందుకు సాగాలి. యుటియఫ్ సభ్యులు, కార్యకర్తలు మన సంఘ పూర్వ చరిత్రను సంపూర్ణంగా అధ్యయనం చేయాలి. మన సంఘ పూర్వ నాయకుల త్యాగాలు, వారి జీవనశైలి తెలుసుకుని సంఘ ఆదర్శాన్ని కొనసాగించాలి. మన సంఘ స్వర్ణోత్సవ స్ఫూర్తితో భావి ఉపాధ్యాయ ఉద్యమానికి పునరంకితం కావాలి.


## ఆగస్ట్ 12 ఎస్.టి.ఎఫ్.ఐ. ఆవిర్భావ దినోత్సవం

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్‌ఐ) ఆగస్టు 12న ఆవిర్భవించింది. దేశవ్యాప్త ఉపాధ్యాయ ఉద్యమాన్ని విస్తరించేందుకు ఏర్పాటుచేసిన ఎస్‌టిఎఫ్‌ఐ ఏర్పాటులో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ప్రధాన పాత్ర పోషించింది. తొలుత 1981లో భీమవరంలో తర్వాత నెల్లూరులో జరిగిన మహాసభల్లో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన ఉపాధ్యాయ సంఘ నేతలతో చర్చించి దేశవ్యాప్త ఉపాధ్యాయ ఉద్యమం నిర్మించడానికి నిర్ణయించటం జరిగింది. 1997లో చెన్నైలో జరిగిన సమావేశంలో కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ స్కూలు టీచర్స్ ఆర్గనైజేషన్ (సిసిఎస్‌టిఓ) పేరుతో ఏర్పడింది. 2002లో కలకత్తాలో సిసిఎస్టిఓ రెండవ మహాసభ జరిగింది. ఆ సభలో సిసిఎస్‌టిఓను స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్‌ఐ)గా మార్చుకొని నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆ మహాసభలో ఆంధ్రప్రదేశ్ నుండి ఏపియుటియఫ్, కేరళ నుండి కెఎస్టిఎ, పశ్చిమ బెంగాల్ నుండి ఏబిటిఏ, ఏబిపిటిఏ, రాజస్థాన్ నుండి ఆర్ఎస్ఎస్, పంజాబ్ నుండి జిటియు, హర్యానా నుండి హెచ్‌ఐర్‌ఎస్పీ, త్రిపుర నుండి టిజిటిఏ, టిటిఏ, పాండిచ్చేరి నుండి టిఏపి, తమిళనాడు నుండి టిఎన్పటిఎఫ్, టిఎన్హెచ్ఎస్ఎస్ఆటిఏ, టిఐపిఎస్, జమ్మూ కాశ్మీరు నుండి జె & కెయుటిఏ సంఘాలు హాజరయ్యాయి.

ఎస్‌టిఎఫ్‌ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది. అన్ని రాష్ట్రాల్లో విద్యాహక్కు చట్టం కొరకు రౌండ్ టేబుల్ సమావేశాలు, వర్కుషాపులు, ప్రదర్శనలు ఎస్‌టిఎఫ్‌ఐ ఆధ్వర్యంలో జరిగాయి. దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల సమస్యలపై కోటి సంతకాలు సేకరించి ఎస్‌టిఎఫ్‌ఐ రాష్ట్రపతికి మెమోరాండం ఇచ్చింది. 1994లో ఢిల్లీలో భారీ సభ నిర్వహించి విద్యాసదస్సు నిర్వహించింది. పిఎఫ్ఆర్‌డిఏ బిల్లుకు వ్యతిరేకంగా ఎస్‌టిఎఫ్‌ఐ పోరాటాలు నిర్వహించింది. సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలియజేస్తూ ఎప్పటికప్పుడు సమ్మెలో పాల్గొనడం, సంఘీభావం తెలియ జేయడం జరిగింది.

ఎస్‌టిఎఫ్‌ఐ ప్రస్తుతం 17 రాష్ట్రాలలో విస్తరించింది. యుపి, బీహార్, ఒరిస్సా రాష్ట్రాల్లో విస్తరణ ప్రయత్నాలు జరుగు తున్నాయి.

దేశవ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న సంస్కరణలపై చర్చించి, నూతన విద్యా విధానంలో ప్రభుత్వరంగంలోనే విద్య ఉండాలని, విద్యను కార్పొరేటీకరణ చేయరాదని, బడ్జెట్లో విద్యకు కేటాయింపులు పెంచాలని పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసింది. తదనుగుణంగా పోరాటాలు నిర్వహిస్తున్నది. దేశ వ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న మార్పులు చర్చించి ప్రభుత్వ రంగంలోనే విద్యా ఉండాలని, కార్పొరేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్నది. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు, నూతన విద్యావిధానం- 2020 రద్దు కోరుతూ పోరాటాలు నిర్వహిస్తున్నది. ఎస్‌టిఎఫ్‌ఐ సభ్య సంఘంగా ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవాలను కూడా ఘనంగా నిర్వహించాలి.



# రైతు వర్ధిలాలి

సిహెచ్.శ్రీనివాసరావు
తూర్పుగోదావరి

వరుస కట్టిన కూలీలు వెదురుచేటల్తో నూర్చిన పంట ఎగరబోస్తూ ఉంటే... తూర్పుగాలి రెపరెపల జోరుకి వాళ్ల కాళ్ల కింద ధాన్యం రాశి ఎత్తు క్షణక్షణానికి పెరిగిపోతోంది. ప్రభాత కిరణ కాంతులకు ఆ ధాన్యపుమేటు అచ్చంగా మేలిపర్వతంలాగే ప్రకాశిస్తోంది. పనిలో ఉతంగా కూలీలు పాడుతున్న జానపదాలకి అక్కడున్న గొంతులతో పాటు, కాళ్లూ, చేతులూ శృతి కలుపుతున్నాయి. పొలాలను ఒరుసుకుంటూ పారుతున్న నీటి వాగు... దానిలో విసురు వలలతో చేపలు పడుతున్న నావలు వాళ్లు, ఎగిరి పడుతున్న ధాన్యపు గింజల కోసం ... ఎగిరొస్తున్న రామచిలుకలు, పిచ్చుకల్లాంటి విహంగాలు, చల్లని గాలి, నల్లని మబ్బులు... ఆ ప్రాంతమంతా ఎటు చూసినా ప్రకృతి రమణీయతే!.అక్కడ పల్లె అందాలు, పసిడి పొలాల... మనోహర దృశ్యం కళ్ళను కట్టిపడేస్తున్నాయి.

***

ఊరి ఏటిగట్టు చెట్టు కింద రచ్చబండ మీద కూర్చుని రోజూలాగే కృష్ణారావు,తోటి రైతులు ముచ్చట్లాడుకుంటున్నారు. తల పాగా చుట్టుకుని, చేతిలో దుడ్డి కర్రతో... కురసగా ఉన్న చంద్రావు గబగబా డెక్కుకుంటూ వచ్చి, "తమరి కోసం పట్నపోళ్ళెవరో? కారులో వస్తున్నా రండి" అని గట్టిగా అరిశాడు. నిజానికి అతను అరవలేదు. చెప్పాడంతే! అతని మాట తీరే అంత. ఏంచెప్పినా అరిసినట్లే ఉంటది. తెలిసినా? తెలియకపోయినా? మధ్య మధ్యలో వాళ్ల మాటల్లోకి దూరిపోతుంటాడు. అది అతడి నైజం.

ఇంతలోనే ఖరీదైన కారొకటి వాళ్ళ దగ్గరి రానేవచ్చింది. ముందు సీట్లోంచి ఓ పెద్దాయన, వెనుక నుంచి మరి కొంతమంది దిగారు. వాళ్లు తగిలించుకున్న బ్యాగులు, చేతుల్లో ఉన్న ఫైళ్లు, కట్టుకున్న బట్టలు... వాలకము చూస్తే!నగరం నుంచి వస్తున్న చదువుకున్న పెద్దోళ్లు లాగే అనిపించింది. ఎకాఎకీన రచ్చబండ దగ్గరకే వచ్చేశారు. రెండు చేతులు జోడిస్తూ "మీరేనా కృష్ణారావుగారు?" అని అడిగాడు అందులో ఓపెద్దాయన. కృష్ణారావు లేచి నిలబడి నేనే అన్నట్టు తలూపి వాళ్లకి ప్రతినమస్కారం చేశాడు. అక్కడున్న సిమెంటు బండమీద "కూర్చోండి అంటూ' చేయి చూపిస్తూ వారికి స్వాగతం పలికాడు. కూర్చుని ఒకరి ముఖాలు ఒకరు చూసుకుంటున్నారు తప్ప ఎవరూ మాట్లాడడం లేదు." చల్ల కొచ్చి ముంత దాస్తారెందుకు? ఇక్కడికి ఏ పని మీదొచ్చారు? మీరెవరు? సెలవివ్వండి?" అన్నాడు చంద్రావు నిర్మొహమాటంగా. అతని మాటలకి వాళ్లు స్పందిం చారు. చిరునవ్వుతో తమదైన శైలిలో పరిచయాలు చేసుకున్నారు. వాళ్ల చెప్పే విధానం అక్కడ అందరినీ కట్టిపడేస్తోంది. మాట్లాడుతూనే సంచిలోంచి ల్యాప్టాప్ తీసి డెమో లాంటి పది నిమిషాలు నిడివివున్న వీడియో చూపించారు. వాళ్లు కృష్ణారావు మీదే ఫోకస్ పెట్టి మాట్లాడుతున్నారు. వీడియో పూర్తయింది. లాప్టాప్ మూసేశారు. ఇక ఒకరి తర్వాత ఒకరు ఉపన్యాసం మొదలుపెట్టారు. గ్రామాభి వృద్ధికి వరాలు ప్రకటించారు. ఊరి రూపు రేఖలే మార్చేస్తామని చెప్తున్నారు. వాళ్ల మాటలు గ్రామస్తుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. ఊరి స్థితి, పరిస్థితి మారిపోద్దని ఊహల్లో చూపిస్తున్నారు. అక్కడ రైతాంగమంతా ఒకరికొకరు "సరే" అన్నట్టు మాట్లాడుకుం టున్నారు. "మీరంతా! కూర్చుని, చర్చించుకుని, సమాలోచనతో ఒక నిర్ణయం తీసుకుని చెప్పండి? ఒకవేళ మీకు కుదరకపోతే! మేం ఇంకో ఊరు చూసుకుంటాం. మీ సమాధానం మాత్రం మాకు తొందరగా చెప్పాలి" అంటూ లేచి...కృష్ణారావుకి ఒక విజిటింగ్ కార్డిచ్చి వెళ్ళిపోయారు వాళ్లు. కృష్ణారావు వాళ్ళ మాటలు విన్నాడు తప్ప,వాళ్లకి ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. భుజం మీద ఉత్తరీయం సర్దుకుని మౌనంగా ఇంటి వైపు అడుగులు వేశాడు."ఈనేంట్రా ఏమీ మాట్లాడ్డు"అనుకుంటూ మిగతా రైతులు పంచెలు బిగించుకొని ఎవరికి వాళ్లు ఇళ్ల దారి పట్టారు.

***

వెంకాయమ్మాపేట గోదారిపాయ తీరాన పచ్చటి పల్లె. కృష్ణారావు ఆ ఊళ్ళో పాతికెకరాల మాగాణి ఉన్న రైతు. గోదారి నీళ్లల్లే తియ్యటి మనసు ఆయనది. అందరి కష్టసుఖాల్లోనూ, పేదలను ఆదరించడం లోనూ ముందుండే మనిషి. మాటకారి. ఊరి బాగోగులు కోరే వ్యక్తి. ఏ సమస్య వచ్చినా గ్రామస్తులు ఆయన కాడికే వస్తారు. సేద్యమే వాళ్ల ప్రధాన జీవనాధారం. కష్టానికి వెనకాడరు. కల్మషం లేని మనుషులు వాళ్లు.

***

ఆమర్నాడే కృష్ణారావు నేతృత్వంలో గ్రామ ప్రముఖులు, రైతులు సమావేశమయ్యారు. రైతు సూర్రావు కాపు లేచి "వాళ్ళు చెప్పినట్టు మన పొలాలన్నీ పాలిమర్ ఫ్యాక్టరీకిచ్చేస్తే మన ఊళ్ళో చదువుకున్న పిల్లలందరికీ ఉద్యోగాలొస్తాయి, మనకి డబ్బు కూడా బానే ముట్టజెప్తానంటున్నారు. నన్నడిగితే...! పొలాలు వాళ్ళకమ్మేయడమే మంచిది" అన్నాడు. వెంటనే మరో రైతు సుబ్బారావు అందుకున్నాడు "నా ఒగ్గానొక్కొడుకు ఎక్కడో? దూరంలో ఉద్యోగం చేస్తున్నాడు. ఫ్యాక్టరీ వస్తే వాడు ఊళ్లో మా కళ్ళ ముందే ఉద్యోగం చేస్తాడు. నేను నా పొలం వాళ్లకమ్మేయడానికి సిద్ధం. మిగతా వాళ్ళు కూడా ఇచ్చేస్తే

ఊరు బాగుపడద్దీ" అన్నాడు. "సొమ్ములు లేక నా కూతురికి పెళ్లి చేయలేకపోతున్నాను. నా చేనుకి ఇంత డబ్బెవరిస్తారు? అందుకే నేను కూడా చేను ఫ్యాక్టరీ వాళ్ళకే అమ్మేయాలనుకుంటున్నాను" అన్నాడు ఇంకో రైతు మాచరయ్య. ఒకరిని తరువాత ఒకరు అందరూ వాళ్ల పొలాలను ఫ్యాక్టరీ వాళ్లకి అమ్మేయడానికే మొగ్గుచూపుతూ మాట్లాడారు. తలో మాటతో కాస్త గందరగోళం చెలరేగింది" అందరూ మాట్లాడు తున్నారు. కాని పెద్దాయన నోరు విప్పరేం?" మంటూ పరోక్షంగా కృష్ణారావుని ఎద్దేవా చేశాడు వయసులో పెద్దైన పెద్దిరాజు. " అందరి శ్రేయోభిలాషి కృష్ణారావు గారు. ఊరికి ఇంత మంచి జరుగుతుంటే ఆయన మాత్రం కాదంటారా? మన మాటే ఆయన మాట. మౌనం అంగీకారం" అంటూ ఇంకా ఏవేవో మాట్లాడబోతున్న సుబ్రహ్మణ్య శాస్త్రి భుజం మీద చేయి వేసి నెమ్మదిగా పైకి లేచాడు కృష్ణారావు. శాస్త్రికి విషయం అర్థమై మాటలు ముగించి వెంటనే కూర్చున్నాడు. మాటలు సద్దుమణిగి అంతా ఒక్కసారిగా ప్రశాంతత. కంఠం సవరించుకున్న కృష్ణారావు "లాభాలు బేరీజు వేసుకోవటానికి మనమేమన్నా వ్యాపారస్తులమా?

పాడిగేదె ఒట్టిపోయినా? కడతేరేవరకూ కడుపునిండా తిండిపెట్టి పెంచే మనసున్న మహారాజులం. రైతు బిడ్డలం. మనం తాత ముత్తాతల కాలం నుంచి ఈ ఊళ్లోనే ఉంటున్నాం. ఈ నేల తల్లిఒడిలో, ఆ గోదారమ్మ సేదలో బతుకుతున్నాం. అప్పుడప్పుడూ చిన్న చిన్న ఎద్దళ్ళు తప్ప ఎప్పుడైనా మనం తిండికి కరువు పడ్డామా? మన ఆనందాలకి అనుబంధాలకి బంధం ఈ నేలే కదా? ఇప్పుడు దీన్ని ఫ్యాక్టరీ కోసమని కార్పొరేటోళ్ళకి కట్టబెట్టేస్తే ఎలా? ఇక ఈ ఊళ్లో మనం ఉండగలమా?" అన్నాడు కృష్ణారావు. "ఊరికి బోలెడన్ని వసతులు కల్పిస్తామంటున్నారు. వాటిని మనం పోగొట్టుకుంటే 'సిరొస్తే మోకాలొడ్డి నట్టే' అన్నాడు మరో రైతు బుడెన్ సాహెబు." గోదారమ్మ కనికరించాలి గాని వాళ్లు కల్పించే సౌకర్యాలు మనకో లెక్కా" అన్నాడు కృష్ణారావు."ఫ్యాక్టరీ వస్తే బోలెడంత మందికి ఉద్యోగాలొస్తాయి, పని దొరుకుతుంది. ఏటెలకాలం ఊరు ఇలానే ఉండిపోతే ఎలా? అభివృద్ధి కావొద్దా? కాస్త ముందుచూపుతో ఆలోచించండి కృష్ణారావు గారు" అన్నాడు మరో రైతు." పచ్చని పొలాలు చిదిమేసి కాంక్రీటు కట్టడాలు కట్టేసినంత మాత్రాన... ఊరి అభివృద్ధి జరిగిపోయి ఆ ఊళ్ళో వాళ్లంతా ఆనందంగా ఉన్నారంటే పొరపాటే!" అని కృష్ణారావు చెప్పేలోపే..." సార్ ప్రపంచం చాలా ముందుకు వెళ్ళిపోతోంది. మీరు ఇక్కడే ఉండి ఆలోచిస్తున్నారు. ఊర్లో ఫ్యాక్టరీ వస్తే. గ్రామం అంతా అభివృద్ధి చెంది నెట్ కేఫ్లు, మల్టీ షాపింగ్ కాంప్లెక్సు, డిజిటల్ థియేటర్లు, కాస్మోటిక్ సెంటర్లు, హెల్త్ క్లినిక్లు ఎన్నెన్ని వస్తాయో మీకు తెలుసా? అంకుల్ గారు!" అన్నాడు, పట్నంలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న రమేష్. "నీవు చెప్పేది కరెక్టే రమేష్. పంట పొలాలన్నీ పరిశ్రమలై పోతే! పల్లెలన్నీ పట్నాలైపోతే మనకు తిండి ఎక్కడి నుంచి వస్తుంది? మనకు పల్లెలు పట్నాలు రెండు ఉండాలి. ఈ జగతి నడవాలి అంటే... కొంత వైవిధ్యం ఉండాలి. చదువుకున్నవాడివి నీలాంటి వాళ్లు తాత్కాలిక ప్రయోజనాలు కాకుండా... భావితరాల గురించి కాస్త ఆలోచిం చాలి"అన్నాడు కృష్ణారావు. వెంటనే కొండయ్య లేచి కాస్త కోపంగా "కేవలం మీ స్వార్థం కోసం మీరు వ్యతిరేకిస్తున్నారు. మీరు భూస్వాములు. ఎలాగైనా బతికేస్తారు. ఎకరం,రెండెకరాలు జాగాలు ఉన్న సన్న కారు రైతులం మేం!. పండిన పంటకి గిట్టుబాటు లేక, ఉన్నదాంతో బతకలేక, రోజు గడవక...ఎన్నో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం. భూమిని ఫ్యాక్టరీకి అమ్మితేనే మా బతుకులు బాగుపడతాయ్" అనేశాడు. కృష్ణారావు నవ్వుకుంటూ తన పొలంలో ఉద్దారకత్వం చేసే గంగరాజుని పిలిచాడు. అతను కృష్ణారావుకి నమ్మిన బంటు. పొలం పనులు, ఇంటి పనులు అన్ని అతని చేతి మీదే జరుగుతాయి. ఊరి జనానికి కూడా అతను సుపరిచితుడు. తన్ని గంగయ్యని కూడా చాలామంది పిలుస్తారు. కృష్ణారావు పై మాటల యుద్ధం ఎక్కుపెట్టిన కొండయ్యకి, గంగరాజు స్వయానా బాబాయ్ కూడా. "నిన్న ఫ్యాక్టరీ వాళ్ళు ఫోన్ చేసి నాతో ఏమన్నారో?

ఒకసారి వీళ్ళందరికీ అర్థం అయ్యేలా చెప్పు గంగయ్యా" అన్నాడు కృష్ణారావు. గంగరాజు వెనుక నుంచి జనం మధ్యకి వచ్చాడు. రాత్రి ఫ్యాక్టరీ వాళ్లు కృష్ణారావుతో మాట్లాడిన విషయాలన్నీ పూసగుచ్చినట్లు ఇలా చెప్పాడు. " "కృష్ణారావు గారు మీ గ్రామం అందరిలో బుర్రన్న మనిషి మీరు. మీరు ఊం అంటే... మాకు పనైపోద్దండి. ఏదోలా మీరే మీఊరి పొలాలు ఫ్యాక్టరీకి ఇచ్చేట్టు చూడాలి. మీ మేలు ఊరికినే ఉంచుకోం లేండి! మీ పొలానికి అందరికీ ఇచ్చిన రేటు కంటే రెట్టింపు చెల్లిస్తాం. మా కంపెనీ ఆరు రాష్ట్రాల్లో ఉంది. చాలా పెద్దది, మీక్కూడా తెలుసు. అలాగే ఫ్యాక్టరీ నిర్మాణంలో మీకొక సివిల్ కాంట్రాక్ట్ కూడా ఇప్పిస్తాం. మీరు రికమండ్ చేసిన వాళ్ళకి ఉద్యోగాలు కల్పిస్తాం. ఒక కోటి రూపాయలు నజరానా ఉంటుంది. ఒక కారు గిఫ్ట్ కూడా తమరికి అందజేస్తాం. మేము ఇన్నిచోట్ల ఫ్యాక్టరీలు పెట్టగలుగుతున్నామంటే... నడప గలుగుతున్నామంటే మీలాంటి వాళ్ళ సహకారమే కదా?! మీకు మా ఫ్యాక్టరీ ఎప్పుడు లాయల్ గానే ఉంటుంది. మా నుంచి ఎలాంటి సాయాన్నైనా పొందొచ్చు. వీలైనంత తొందరగా పని కానిచ్చేయండి సార్. మీ ఊర్లో మీ మాటకి తిరుగులేదు లెండి!"అన్నార"ని ముగించాడు గంగరాజు. గంగయ్య మాటలకి వాళ్లంతా ఒక్కసారిగా నిర్ఘాంత పోయారు. కృష్ణారావు "ఇప్పుడు చెప్పండి నేను స్వార్థపరుణ్ణా?" అనేసరికి, అప్పటివరకు ఆవేశంతో ఊగిన వాళ్లంతా ... బిక్క మొహాలు వేశారు. కృష్ణారావు"మీ మాటల్ని నేనేమీ తప్పు పట్టడం లేదు, అలా అని కోపమూ లేదు. మీకుండే సాధక బాధలు, పరిస్థితులు అలా మాట్లాడిస్తాయ్. నేను అర్థం చేసుకోగలను. ఫ్యాక్టరీ పెడితే ఉపాధి దొరుకుతుంది, నిజమే!. కానీ సుఖం, సంతోషం, ఆరోగ్యం, ఆహ్లాదం, ఆనందం ఇవి కూడా జీవితంలో ఉండాలి. మనందరికీ ఇప్పుడవి మెండుగా ఉన్నాయి. సమస్యలంటారా? ఎంత గొప్ప వాళ్ళకైనా? అప్పుడప్పుడు వస్తూనే ఉంటాయి. కష్టనష్టాల్ని నెగ్గించుకుంటూ గడపడమే జీవిత పరమార్థం. ఇప్పుడు ఫ్యాక్టరీ అన్న ప్రస్తావన రాకపోతే! అసలు వాళ్లు మన దగ్గరికి వచ్చుండకపోతే మనం ఏం చేసేవాళ్ళం?. బ్రతకలేమా? బాధలు, బందీలు అనేవి చాలావరకు మన మనసులోనే ఉంటాయి. మన ఆలోచన తీరులోనే ఉంటాయి. ఫ్యాక్టరీ అనుకుంటు న్నాము కానీ, దాంతోపాటు వచ్చే పరిణామాలు కూడా మనం ఊహించాలి. పాలిమర్స్ ఫ్యాక్టరీ రాగానే వెంటనే విషవాయువులు లీక్ ప్రమాదం పొంచి ఉంటుంది. విడుదలైన వ్యర్థ జలాలు మన గోదావరి పాయలో కలిసి మన నీళ్లను విష తుల్యాలుగా మార్చేస్తాయి. ఇక దాని నుంచి నిత్యం ఉద్భారమయ్యే పొగలో కాలుష్యం, ధూళి మనమే పీల్చాలి. చెత్త, శబ్ద కాలుష్యం, ఇవన్నీ నిరంతరాయంగా మన గ్రామం పై దాడి చేస్తూనే ఉంటాయి. ఏళ్ల నుంచి పెరిగిన ఈ పెద్ద పెద్ద వృక్షాలు, ఈ కొండలు గుట్టలూ అన్నీ కూడా ఫ్యాక్టరీ వచ్చిన తర్వాత కనుమరుగైపోతాయి. ఊరి స్వరూపమే మారిపోద్ది. ఇప్పుడున్న స్వచ్ఛత, పచ్చదనం, చల్లదనం,

(తరువాయి 20వ పేజీలో )

## ఉద్యమ పోరాట స్ఫూర్తి

# వి.సూర్యనారాయణ రాజు



### మన ఉద్యమ నాయకులు

వత్సవాయి సూర్యనారాయణ రాజు 20.08.1940న జన్మించారు. తండ్రి వెంకట మాచిరాజు, తల్లి జానికమ్మ. స్వగ్రామం పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం తాలూకా చినమల్లాం గ్రామం. సూర్యనారాయణ రాజుగారి తండ్రి మాచిరాజు, పిన తండ్రులు మల్లేశ్వరరాజు గోపాలరాజు-ముగ్గురూ పరపాలనకు వ్యతిరేకంగా సాగుతున్న స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకైన కార్యకర్తలు. వామపక్ష భావాల పట్ల ఆకర్షితులయ్యారు. అవి తెలంగాణా సాయుధ పోరాటం సాగుతున్న రోజులు. సామ్య వాదం సోషలిజం ఆలోచనలను మొగ్గలోనే తుంచి వేయాలని ప్రభుత్వం తీవ్ర నిర్బంధ కాండనములు పరుస్తున్న రోజులు. రాజుగారి కుటుంబంపై పోలీసు దాడులు పెరిగాయి. పిన తండ్రులు మల్లేశ్వరరాజు, గోపాలరాజులను అరెస్టు చేసి జైలులో నిర్బంధించారు. రాజుగారి తండ్రిని ప్రజలు కరువోరుమిల్లి గ్రామం తీసుకుని వెళ్లి కడుపులో దాచుకుని రక్షణ కల్పించారు. ఆ తరువాత కలువోరుమిల్లి వెంకట మాచిరాజు స్థిర నివాసమైంది. చిన్ననాటి ఈ సంఘటనలు రాజు మనస్సులో ప్రజల కొరకు పాటుపడాలనే భావనను నాటాయి.

సూర్యనారాయణ రాజు బాల్యం భీమవరం తాలూకా 'దిరుసుమల్లు' గ్రామంలో మేనమామ దాట్ల నరసింహరాజు ఇంట గడిచింది. ప్రాథమిక విద్యని అక్కడే పూర్తి చేసాడు. రాజు చురుకుదనాన్ని చూసి ముచ్చటపడ్డ రుద్రరాజు నరసింహరాజు అతడిని పోడూరు తీసుకునివెళ్ళి మార్టేరు హైస్కూలులో చేర్చాడు. 3 సం॥ల తరువాత స్వగ్రామం కరువోరుమిల్లి తిరిగి వచ్చాడు. తరువాత తన గ్రామానికి దగ్గరలో వున్న ఆచంట హైస్కూలులో చేరాడు. రోజు 7 కి.మీ. దూరంలో వున్న హైస్కూలుకి నడచి వెళ్లి రావడం, ఇంటివద్ద వ్యవసాయపు పనులలో తండ్రికి సాయపడడం, హైస్కూలులో అన్యాయాలకు అక్రమాలకు వ్యతిరేకంగా సమ్మెలు పోరాటాలు - లాంటి కార్యక్రమాలతో రాజు చదువు అంతంత మాత్రంగా సాగింది. తండ్రికి పాఠశాల నుండి తరచుగా ఫిర్యాదులు వచ్చేవి. రాజుని బాగా చదివించాలనే ఆకాంక్షతో వారి తండ్రి సూర్యముఖి అనే బిఇడి టీచరు సంరక్షణలో వుంచాడు. కాని విద్యార్థి ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్న రాజు చదువుపై అంతగా కేంద్రీకరించలేదు.

హైస్కూలు చదువు తరువాత ఇల్లు చేరిన రాజు గ్రామంలోని వ్యవసాయ కూలీలను సమీకరించి వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించాడు. వరి కోతలు కోసి, కోయించి సంఘ కార్యకలాపాల నిర్వహణకు అవసరమైన నిధిని సమకూర్చాడు.

స్వగ్రామమైన కరువోరుమిల్లిలో అస్పృశ్యులు రామాలయ ప్రాంగణంలోనికి ప్రవేశించడం నిషిద్ధం - కాని అగ్రవర్ణాల వారు మాత్రం ఆ ప్రాంగణంలోనే సూర్పిళ్లు చేసుకునేవారు. రాజు అగ్రవర్ణాల వారిని ఎదిరించి అదే ప్రాంగణంలో అస్పృశ్యులచే మాసుళ్లు చేయించారు. అగ్రవర్ణాల నుండి వచ్చిన ఒత్తిడి వ్యతిరేకతలను లక్ష్య పెట్టలేదు.

తరువాత కొంతకాలం సినిమా హాలులో పనిచేస్తూ కార్మికులను సమీకరించి యూనియన్ ఏర్పాటు చేసాడు. జీతాలు పెంచుట, సెలవుల సౌకర్యం కల్పించుట, ప్రమాదాలు జరిగినప్పుడు నష్టపరిహారం ఇప్పించుట లాంటి సమస్యలపై సినిమా హాలు యజమానితో రాయబారం జరిపారు. హాలు యజమాని తన బంధువు అయిన్పటికి బంధుత్వాన్ని ఆవలికి నెట్టి కార్మికులను సమ్మెకి సన్నద్ధం చేసారు. వారి హక్కులు సాధించి పెట్టారు.

#### వివాహం

యువకుడిగానే రాజు సమాజంపట్ల స్పష్టమైన అవగాహన నేర్పరచుకున్నారు. పీడితులు పీడకుల దయాదాక్షిణ్యాలతో గాక పోరాటాల ద్వారా మాత్రమే వారి ప్రయోజనాలు సాధించుకొన గలరని విశ్వసించాడు. కాబట్టి ఉద్యమాలు నిర్మించడం, పోరాటాలు చేయడం అనివార్యం. తన అభిప్రాయాలకు ఆదర్శాలకు అన్ని విధాల సహకరించ సిద్ధపడిన రాధామణిని సమాజంలో నెలకొని వున్న సాంప్రదాయ పద్ధతులను తిరస్కరించి ఆదర్శ వివాహం చేసుకున్నారు.

#### ఉపాధ్యాయ ఉద్యమంలో

రాజు మెట్రిక్యులేషన్ తరువాత ఏలూరులో సెకండరీ గ్రేడ్ ట్రైనింగ్ పూర్తిచేసి 1964లో అమలాపురం మున్సిపల్ టీచర్‌గా ఉపాధ్యాయ వృత్తిలో చేరాడు. కార్యకర్తగా ఉపాధ్యాయ ఉద్యమంలో ప్రవేశించాడు. ఉపాధ్యాయులతో స్నేహ సంబంధాలు పెంచుకున్నాడు. వారి మధ్య సంఘీభావాన్ని పెంచి, సమస్యల పరిష్కారానికి కృషి చేసాడు. ఉద్యమం పట్ల కార్యకర్తలకు అవగాహనను, సామాజిక స్పృహను, నాయకత్వ లక్షణాలను పెంచేందుకు ఉద్యమ తరగతు

లను ఏర్పాటు చేసి శిక్షణనిప్పించే వాడు. కార్యకర్తలకు కుటుంబ పరంగా గాని, సామాజికంగా గాని ఏవైనా సమస్యలు వుంటే తెలుసుకుని వాటిని పరిష్కరించేవాడు. ఉద్యమమే ఊపిరిగా పనిచేసి రాష్ట్ర సంఘంలో తూర్పుగోదావరి జిల్లా శాఖను అగ్రభాగాన వుండే శాఖగా తీర్చిదిద్దారు.

**విచ్ఛిన్నతలనధిగమించి**

ఒంటెత్తు పోకడలు, అభిప్రాయ భేదాల వలన ఉద్యమం విచ్ఛిన్నతకు గురైంది. 1968లో సంఘం చీలిపోయి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిస్టర్డు) ఏర్పడింది. ఈ విచ్ఛినాన్ని ఎదుర్కొని జిల్లాలో ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిలబెట్టింది రాజు. కార్యకర్తలను కలుపుకుని, యాజమాన్యాల యొక్క, ప్రజా ప్రతినిధుల యొక్క, ఉద్యోగుల యొక్క వ్యతిరేకతను అధిగమించ గలిగాడు.

విచ్ఛిన్నకారులు అనే ముద్రవేసి కొందరు ముఖ్యకార్యకర్తలను సంఘం నుండి గెంటివేసే చర్య చేపట్టింది ఫెడరేషన్ నాయకత్వం – దీనితో 1969 గుడివాడ మహాసభలో కొంత ఘర్షణ జరిగింది. నాయకత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా 200మంది ముఖ్య కార్యకర్తలు 1972 రజతోత్సవ సభల నుండి వాకౌట్ చేసారు. 1972లో మొదట రాష్ట్ర సమైకృతను సమర్ధించి 'జై ఆంధ్ర ఉద్యమం' పేరుతో రాష్ట్రం విడిపోవటాన్ని వ్యతిరేకించిన నాయకత్వం, ఆ తరువాత డిసెంబరు 30,31 తేదీలలో విజయవాడలో సమావేశం జరిపి తమ స్వీయ రాజకీయాభిప్రాయానికి అనుకూలంగా ప్రత్యేక ఆంధ్రకి అనుకూలంగా తీర్మానం చేయించింది. దీనికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడిన ముఖ్యులలో రాజు ఒకరు.

**యుటియఫ్ ఆవిర్భావంలో కృషి**

తరువాత రాష్ట్ర వ్యాప్తంగా మరొక సంఘాన్ని పెట్టడంకంటె మార్గాంతరం లేని పరిస్థితులలో 1974 ఆగష్టు 10న విజయవాడలో ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) స్థాపించబడింది. యుటియఫ్ సంస్థాపక నాయకులలో రాజు అగ్రగణ్యులు. అలాగే 1974 అక్టోబరు 20,21 తేదీలలో రాజమండ్రిలో తొలి మహాసభ జరిపి ఒక చారిత్రక కర్తవ్యాన్ని నిర్వహించిన వారిలో రాజుగారు ముఖ్యులు. ఆ తరువాత యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖను సమరశీల పోరాట శాఖగా తీర్చిదిద్దడంలో సూర్య నారాయణరాజు నిర్వహించిన పాత్ర మరువలేనిది; మరపురానిది. చేసిన నిర్ణయాలను అమలు జరిపేందుకు ఎన్ని ఒడిదుడుకులు అవాంతరాలు ఎదురైనా దృఢంగా నిలబడగలగడం రాజు అలవరచుకున్న సంస్కృతి. అనుభవాల నుండి నేర్చుకుంటూ క్రమంగా పరిజ్ఞానాన్ని పెంచు కొనడం రాజు అభివృద్ధి చేసుకున్న అలవాటు.

**పరిచయాలు**

వివిధ రాజకీయ పార్టీల నాయకులతో, ఉన్నతాధికారులతో, ప్రజాప్రతి నిధులతో, మేధావులతో పరిచయాలు పెట్టుకుని, ఆ పరిచయాలను ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉద్యమ విస్తృతికి ఉపయోగ పెట్టేవాడు. నిజాయితీ పరులను అభినందించే వాడు. వారిపట్ల చాలా అణకువగా ప్రవర్తించేవాడు. అవినీతిపరులు ఎంతటి ఉన్నత స్థానాలలో ఉన్నప్పటికి పోరాటానికి జంకేవాడు కాదు.

**సమస్యలపై వివిధ పోరాట రూపాలు**

ఉపాధ్యాయుల సమస్యల పట్ల రాజుకి సరియైన అవగాహన వుండేది. ప్రాతినిధ్యాల ద్వారా సామరస్యంగా పరిష్కారమయ్యేందుకు ప్రాధాన్యతనిచ్చేవాడు. అధికారులకు అవసరమైన సమయాన్నిచ్చి వేచి వుండేవాడు. అనివార్యమైనప్పుడు ఉపాధ్యాయులను కార్యకర్తలను పెద్ద ఎత్తున సమీకరించి కార్యోన్ముఖులను చేయడంలో ఓర్పు, నేర్పు ప్రదర్శించేవాడు. పోరాటాల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధుల, వివిధ ప్రజా సంఘాల సహకారం తీసుకొనేవాడు.

**వివిధ ప్రజా సంఘాలతో నిరంతర సంబంధాలు**

కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు, విద్యార్థి, మహిళా సంఘాలతోను, ఎన్‌జిఓ, బ్యాంకు, ఎల్ఐసి – లాంటి ఉద్యోగ సంఘాలతోను మంచి సంబంధాలు పెట్టుకుని ఆయా సంఘాలకు సలహాలు ఇవ్వడం, వారి పోరాటాలకు తోడ్పాటునందివ్వడం, ఉపాధ్యాయ ఉద్యమానికి వారికి సహకారం పొందడంలోను చాలా మెలకువ ప్రదర్శించే వాడు.

**పత్రిక, భవనాలు**

తూర్పుగోదావరి జిల్లా ఉద్యమ వ్యాప్తికి పటిష్ఠతకు పత్రిక అవసరాన్ని గుర్తించి 'వాయిస్ ఆఫ్ టీచర్స్' అనే పత్రికను నడిపాడు. దానిని ఉద్యమానికి ఉపకరించే ఆయుధంగా తీర్చిదిద్దాడు. ఈనాడు వివిధ జిల్లా శాఖలు ఉద్యమ వార్తలను అందించేందుకు పత్రికలు నడుపుతున్నారు. జిల్లా ఉద్యమ వార్తల ప్రచురణకు ఆద్యుడు సూర్య నారాయణ రాజు.

అమలాపురంలో ఎంప్లాయిస్ హోమ్‌ను సమకూర్చడం లోను, జిల్లా కేంద్రమైన కాకినాడలో ఉద్యమ భవనానికి ఆర్థిక వనరులు సేకరించడంలోను రాజుగారి కృషి అపారం. ఆయన అడిగితే ఎవరూ లేదు, కాదు అనేవారు కాదు. సామాజిక సమస్యలపై ఆయనతో విభేదించేవారు కూడ ఆయన నిజాయితీని, వ్యక్తిత్వాన్ని, త్యాగశీలతను, నిబద్ధతను గౌరవించేవారు.


**భయం పిరికితనం రాజు నిఘంటువులో లేవు**

కేంద్ర ప్రభుత్వం అత్యవసర పరిస్థితి ప్రకటించి కలాలకు గళాలకు సంకెళ్లు వేసిన రోజులలో సైతం ఒక ఉపాధ్యాయుని అక్రమంగా బదిలీ చేసిన ప్రభుత్వ అవినీతిని బాహాటంగా విమర్శించినందుకు రాజు 1976 నవంబర్ 26 నుండి 1977 ఏప్రిల్ 1వరకు రాజమండ్రిలో కారాగారవాస శిక్ష అనుభవించాడు.

1990 నుండి ఆయన ఆరోగ్యం క్రమంగా క్షీణించింది. కాని ఉద్యమ కార్య క్రమాలలో ఏనాడూ విశ్రాంతి కోరలేదు. 26.03.1993న ఆయన అమలాపురంలో తుదిశ్వాస విడిచారు. చివరి క్షణం వరకు ఉద్యమాలలో పాల్గొంటూ, పోరాటాలు నడిపిస్తూ నాయకత్వం వహిస్తూనే ఉన్నారు. అందుకు సూర్యనారాయణరాజు పోరాట స్ఫూర్తినిస్తూ ఉపాధ్యాయుల మనస్సులలో కలకాలం ఉంటారు. సూర్యనారాయణ రాజు స్మృతి చిహ్నంగా కాకినాడలో రెండు అంతస్తుల భవనం నిర్మించబడింది.

యుటియఫ్ పతాక గేయ రచయిత

# కడలి గంగిశెట్టి



మన ఉద్యమ నాయకులు

కడలి గంగిశెట్టి తూర్పుగోదావరి జిల్లా, రాజోలు తాలూకా వైనతేయం కొత్తపల్లిలో జన్మించారు. కవిగా... కళాకారుడిగా... ఉద్యమ కార్యకర్తగా... ప్రజా సేవకుడుగా చిరస్మృతుల్ని నింపి 13.02.1985న రాజమండ్రిలో హృద్రోగంతో మరణించారు. ఆయనకివే మా జోహార్లు!

వీరు మొదటి నుండి వామపక్ష రాజకీయాభిప్రాయాలు కల్గి, చేనేత కార్మిక సంఘంలోనూ, వ్యవసాయ కార్మిక సంఘంలోనూ పనిచేసి ఆ తర్వాత ఉపాధ్యాయ వృత్తి చేపట్టారు. అమలాపురం తాలూకా కార్యదర్శిగా, ముమ్మడివరం సమితి అధ్యక్షుడిగా, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కౌన్సిలర్‌గా వివిధ బాధ్యతలు నిర్వహించి ఉపాధ్యాయ ఉద్యమ వ్యాప్తికి, చైతన్యానికి ప్రతీకగా నిల్చారు.

1976 అత్యవసర పరిస్థితి కాలంలో, ముమ్మిడివరం సమితి ఆందోళనా కార్యక్రమం సందర్భంగా సమితి అధికారులు 'ఉద్యమంతో సంబంధం లేద'ని వ్రాసి ఇమ్మనగా నిరాకరించి పోరాటంలో పాల్గొన్నందున నిర్బంధ రిటైర్‌మెంట్‌కు గురయ్యారు. 'ఉద్యమమా... ఉద్యోగమా' అని అగ్ని పరీక్ష వచ్చినప్పుడు ఉద్యమం వైపే నికరంగా నిలబడి త్యాగ సాంప్రదాయం చాటిన ఆదర్శజీవి ఈయన.

చెన్నుపాటి నాయకత్వంలో గల కార్యకర్తలపై 48-58 మధ్య కాలంలో రాజకీయ రంగుపూసి నిర్బంధకాండకు గురిచేసిన కాలంలో నెల్లూరు ప్రజావైద్యశాల డా॥ రామచంద్రారెడ్డి గారి వద్ద వైద్యం నేర్చుకుని.... దానిని కూడా ప్రజాసేవకు వినియోగించిన ధన్యజీవి ఈయన.

బుర్ర కథలుగా, పిట్టల దొరగా అనేక వైజ్ఞానిక ప్రదర్శనలిచ్చి 'చెన్నుపాటి జీవిత చరిత్ర' బుర్రకథగా వ్రాసి స్వయంగా పలు సభల్లో గానం చేసారు. ఐక్య ఉపాధ్యాయ పాఠకులను తన గేయాల ద్వారా అలరించారు. అన్నిటికంటే కలకాలం నిల్చిపోయే యుటియఫ్ పతాక గేయం 'ఎగురవెయ్.... ఎగురవెయ్... ఎర్రని జెండా! రచయితగా శ్రీ గంగిశెట్టి ఉద్యమ చరిత్రలో చిరంజీవి!

వీరికి భార్య... ముగ్గురు కుమారులు... ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గత సంవత్సరం వారిలో ఒక కుమారుడు మరణించారు.

శ్రీ గంగిశెట్టి గారి సంతాప సభ కె.జగన్నాధపురంలో ఫిబ్రవరి 24న జరిగింది. జిల్లా నలుమూలల నుండి వచ్చిన వందలాది ఉపాధ్యాయులు ఆ సభలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

కవిత

## నేటి చదువులు

– సి.వి.కె., పటమట, ఎన్.టి.ఆర్.జిల్లా

చిత్రమైన చదువులు
విచిత్రమైన విద్యలు
బండబారిన బడులు

ఆలోచించడం ఆవలబెట్టారు
ప్రశ్నించడం పక్కనబెట్టారు
చిలక పలుకులకు పట్టంగట్టారు

తర్కానికి తావుండదు
చర్చలకు సమయముండదు
చెప్పే చదువులకు సార్థకం ఉండదు

ఇంపోజిషన్లతో విసుగు పుట్టిస్తారు
చూచి రాతలతో చావగొడతారు
పరీక్షలతో ప్రాణం దీస్తారు

పాఠ్య పుస్తకం తెరవరు
పాఠాలు చదవరు
పరీక్షల్లో పాసైపోతారు

చదువు సరకై పోయింది
జ్ఞానంతరుగై పోయింది
లోక జ్ఞానం కరువైపోయింది

పుస్తక సమీక్ష




రైలు బడి జపాన్ బాష లో తొలిసారిగా ప్రచురించబడిన చిన్న పిల్లల పుస్తకం గా ప్రాముఖ్యత పొందినది. తర్వాత ఇంగ్లీష్ లోకి అనువదించబడి తదుపరి దాదాపు అన్ని ప్రపంచ భాషల్లో అంటే సుమారుగా 35 భాషల్లో అనువాదానికి నోచుకుని రమారమి ఒక కోటి పుస్తకాలు అమ్ముడయ్యాయంటే ఈ చిన్ని పుస్తకం ఎన్ని మస్తకాలను ఉత్తేజపరచిందో, ఎంతటి ఆదరణ పొందిందో మాటల్లో చెప్పనవసరం లేదు. ఈ పుస్తకం చదివి నేను నా బాల్యంలోకి వెళ్ళలేదు అన్న మనిషే ఉండడు అంటే అతి శయోక్తి కాదేమో.

పుస్తకంలోని ప్రధాన పాత్ర పేరు టోటో - చాన్.

ఒకటో తరగతి చదివే చిన్నారి. ఒకటో తరగతి లో ఈ చిన్నారి చేసే అల్లరి భరించలేక బడి నుండి పంపించటంతో కథ మొదలు అవుతుంది. విషయం తెలుసుకుందామని పాఠశాలకు వచ్చిన టో టో చాన్ తల్లికి తరగతి ఉపాధ్యాయురాలు చెప్పే ఫిర్యాదుల చిట్టా వింటే తల తిరిగి పోతుంది. మీ అమ్మాయి తరగతి పిల్లలందరినీ పాడు చేస్తోంది తీసుకెళ్లండి మీ పిల్లని అని బిగ్గరగా చెప్పినా బిడ్డని క్షమించే తల్లి మనసు అందరికీ అనుభవమే అనిపించక మానదు. మీ పిల్ల బల్ల సొరుగును ఎక్కువసార్లు మూసి తెరవటం, క్లాసులో నిలబడి ఉండటం, కిటికీ దగ్గర నిలబడి బయట వెళ్లే బ్యాండ్ మేళం వాళ్ళని పిలిచాడు. ఇలా ఒకటి కాదు అన్ని తలనొప్పులే మీ అమ్మాయితో అంటూ ఏకరవు పెట్టిన టీచర్ మొహం ఎర్రబడి పోగా తల్లి ఇవేమి తప్పులు కాదుగా ప్రతీ ఇంటా పిల్లలు చేసే అల్లరి అతి సాధారణం అనుకున్నది.

ప్రస్తుతం టో టో చాన్ను మరొక బడిలో చేర్చే ప్రయత్నంలో రైలు నుండి బయటికి వచ్చే మార్గంలో స్టేషన్ మాస్టర్కి తనెంతో అపురూపంగా చూసుకుని దాచుకున్న రైలు టికెట్ను ఇవ్వవలసి రావటం అయన అవన్నీ ఒక పెట్టెలో ఉంచటం తో ఆ ఉద్యోగం గమ్మత్తుగా అనిపించి పెద్ద పెద్దయ్యాక టికెట్ కలెక్టర్ అవుతాను అంటుంది టోటో తల్లితో.

మరి గూడచారి అవుతాను అన్నావుగా నిన్నటిదాకా అంటూ తల్లి అనేసరికి అసలు టికెట్ కలెక్టర్, లోపల గూడచారి అనేయ్యటం చదువరులకు నవ్వు తెప్పిస్తుంది. రైలెక్కి ఒక స్టేషన్ నుండి మరొక స్టేషన్ లో దిగటం తో కథలో మరొక అంకం మొదలౌతుంది. కొత్త బడిలోకి తన తల్లి టో టోను తీసుకెళ్లటం, రైలు పెట్టెల్లో తరగతి గదులు ఉండటం టో టోకి ఆశ్చర్యంగా, ఇష్టంగా తోస్తుంది.



ఎం.జోగిరాజు
ఐక్యఉపాధ్యాయ
సంపాదకవర్గ సభ్యులు

అక్కడికి వెళ్ళగానే హెడ్ మాస్టర్ గారికి నమస్కారం చేసి తల్లి టో టోని రైలు బడిలో చేర్చుదామని వచ్చామని చెప్పటంతో ఆయన టో టోని చిరునవ్వు తో చూసి కుర్చీలో కూర్చోమని, తల్లిని బయట వేచి చూడమని చెప్పటం టో టోకి ఆనందం అనిపిస్తుంది. మీరు హెడ్ మాస్టారా, లేక స్టేషన్ మాస్టారా అని అడిగేస్తుంది టో టో పెద్దాయనని. దానికి ఆయన నేనే బడికి హెడ్ మాస్టర్ని, నీ గురించి చెప్పు అంటాడు. ప్రశ్నలు వేస్తారేమో అనుకుంటూ బెరుకుగా అడుగు పెట్టిన టో టోకి ఇలా ఆయన అడగటం ఎంతో ఆనందంగా తోచటంతో ఈ వాగుడు కాయ నోటికి తాళం తీసినట్లయింది.

తన చిన్నప్పటి విషయాలు, గతంలో తనను పంపించేసిన బడి గురించి, అక్కడ టీచర్ గురించి, బల్ల సొరుగు గురించి అన్నీ పూస గుచ్చినట్టు చెప్పుకొచ్చింది టో టో.

అంతేనా ఇంకా ఏమి లేవా అని హెడ్ మాస్టర్ అడిగే సరికి ఇంకా తన బట్టల గురించి, ఇంకా బోలెడు కబుర్లు ఆ ఏడేళ్ల చిన్నారి తాత గారితో చెప్పేకబుర్ల లాగా చెప్పుకొచ్చింది. ఉదయం 8 గంటలకు మొదలైన టో టో కబుర్లు మధ్యాహ్నం 12 గంటలకు అంటే సుమారుగా నాలుగు గంటలు సాగాయి. అసలు అంత ఓపికగా, ఓర్పుగా టో టో మాటలు విన్నవారెవరు లేరంటే ఆశ్చర్యమే. నువ్వు ఈ బడిలో పిల్లవి ఈరోజు నుంచి అని హెడ్ మాస్టారు అనటం టో టో జీవితంలో మంచి మలుపు.

మధ్యాహ్న భోజన సమయంలో పిల్లల్ని హెడ్ మాస్టర్గారి పలకరింపు ఏమి తెచ్చుకున్నారు బాక్సులు చూపించండి అనటం "సముద్రం నుంచి కాస్త, కొండల నుంచి కాస్త "తెచ్చుకున్నారా అని అడగటం దాని అర్థం ఏమిటో తెలియరాలేదు టో టోకి మొదట్లో" నువ్వు నిజంగా మంచి పిల్లవు తల్లీ నీకు తెలుసా" అని హెడ్ మాస్టర్ ఎప్పటికప్పుడు చెబుతూ ఉండటం నా అభివృద్ధికి ఎలా కారణం అయిందో అంచనా వేయటం అసాధ్యం అంటూ ముందు మాటలో రచయిత్రి రాసుకోవటం సమాజంలో ఉపాధ్యాయులకు, పిల్లలకు మధ్య పెనవేసుకున్న అనుబంధానికి తార్కాణంల అనిపించక మానదు.

వ్యాపార ధోరణుల్లో, విద్యను విపణి వీధుల్లోకి నెట్టిన ప్రస్తుత సమాజానికి దూరంగా, పిల్లల స్వేచ్ఛా, స్వాతంత్రాలకు నెలవుగా పగలు ఒక పూటలో చదువులు, మధ్యాహ్నం నుండి ఆటలు, పాటలు, చిత్రలేఖనం, ఇష్టమైన కృత్యాలు, బొమ్మలు చేయటం, కవితలు, రచనలు, గీతాలు, గేయాలు, ఇలా వారి మేధో వికాసానికి సరిపడేలా బోధన ఉండాలని టొమో అనే బడిని స్థాపించి నడిపిన" "సొసాకు కొబయాషి" గురించి రచయిత్రి రాయడం ఒక సుకృత్యం గా అభివర్ణించదగ్గది.

ప్రాథమిక విద్య అనంతరం ఒక బడిలో సహాయ ఉపాధ్యాయుడి గా బాధ్యతలు చేపట్టిన కొబయాషి, తదుపరి టో క్యో లోని మరో పాఠశాల లో చేరుతాడు. ఈ పాఠశాల స్వేచ్ఛాయుత వాతావరణమే కొబయాషి ని ప్రభావితం చేస్తుంది. రైలు బడికి పునాది వేస్తుంది. పిల్లలు, పెద్దలు, ఉపాధ్యా యులు, తల్లి తండ్రులు ఇలా ప్రతీ ఒక్కరి మస్తకంలో సదా నిలిచిపోయే ఈ "రైలుబడి"ని తప్పక చదవండి.

# కొత్త చట్టాలతో న్యాయం ఎవరికి?






స్వర్ణోత్సవాల నేపథ్యంలో జూలై 21న విశాఖపట్నంలో రాష్ట్రస్థాయి విద్యా సదస్సు జరిగింది. ఈ సదస్సు సందర్భంగా "ఐలూ" జాతీయ కౌన్సిల్ మెంబర్ శ్రీ ఎన్.రమేష్‌బాబు ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన క్రొత్త న్యాయ చట్టాలపై అవగాహన కలిగించారు.

సాధారణంగా ప్రభుత్వాలు చేసే చట్టాలు ప్రజలకు మేలు కలిగించేవిగా ఉండాలి. ప్రజలకు హాని కలిగించే చట్టాలు ప్రభుత్వాలు రూపొందించినపుడు ప్రజలు వ్యతిరేకించడం, చివరకు వాటిని రద్దు చేయడమో లేదా హానికరమైన అంశాలను మార్పు చేయడమో జరుగుతుంది.

సాధారణ ఎన్నికలకు ముందు జరిగిన పార్లమెంటు చివరి సెషన్‌లో కేంద్ర ప్రభుత్వం మూడు న్యాయ చట్టాలను ప్రవేశ పెట్టింది. బ్రిటీష్ వలస పాలకుల నాటి చట్టాలస్థానే నూతన చట్టాలను రూపొందించినట్లు ప్రభుత్వం చెప్పింది. ఈ చట్టాలలో ప్రజలకు మేలు కలిగించే అంశాలు పెద్దగా లేకపోగా ప్రజలను, ప్రజా ఉద్యమాలను అణచివేసే అంశాలు మెండుగా ఉన్నాయి.

ఇప్పటివరకు అమలులో ఉన్న 'ఇండియన్ పీనల్ కోడ్' (ఐపిసి), 'క్రిమినల్ ప్రొసీజర్ కోడ్' (CrPC) మరియు 'ఇండియన్ ఎవిడెన్సు యాక్ట్' (IEA)ల స్థానే 'భారతీయ న్యాయ సంహిత' (BNS), 'భారతీయ నాగరిక్ సురక్షా సంహిత'(BNSS), 'భారతీయ సాక్ష్య అధిన్యాయం' (BSB) పేరుతో మూడు క్రొత్త న్యాయ చట్టాలు 2024 జూలై 1 నుండి అమలులోకి వచ్చాయి. న్యాయ స్థానాల పరిధిని, అధికారాలను కుదించివేసి దేశాన్ని ఒక పోలీసు రాజ్యంగా మార్చే చట్టాలివి. ఈ చట్టాలలో ఉన్న అంశాలను ఒక్కొక్కటిగా పరిశీలించాలి.

### మేజిస్ట్రేట్ అధికారాలు ఎవరివి?

సాధారణంగా ఎంఆర్‌ఓ, ఆర్‌డిఓ, కలక్టర్లు ఆ,యా స్థాయిల్లో మెజిస్ట్రేట్‌లుగా వ్యవహరిస్తారు. అయితే వారి జోక్యం కొన్ని సివిల్ వివాదాలకే పరిమితం. పలు వివాదాలు ఏర్పడినపుడు వీరు వ్యవహరిస్తున్న తీరు కారణంగా వీరికి గల మేజిస్ట్రేట్ అధికారాలను తొలగించాలనే వాదన కూడా ఉంది.

వాస్తవానికి నేరం జరిగిన సందర్భంలో కస్టడీ, రిమాండ్‌లపై నిర్ణయం తీసుకోవలసింది న్యాయమూర్తులే. కాగా ఇప్పుడు వచ్చిన కొత్త చట్టాలలో "జ్యుడిషియల్ మెజిస్ట్రేట్" బదులుగా "మేజిస్ట్రేట్" అని మాత్రమే పేర్కొన్నారు. 1793లో వారన్ హెస్టింగ్స్ "ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్"లుగా పోలీసులు వ్యవహరించకూడదు అంటూ ఒక నిబంధన పెట్టారు. కాని ఇప్పుడు మారిన నిబంధన వల్ల ఎంఆర్‌ఓ, ఆర్‌డిఓ, కలక్టర్లేకాక పోలీసు ఉన్నతాధికారులు డిఎస్‌పి, ఎస్‌పి సైతం కస్టడీ, రిమాండ్ వంటి అంశాల విషయంలో నిర్ణయం తీసుకునే వీలు ఏర్పడింది.

మర్డర్, రేప్ వంటి కేసుల్లో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 164 ప్రకారం సాక్షులను ప్రత్యేకంగా విచారించేందుకు న్యాయమూర్తులకు మాత్రమే అవకాశముండేది. సాక్షులకు తగిన రక్షణ లేనపుడు, రేప్ వంటి కేసులలో న్యాయమూర్తి ఒక్కరే ఉన్నపుడు వాంగ్మూలం తీసుకుని రికార్డు చేసే అవకాశం ఉంది. వారి ఇచ్చిన సాక్ష్యాన్ని బట్టి నేరం జరిగిందా? లేదా? అనేది జడ్జి నిర్ణయించి తీర్పు చెప్పేవారు. ఇప్పుడు అదే పని ఒక సాధారణ మేజిస్ట్రేట్ కూడా చేయవచ్చు. కోర్టుకు పోకుండా సాక్షులను భయపెట్టి కేసు మార్చివేసేందుకు అవకాశం దీనివల్ల ఏర్పడుతుంది. అంతేకాదు ఎదురు తిరిగితే సాక్షులపైనే కేసు పెట్టి శిక్ష విధించే నిబంధన కూడా చేర్చబడింది. ఇది ప్రజల హక్కులపై తీవ్ర ప్రభావం కలిగిస్తుంది.

### ఎఫ్ఐఆర్ నమోదు ఇక ఆలస్యమేనా?

మర్డర్, రేప్, కిడ్నాప్, దొమ్మి వంటి సంఘటనలు జరిగినప్పుడు బాధితులు గాని, వారి తరపున ఎవరైనా గాని ఫిర్యాదు చేయవచ్చు. తగిన సాక్ష్యాధారాలు లేకపోయినప్పటికీ జరిగిన సంఘటన మూడు నుండి ఏడేళ్ళు శిక్ష విధించదగ్గ నేరమైతే ఫిర్యాదు చేసిన వారి వాంగ్మూలంతో ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చు.

కాని, మారిన చట్టం ప్రకారం ఫిర్యాదు అందిన 14 రోజులలోగా దర్యాప్తు చేయవచ్చని, ప్రాథమిక ఆధారాలుంటేనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని చెప్పారు. ఇది సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధం.

ఉదా:కు వరకట్న వేధింపుల కేసులో భార్య అసహజ మరణానికి గురైతే ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి భర్తపై కేసు పెడతారు. ఇప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి 14 రోజుల వ్యవధి ఇచ్చిన కారణంగా రాజీ పేరుతో కేసు నీరుగార్చే ప్రమాదముంది.

చీటీలు, స్కీమ్‌లు వల్ల మోసపోయిన వారెవరైనా ఫిర్యాదు చేస్తే వెంటనే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేసేవారు. విచారణలో అనేక అక్రమాలు, కుంభకోణాలు బయటపడేవి. మోసపోయిన వారి సంఖ్య పెరిగేది. దోషులకు కఠినమైన శిక్షపడేది. కాని, ఇప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేసేలోపల దోషులు రాజకీయ నాయకుల అండతో తప్పించుకునే అవకాశం ఏర్పడింది.

లాకప్ డెత్‌లు జరిగినపుడు ఐపిసి సెక్షన్ 302 ప్రకారం పోలీసు అధికారిపై ముందుగా మర్డరు కేసు నమోదు చేయాలని, ఆ తర్వాత విచారించాలని సుప్రీంకోర్టు చెప్పింది. కాని, ఇప్పుడు విచారణ పేరుతో సాక్షులను, బాధితుల బంధువులను ప్రభావితంచేసి కేసు లేకుండా చేసే అవకాశముంది. ఒక రకంగా చెప్పాలంటే ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యం డబ్బు, పలుకుబడి ఉన్న వారికి ఉపయోగపడే సాధనంగా మారనుంది.

### ప్రవేటు కేసులతో న్యాయం దక్కేనా?

డబ్బు, పలుకుబడి ఉన్నవారిపై, రాజకీయ నాయకులపై వచ్చే ఫిర్యాదులు పోలీసులు సాధారణంగా తీసుకోని పరిస్థితులు ఉంటాయి. అలాంటప్పుడు బాధితులు న్యాయస్థానాల్లో ప్రవేటు కేసు ఫైల్ చేయవచ్చు. ఇలాంటి సందర్భాల్లో ఐపిసి సెక్షన్ 153(3) ప్రకారం ఎంక్వయిరీ జరిపి 30 రోజుల్లో రిపోర్టు సమర్పించాలని కోర్టు ఆదేశిస్తుంది. రిపోర్టు వచ్చిన తర్వాత తగిన విచారణ చేపట్టి దోషులకు శిక్ష విధిస్తుంది. అయితే కొత్త చట్టంలో పోలీసులు ఇచ్చిన రిపోర్టుపైనే న్యాయస్థానాలు విచారణ చేసేలా చట్టాన్ని మార్చేసారు.

అలాగే పౌరులెవరైనా పోలీసులపై కేసు పెడితే న్యాయస్థానాలు ప్రత్యేక ఎంక్వయిరీకి ఆదేశించేవి. ఇప్పుడు సదరు పోలీసునే కోర్టు పిలిచి విచారించాలి. నేరం ఒప్పుకుంటే సరి, లేకుంటే ఆయన చెప్పినదానినే రికార్డు చేసుకుని కేసు విచారించాల్సి ఉంటుంది.

### ముందస్తు అరెస్టులు ...

వివిధ సమస్యలపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టినపుడు, అలాంటి కార్యక్రమాలకు హాజరు కానివ్వకుండా 41 (ఏ), 151 నిబంధనల పేరిట ముందస్తు నోటీసులు ఇస్తారు. వాటిని కాదని ఆందోళనలో పాల్గొంటే ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు పెట్టవచ్చు. అరెస్టుచేసి కార్యక్రమం పూర్తి అయ్యేవరకు పోలీసు స్టేషన్‌లో నిర్బంధించి తర్వాత విడుదల చేస్తారు. కాని, కొత్త చట్టం ప్రకారం ఆందోళనలో పాల్గొన్న వారిని అరెస్టుచేసి 24 గంటలు పాటు స్టేషన్‌లో నిర్బంధించేలా మార్పులు తెచ్చారు.

అంతేగాదు, జరుగబోయే ఉద్యమాల గురించి తెలిసిన వారు ఆ సమాచారాన్ని పోలీసులకు అందించకపోతే వారిని కూడా అరెస్టు చేయవచ్చు. ఉదా:కు ఒక నాయకుని ఇంటిలో ఉద్యోగుల సమస్యలపై ధర్నా చేయాలని చర్చించారనుకోండి ఆ సమాచారాన్ని ఆ నాయకుని కుటుంబంలో వారు పోలీసులుకు ముందుగా సమాచారం ఇవ్వాలి. లేకుంటే వారిని కూడా నాయకునితో బాటు అరెస్టు చేయవచ్చు. ఇవి ఉద్యమాలను అణచివేసే ఆలోచనలు తప్ప మరొకటి కాదు.

### బేడీలు ఎవరికి?

బేడీలు వేయడం అనేది ఎవరికైనా అవమానకరంగానే వుంటుంది. కరుడుగట్టిన నేరస్థులను లేదా తీవ్రమైన నేరానికి పాల్పడ్డ వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచేటప్పుడు లేదా ఒక కోర్టు నుండి మరొక కోర్టుకు తీసుకు వెళ్లేటప్పుడు కస్టడీ నుండి తప్పించుకోకుండా ఉండేందుకు బేడీలు వేస్తుంటారు. అలాగే రాజ్యానికి వ్యతిరేకంగా వ్యవహరించిన వారికి కూడా బేడీలు వేస్తారు.

గతంలో ప్రజా సమస్యలపై ఆందోళన చేసేవారిపై కేసులు పెట్టినా, అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లినా బేడీలు వేసేవారు కాదు. దీనివల్ల వారు ప్రజా సమస్యలపై తమ ఆందోళన కొనసాగిస్తూనే ఉండే వారు. 30,40 నుండి వంద కేసుల వరకు నమోదు అయిన ప్రజా ఉద్యమ కారులు ఎందరో ఉన్నారు. కేసులు విచారణకు ఏళ్ళు పట్టినా వారిపై పెద్దగా చర్యలు ఉండేవికావు.

ఇప్పుడు కొత్త చట్టం ప్రకారం ఒకటికంటే ఎక్కువ కేసులు ఉంటే ఆ ఉద్యమ కారుని అరెస్టు చేసినపుడు బేడీలు వేయవచ్చు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు జరుగకుండా అణచివేసే విధానమిది. దీనివల్ల కేసులంటే భయం, బేడీలు అంటే పరువుపోయే ప్రమాదముందని భావించే వారు ఉద్యమాలలోకి రాకుండా పోయే ప్రమాదముంది.

మరొక అంశమేమంటే ఐపిసి సెక్షన్ 153ఏఏ ప్రకారం వ్యక్తులు ఆయుధాలు ధరించి ఊరేగింపులో పాల్గొంటే 6 నెలల జైలు శిక్ష, రూ.2000లు జరిమానా విధిస్తారు. ఈ నిబంధనను ఇప్పుడు తొలగించారు. అంటే తుపాకులు, కర్రలతో ఊరేగితే తప్పుకాదు. ప్రజల సమస్యలపై ఉద్యమిస్తే మాత్రం బేడీలువేసి అవమానిస్తారు.

### ఫెడరల్ హక్కులకు భంగం...

ప్రభుత్వాలు కోర్టుల్లో తమ తరపున వాదించేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించుకుంటాయి. న్యాయవాదుల్లో తమకు నచ్చిన వారిని పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా నియమించుకునే హక్కు ఆ,యా రాష్ట్రాలకూ ఉంటుంది. ఆ విధంగానే ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి కూడా హక్కు ఉండాలి. కాని, ఢిల్లీ రాష్ట్రానికి మాత్రం కేంద్ర ప్రభుత్వమే నియమించేలా చట్టం రూపొందించారు. ఇది రాష్ట్రాల ఫెడరల్ హక్కులు భంగం కలిగించడమే అవుతుంది.

### దేశ ద్రోహం చట్టం పాలకులకు ఒక ఆయుధం..

కొత్త చట్టాలలో మరో అత్యంత ప్రమాదకరమైన అంశం ఏమిటంటే, దేశద్రోహాన్ని నిర్వచించిన ఐపిసి సెక్షన్ 124Aను సుప్రీంకోర్టు తొలగించినప్పటికీ, ఇది భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 152లో మరల చేర్చారు. సెక్షన్ 124Aలో లేని భారతదేశ సమగ్రత, సార్వభౌమాధికారములను ఉటంకిస్తూ 'దేశ వ్యతిరేక' నేరాన్ని ప్రవేశపెట్టారు. ఇది సహజంగానే, ప్రజల వాక్ స్వాతంత్ర్యం, భావ వ్యక్తీకరణ మరియు అసమ్మతి హక్కుపై చాలా ప్రతికూల ప్రభావం చూపుతుంది. లోగడ కూడా ప్రభుత్వం అసమ్మతివాదుల పట్ల కఠినంగా వ్యవహరించేది. ఇప్పుడు కొత్త చట్టాలు పరిస్థితిని మరింతగా దిగజార్చాయి.

చట్ట విరుద్ధ కార్యకలాపాలను నివారించేందుకు 'ఉపా' (UAPA) చట్టం తీసుకురాబడింది. ఈ నేరాలను కూడా కొత్త క్రిమినల్ చట్టంలో నేరాలుగా చేర్చారు. దీనివల్ల నిందితుడు ఒకేసారి UAPA, NIA చట్టాల పరిధిలో విచారణను ఎదుర్కోవలసి వస్తుంది. చివరకు ఒక శిక్ష మాత్రమే విధించినప్పటికీ మొత్తం విచారణ ప్రక్రియ ఒక కఠినమైన శిక్ష మాదిరి ఉంటుంది. కొత్త చట్టం ప్రకారం సాధారణ పోలీసు స్టేషన్‌కు కూడా ఉగ్రవాదంపై దర్యాప్తు చేసే హక్కు ఉంటుంది. UAPA కింద ప్రాసిక్యూట్ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాల్సి ఉండగా, కొత్త చట్టం ప్రకారం ఏ సాధారణ పోలీసు అధికారి అయినా ఉగ్రవాదానికి సంబంధించి ఎవరినైనా విచారించవచ్చునన్న విషయం మరింత కలవరపెడుతోంది.

ఈ న్యాయ చట్టాలు ఆమోదించేటప్పుడు చర్చకు ఏ మాత్రం అవకాశమివ్వకుండా మొత్తం ప్రతిపక్ష సభ్యులు 148మందిని బయటకు నెట్టేసి ఈ చట్టాలను ఆమోదించిన తీరు అత్యంత అప్రజాస్వామికమైన ఘటనగా పార్లమెంటు చరిత్రలో నిలవనుంది.

ఆర్టికల్ 348 ప్రకారం చట్టాలను ఇంగ్లీషులో ముద్రించవలసి వుండగా హిందీలో మాత్రమే ముద్రించి అందరికీ అర్థం కాకుండా చేసారు. అంతేకాదు ఏ చట్టమైనా జ్యుడీషియల్ రివ్యూకు లోబడి వుండాలి. కాని ఎలాంటి రివ్యూ చేయకుండానే చట్టాలను స్వాగతిస్తున్నట్లు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ ప్రకటించడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. కనీసం రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదం కూడా పొందకుండానే ఈ చట్టాలు అమలులోకి వచ్చాయి. ఇలాంటి ప్రజావ్యతిరేక చట్టాల అమలును ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి. రద్దయ్యేవరకు న్యాయవాదుల పోరాటానికి మద్దతు పలుకుదాం.

– కె.ఎస్.ఎస్.ప్రసాద్

# ప్రభుత్వ విద్యా పరిరక్షణకు - యుటియఫ్ కార్యాచరణ



కె.ఎస్.ఎస్.ప్రసాద్
రాష్ట్ర ప్రధానకార్యదర్శి

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కావస్తున్నా పాఠశాల విద్యావ్యవస్థను చక్కదిద్దడానికి ఎటువంటి చర్యలు చేపట్టలేదు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన విద్యారంగ సంస్కరణల ప్రభావం మొత్తం విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేసింది. గత పాలకుల నిర్ణయాల ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. గడచిన నాలుగేళ్ళ కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య దాదాపు 10 లక్షలు తగ్గిపోయిందంటే ప్రభుత్వ విద్యా రంగం ఎంత సంక్షోభంలో ఉందో మనకు అర్థమవుతూ వుంది. ప్రస్తుత పరిస్థితులను కొత్త ప్రభుత్వం చక్కదిద్దాల్సి ఉంది. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేలా అకడమిక్, అడ్మినిస్ట్రేటివ్ నిర్ణయాలు చేయడంతోబాటు ఉపాధ్యాయులు సమస్యలను కూడా పరిష్కరించవలసి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ బాధ్యతను గుర్తెరగ చేసేందుకు పూనుకోవాలని, ఈ దిగువ సమస్యలపై కార్యాచరణ చేపట్టాలని జూలై 17వ తేదీన జరిగిన రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది.

### 1. జిఓ 117 రద్దు చేయాలి :

గత ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానం-2020 అమలు పేరుతో అనేక సంస్కరణలు ప్రారంభించింది. విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులను కేటాయించే విధానానికి కొత్త భాష్యం చెప్పింది. విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1-5 తరగతులకు 1:30; 6-8 తరగతులకు 1:35; 9-10 తరగతులకు 1:40 చొప్పున ఉండాలి. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 21మించితే 2వ టీచర్‌ను ఇస్తామని, 3వ టీచర్ పోస్టు కేటాయించాలంటే విద్యార్థుల సంఖ్య 76 మించి ఉండాలని నిర్ణయించారు. ఫలితంగా 12వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలు సింగిల్ టీచర్ స్కూల్స్‌గా మారిపోయాయి. 80%పైగా పాఠశాలలు ఇద్దరు టీచర్లకే పరిమిత మయ్యాయి.

98మందికంటే తక్కువ విద్యార్థులున్న యుపి పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లను తొలగించి ఎస్‌జిటిలను నియమించారు. 6,7,8 తరగతులకు ఒక తరగతికి విద్యార్థుల సంఖ్య 53 మించితేనే 2వ సెక్షన్ కేటాయించారు. అలాగే 137కంటే తక్కువ విద్యార్థు లున్న హైస్కూల్స్‌లో హెడ్మాష్టర్, పిఇటి పోస్టులు తొలగించారు. తరగతికి 60మంది విద్యార్థులుంటేనే రెండవ సెక్షన్ కేటాయించారు. విద్యార్థుల సంఖ్యనుబట్టి కాకుండా సెక్షన్ల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను కేటాయించారు. బోధనతో బాటు బోధనేతర పనులు కూడా తోడవ్వడంతో ఉపాధ్యాయులపై పనిభారం పెరిగింది.

ప్రభుత్వం ఉపాధ్యాయుల పనిభారం తగ్గించాలి. ***జిఓ 117 రద్దు చేసి జిఓ ఎంఎస్ నం.53; తేదీ.12.10.2020 ప్రకారం ఉపాధ్యాయ పోస్టులను కేటాయించాలి.***

### 2. ప్రీప్రైమరీ, 1-5 తరగతులను ఒకే పాఠశాలగా నిర్వహించాలి:

రాష్ట్ర విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలలో భాగంగా మూడు అంచెల విద్యావ్యవస్థ స్థానే ఆరు అంచెల విద్యా వ్యవస్థ ప్రవేశ పెడుతూ జిఓ ఎంఎస్ నం.85, తేదీ.24.12.2021 జారీ చేసారు. 1-5 తరగతులను చీల్చి 3,4,5 తరగతులను 3 కి.మీ. పరిధిలో వున్న యుపి స్కూల్స్, హైస్కూల్స్‌లో విలీనం చేయాలని నిర్ణయించారు. ఉపాధ్యాయ సంఘాలు, పిడిఎఫ్ ఎమ్మెల్సీల ప్రతిఘటనతో విలీన పరిధి 1 కి.మీ.కే కుదించినా 4,457 పాఠశాలల నుండి 3,4,5 తరగతులు హైస్కూల్స్‌కు తరలిపోయాయి. దీని ప్రభావం ఈ విద్యా సంవత్సరం పాఠశాలల్లో విద్యార్థుల చేరికపై పడింది. దాదాపు 7,200 పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా చేరలేదు. 1,2 తరగతులు మాత్రమే ఉన్న పాఠశాలల్లో విద్యార్థులను చేర్చడానికి తలిదండ్రులు ఇష్టపడడం లేదు. అంతేగాదు దాదాపు 20వేల ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 15లోపుకు పరిమితమైంది. ఈ విధానమే కొనసాగితే చాలా తక్కువ కాలంలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉంది. కాబట్టి ప్రభుత్వం ***ప్రీప్రైమరీ తరగతులతో సహా 1-5 తరగతులు ఒకే పాఠశాలగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి గ్రామం / పంచాయితీలో ప్రీప్రైమరీతో సహా ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ఒక మంచి పాఠశాల ఏర్పాటు చేయాలి.***

### 3. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సిలబస్, ఒకే పరీక్షా విధానం అమలు జరపాలి :

2023-24 విద్యా సంవత్సరం నుండి 1000 పాఠశాలల్లో సిబిఎస్ఇ సిలబస్‌ను విద్యాశాఖ ప్రారంభించింది. మరో 5,500 పాఠశాలల్లో ఎస్‌సిఇఆర్‌టి రూపొందించిన స్టేట్ సిలబస్ అమలు జరుపుతున్నది. ఒక దశలో ఈ విద్యా సంవత్సరం నుండి ఐ.బి. సిలబస్ ప్రవేశ పెట్టాలని నిర్ణయించినా అమలు జరుగలేదు. సిబిఎస్ఇ, స్టేట్ సిలబస్ విద్యార్థులు ఇరువురికి ఒకే పాఠ్య పుస్తకాలు అయినప్పటికీ పరీక్షా విధానం మాత్రం వేరుగా ఉంటుంది. హిందీ పాఠ్యాంశాలు ఉపాధ్యాయులకు 'కొరకరాని కొయ్య'గా మారాయి. సిబిఎస్ఇ విద్యార్థులకు హిందీ

బదులు మరొక పరీక్షను ఎంచుకునే అవకాశం ఉంది. కాని స్టేట్ సిలబస్ చదివే వారికి హిందీ పరీక్ష తప్పనిసరి. సిబిఎస్ఇ పరీక్షా విధానంలో 20 మార్కులు, అంతర్గత పరీక్షల్లో పొందే మార్గం ఉండగా స్టేట్ సిలబస్ వారికి ఆ సౌకర్యం లేదు. పైగా ఒకే పాఠశాల వ్యవస్థలో రెండు రకాల సిలబస్‌లు, రెండు రకాల పరీక్షా విధానాలు చోటుచేసుకున్నాయి. ఇది విద్యార్థులతో బాటు ఉపాధ్యాయులకు కూడా ఇబ్బందికరంగా పరిణమించింది. ఒకవేళ స్టేట్ సిలబస్ బోధించే ఉపాధ్యాయుడు సిబిఎస్ఇ పాఠశాలకు బదిలీలపై పోతే ఆ విధానానికి అనుగుణంగా వెంటనే మారలేని పరిస్థితి ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం సిలబస్‌పై దృష్టి సారించాలి. **రాష్ట్రమంతటా ఒకే సిలబస్, ఒకే పరీక్షా విధానం ఉండేలా చర్యలు తీసుకోవాలి.**

### 4. హైస్కూల్స్‌లో రెండు మీడియంలు సమాంతరంగా కొనసాగించాలి :

2008లో సక్సెస్ స్కూల్స్ ఏర్పాటు జరిగింది. ప్రస్తుత రాష్ట్ర పరిధిలో గల 6,500 హైస్కూల్స్‌కుగాను 3,428 పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీషు రెండు మీడియంలలో విద్యాబోధన జరిగేలా సక్సెస్ స్కూల్స్ ఏర్పాటు చేసారు. అవసరమైన చోట ఉర్దూ, ఒరియా, తమిళం, కన్నడ మీడియంలు కూడా ఏర్పాటు చేసారు. దీనివల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నచ్చిన మీడియంలో చదువుకునే అవకాశం లభించడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

2019లో రాష్ట్ర ప్రభుత్వం 'తలిదండ్రుల ఆకాంక్షల' పేరుతో ఇంగ్లీషు మీడియంను నిర్బంధంగా అమలు చేసింది. దీంతో రాష్ట్రంలోని మొత్తం 45వేల పాఠశాలలు ఇంగ్లీషు మీడియం స్కూల్సుగా మారిపోయాయి. పాఠ్యాంశాలను తెలుగు, ఇంగ్లీషు భాషలు రెండింటిలో ముద్రించడంతోబాటు మండలానికి ఒకటి చొప్పున తెలుగు మీడియం స్కూళ్ళు ఏర్పాటు చేస్తామంటూ ప్రభుత్వం హైకోర్టును ఏమార్చింది. దీనివలన పిల్లలకు నచ్చిన మీడియంలో చదువుకునే అవకాశమే లేకుండాపోయింది.

ఫలితంగా 10వ తరగతి విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం నుండి ఇంగ్లీషు మీడియంలోనే పరీక్షలు వ్రాయవలసి ఉంటుంది. ఇప్పటివరకు విద్యార్థులు ఏ భాషలో జవాబులు వ్రాసినా ఉపాధ్యాయులు మార్కులు వేస్తూ వచ్చారు. కాని, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఈ వెసులుబాటు ఉండే పరిస్థితి లేదు. దీనితో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. కాబట్టి విద్యార్థులపై ఇంగ్లీషు మీడియంను నిర్బంధంగా రుద్దే విధానాన్ని పునఃసమీక్షించాలి. **విద్యార్థులు స్వేచ్ఛగా నచ్చిన మీడియంలో చదువుకునేందుకు సమాంతర మీడియంలను కొనసాగించాలి.**

### 5. ఉపాధ్యాయుల పని భారం తగ్గించాలి :

'సాల్ట్' ఒప్పందంతో పేరుతో రాష్ట్రంలో అమలు జరుగుతున్న విద్యారంగ సంస్కరణలకు ప్రపంచబ్యాంకు నిధులు సమకూరుస్తున్నది. సంస్కరణలు అమలు జరుగుతున్న తీరుపై ప్రపంచ బ్యాంక్‌కు ఎప్పటికప్పుడు నివేదికలు ఇచ్చేందుకు విద్యాశాఖ పలు రకాల యాప్‌లు ప్రవేశ పెట్టింది. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, పరీక్ష మార్కులతో బాటు టాయిలెట్లు, మధ్యాహ్న భోజనం, విద్యా కిట్‌లు పేరుతో రకరకాల యాప్‌లలో సమాచారాన్ని ఉపాధ్యాయులు నమోదు చేయవలసి వస్తున్నది. ఇవికాక ఏ సమాచారం కావలసి వచ్చినా ఒక యాప్ / గూగుల్ షీట్ తయారుచేసి పంపడం, ఆగమేఘాలమీద సమాచారాన్ని ఇవ్వమని కోరడం, కాస్త ఆలస్యమైతే మెమోలు, షోకాజ్ నోటీసులతో విరుచుకు పడిపోవడం విద్యాశాఖకు పరిపాటిగా మారింది.

ఇదే సమయంలో ఉపాధ్యాయుడు వివిధ పాఠ్యాంశాలకు సంబంధించి రూపొందించిన వర్క్‌బుక్‌లు, నోట్స్‌లు ప్రతిరోజూ కరక్షన్ చేయవలసి ఉంటుంది. ఉపాధ్యాయుడు వారంలో 48 పీరియడ్లూ పనిచేసినా పని తరగడం లేదు. బోధనకంటే బోధనేతర పనులకే ఎక్కువ సమయం వెచ్చించాల్సిన పరిస్థితి.

**ఉపాధ్యాయుడు స్వేచ్ఛగా పనిచేయాలంటే బోధనేతర పనులు నుండి మినహాయించడంతో బాటు పని భారం తగ్గించాలి.**

### 6. హైస్కూల్స్‌లో నాన్‌టీచింగ్ సిబ్బందిని నియమించాలి :

రాష్ట్రంలో ఉన్న 6,500 హైస్కూల్స్‌లో 95% పైగా పాఠశాలల్లో నాన్-టీచింగ్ సిబ్బంది ఒక్కరూ లేరు. జూనియర్ అసిస్టెంట్లుగాని, రికార్డు అసిస్టెంట్లుగాని లేని పాఠశాలలు కోకొల్లలు. కనీసం ఆఫీస్ సబార్డినేట్ (అటెండర్), నైట్ వాచ్‌మెన్‌లు కూడా లేని పరిస్థితి హైస్కూళ్ళకు దాపురించింది. జీతాల బిల్లులు, పాఠశాల రికార్డులు ఉపాధ్యాయులే తయారు చేయాలి. రాత్రిపూట దొంగతనాలు. ఆకతాయిల అల్లర్ల కారణంగా బడిలో విలువైన సామాగ్రికి సంరక్షణ లేకుండా పోయింది. ప్రభుత్వం అన్ని హైస్కూళ్ళకు నాన్-టీచింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయాలి. అవసరమైతే గ్రామ / వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లను హైస్కూళ్ళలో నియమించే అవకాశాన్ని పరిశీలించాలి.

### 7. ఒక కిలోమీటరు పైబడి దూరం నుండి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలి :

3,4,5 తరగతులను హైస్కూల్స్‌లో విలీనం చేసిన కారణంగా గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు దాదాపు 2-3 కి.మీ. దూరం ప్రయాణించి పాఠశాలకు చేరుకోవలసి వస్తున్నది. దారిలో పశువులు, ట్రాక్టర్లు, మోటారు వాహనాలు వల్ల అనేక ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి. తలిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపడానికి వెనకాడుతున్నారు. కాబట్టి 1 కి.మీ. పైబడి దూరం నుండి వచ్చే విద్యార్థులకు ప్రభుత్వమే రవాణా సౌకర్యం కల్పించాలి.

**8. మధ్యాహ్న భోజన పథకం మెనూ సవరించాలి :**

ప్రస్తుతం పాఠశాలల్లో అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకం మెనూ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా లేదు. మెనూలోని ఆహార పదార్థాలు విద్యార్థులను మెప్పించేవిగా లేవు. బిర్యాని, కిచిడి వంటి పదార్థాలు తినడానికి విద్యార్థులు ఇష్టపడడం లేదు. ప్రతి రోజూ ఇచ్చే కోడిగ్రుడ్లను సైతం విద్యార్థులు తీసుకోవడం లేదు. కనుక ఆ,యా స్థానిక ప్రాంతాల పరిస్థితులను బట్టి మధ్యాహ్న భోజన పథకం మెనూ సవరించాలి.

**9. మున్సిపల్ పాఠశాలల్లో పోస్టులను అప్‌గ్రేడ్ చేసి ప్రమోషన్లు, బదిలీలు వెంటనే జరిపించాలి :**

రాష్ట్రంలో ప్రభుత్వ, పంచాయితీరాజ్ యాజమాన్యాలలో 3వ తరగతి నుండి స్కూల్ అసిస్టెంట్లు విద్యాబోధన చేసేలా ఎస్‌జిటి, తత్సమాన పోస్టులను అప్‌గ్రేడ్ చేసారు. కాని, మున్సిపల్ పాఠశాలల్లో పండిట్, పిఇటి పోస్టులను మాత్రమే అప్‌గ్రేడ్ చేయడం వల్ల మున్సిపల్ హైస్కూల్స్‌లో తగినంతమంది సబ్జెక్టు టీచర్లు లేని పరిస్థితి ఏర్పడింది. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న 1,874 పోస్టుల అప్‌గ్రేడేషన్‌కు ఇప్పటికీ అనుమతి రాలేదు.

అలాగే మున్సిపల్ ఉపాధ్యాయులకు గడిచిన 16 సం॥లుగా సాధారణ బదిలీలు లేవు. గడచిన 5 ఏళ్లలో ఎన్నిమార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం పట్టించుకున్న పరిస్థితి లేదు. మున్సిపల్ టీచర్ల సర్వీస్‌లు విద్యాశాఖ పరిధిలోకి వచ్చిన తర్వాత యుటియఫ్ ప్రయత్నం మేరకు ప్రమోషన్లు, బదిలీలు విద్యాశాఖ నిర్వహిం చేలా సర్వీస్ రూల్స్‌కు సవరణలు ఉత్తర్వులు వచ్చాయి. కాని, ఆర్థిక శాఖ అనుమతి సకాలంలో లభించని కారణంగా ఎన్నికల ముందు ప్రమోషన్లు, బదిలీలు జరుగలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి **పోస్టులు అప్‌గ్రేడ్ చేయడంతోబాటు ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలి.**

**10. మున్సిపల్ టీచర్ల పిఎఫ్ సమస్య వెంటనే పరిష్కరించాలి :**

మున్సిపల్ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు జెడ్‌పిపిఎఫ్ మాదిరిగా పిఎఫ్ ప్రత్యేకంగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు, దానికి ఆర్థికశాఖ అనుమతి రావలసి ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కాని, ఇంతవరకు ఎటువంటి ప్రక్రియ జరుగలేదు. మున్సిపల్ ఉపాధ్యాయులు గతంలో మాదిరి కమీషనర్లు నిర్వహించే పిఎఫ్ ఖాతాలకు వారి నెలవారీ మొత్తాలు జమచేయక లేకపోతున్నారు. అలాగే అవసరాలకు లోన్లు, ఫైనల్ పేమెంట్లు పొందలేకపోతున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అట్లే పిఎఫ్ సౌకర్యం కల్పించే వరకు పాత పద్ధతిలో కమీషనర్లు నిర్వహించే పిఎఫ్ అకౌంట్స్‌లో జమలు, విత్‌డ్రాయల్స్ జరుపుకునేందుకు అవకాశం ఇవ్వాలి.

**11. గిరిజన ప్రాంతాల్లో ప్లస్ టూ స్కూల్స్ ఏర్పాటు చేయాలి :**

ఏజెన్సీ ఏరియాల్లో విద్యాభివృద్ధి క్రమంగా పెరిగేకొద్దీ ఉన్నత చదువులు చదివేందుకు తగినన్ని కళాశాలలు లేవు. 10వ తరగతి పాస్ అయిన గిరిజన విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఆశ్రమ జూనియర్ కాలేజీలు, రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలు సరిపోవడం లేదు. కనుక 200మంది విద్యార్థులు పైబడి ఉన్న హైస్కూల్స్‌లను ప్లస్ టూ స్కూల్స్‌గా ఏర్పాటు చేయాలి.

**12. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో సిఆర్‌టిలను, భాషా వాలంటీర్లను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలి :**

గిరిజన సంక్షేమ పాఠశాలల్లో సుమారు 1700మంది సిఆర్‌టిలు పనిచేస్తుండగా వారిలో 330మందిని మాత్రమే రెగ్యులరైజ్ చేసారు. 10 సం॥ల పైబడి సర్వీస్ కలిగిన వారు దాదాపు మరొక 900మంది ఉన్నారు. వీరిని కూడా రెగ్యులరైజ్ చేయాలి. అలాగే గిరిజన ప్రాంత భాషలను నేర్పించే భాషా వాలంటీర్లను ప్రతి సంవత్సరం కాంట్రాక్ట్ పొడిగించకుండా శాశ్వత ప్రాతిపదికన నియమించాలి. వారికి ఇచ్చే హానరోరియం పెంచాలి.

**13. మోడల్ స్కూల్ టీచర్లకు కారుణ్య నియామకాలు కల్పించాలి:**

మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తూ కోవిడ్ సమయంలోనూ, ఆ తరువాత సుమారు 26 మంది ఉపాధ్యాయులు మరణించారు. సంపాదించే వ్యక్తి మరణించటంతో వారిపై ఆధారపడ్డ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. కనుక వారి కుటుంబాలను తక్షణమే ఆదుకునేందుకు ఒకరికి ఏదో ఒక ప్రభుత్వ శాఖలో కారుణ్య నియామకాన్ని కల్పించాలి.

**14. మోడల్ స్కూల్ టీచర్ల సర్వీస్ రూల్స్ వెంటనే విడుదల చేయాలి. పిజిటిలకు జెఎల్ హోదా కల్పించాలి.**

మోడల్ స్కూల్స్ టీచర్లకు సంబంధించిన రిక్రూట్‌మెంట్, ప్రమోషన్లు, సర్వీస్ రెగ్యులరైజేషన్, సెలవు నిబంధనలు, సిసిఏ రూల్స్, పదవీ విరమణ, రిజర్వేషన్ల వర్తింపు మొదలైన విషయాలకు సంబంధించి ప్రస్తావించే సర్వీస్ రూల్స్ లేక పోవడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. సర్వీస్ రూల్స్ రూపొందించేందుకు విద్యాశాఖ కసరత్తు పూర్తి చేసినప్పటికీ ఇంతవరకు సర్వీస్ రూల్స్ విడుదల కాలేదు.

మోడల్ స్కూల్స్‌లో పిజిటిలు తొమ్మిదవ తరగతి నుండి 12వ తరగతి వరకు పాఠాలు బోధిస్తున్నారు. జూనియర్ కాలేజీ లెక్చరర్స్ కంటే ఎక్కువ సర్వీస్ అందిస్తున్నప్పటికీ వారితో సమానమైన హోదా గాని, పే స్కేల్స్ గాని వీరికి లేవు. జూనియర్ లెక్చరర్లకు రూ.57,100-1,47,760 పే స్కేలు అమలు చేస్తూండగా పిజిటిలకు కేవలం రూ.44,840-1,37,220 స్కేలు మాత్రమే ఇస్తున్నారు.

**ప్రభుత్వం మోడల్ స్కూల్ టీచర్ల ఆవేదన అర్థం చేసుకుని వెంటనే సర్వీస్ రూల్స్ విడుదల చేయాలి. టిజిటిలకు స్కూల్ అసిస్టెంట్, పిజిటిలకు జూనియర్ లెక్చరర్ మరియు ప్రిన్సిపాల్స్ కు గ్రేడ్-1 హెడ్మాష్టర్ హోదాతో బాటు వారితో సమానమైన పేస్కేళ్ళను మంజూరు చేయాలి.**

**15. ఎయిడెడ్ నుండి ఇతర మేనేజ్‌మెంట్ల స్కూల్స్‌లో అబ్జార్బు అయిన ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలి :**

ఎయిడెడ్ పాఠశాలల మూసివేత సందర్భంగా అక్కడ పనిచేసే ఉపాధ్యాయుల సర్వీస్‌లను ప్రభుత్వ, పంచాయతీరాజ్, మున్సిపల్ పాఠశాలల్లో అబ్జార్బు చేస్తూ విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం వారికి కేటాయించిన పాఠశాలల్లో చేరడం జరిగింది. ఆ, యా మేనేజ్‌మెంట్లలో చేరిన నాటి నుండి వారి సర్వీస్ లెక్కించి రావలసిన సౌకర్యాలు వర్తింపజేస్తున్నారు. అయితే వారికి ఇంతవరకు పిఎఫ్ సౌకర్యం కల్పించలేదు. సదరు ఉపాధ్యాయులు 2004కంటే ముందుగా నియామకం పొందినవారు. కనుక నాటినుండి వారి సర్వీస్‌ని పరిగణించి ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన వారికి జిపిఎఫ్ అకౌంట్, పంచాయితీరాజ్ పాఠశాలల్లో చేరిన వారికి జెడ్‌పిపిఎఫ్ అకౌంట్ సౌకర్యం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి.

**16. ఎయిడెడ్ పాఠశాలల ఖాళీలను భర్తీ చేసేందుకు తగు చర్యలు గైకొనాలి :**

సుదీర్ఘ చరిత్ర కలిగినట్టి ఎయిడెడ్ పాఠశాలల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కారణంగా ఆ పాఠశాలల్లో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసేందుకు సైతం వీలుకాకున్నది. ఈ కారణంగా ఆ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు తీవ్రంగా నష్ట పోతున్నారు. అదీగాక, ప్రభుత్వ నిర్ణయాల ఫలితంగా చాలా వరకు ఎయిడెడ్ పాఠశాలలు మూసివేతకు గురికావడమో లేక ప్రభుత్వ సంస్థలలో విలీనం కావడమో జరిగింది. ఇంకా మిగిలి వున్న పాఠశాలలను రద్దుచేస్తే అక్కడ వేరొక పాఠశాల లేని కారణంగా విద్యార్థులు ఇబ్బందికి గురికావలసి వస్తుంది. కాబట్టి ఆ,యా పాఠశాలల్లో ఉన్నటువంటి ఖాళీలను డిఎస్‌సి ద్వారా భర్తీ చేసి వున్న కొద్దిపాటి సంస్థలనైనా ప్రభుత్వం కాపాడాలి.

**17. MTS ఉపాధ్యాయుల సర్వీస్‌లు రెగ్యులరైజ్ చేయాలి :**

1998, 2008 డిఎస్‌సి నియామకాల సందర్భంగా నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేస్తూ గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా 1964మంది 2008 డిఎస్‌సి, 4072మంది 1998 డిఎస్‌సి అభ్యర్థులు ఉపాధ్యాయులుగా నియామకం పొందారు. అయితే వీరికి రెగ్యులర్ ఉపాధ్యాయులకు వర్తించే సౌకర్యాలు ఏవీ లేవు. కేవలం పనిచేస్తున్న పోస్టులో మినిమమ్ టైంస్కేల్ మాత్రమే ఇవ్వడం జరుగుతున్నది. ఇటీవల ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 62 సం॥కు పదవీ విరమణ వయస్సు పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వులు సైతం వీరికి వర్తింపజేయలేదు. కనీసం 2 సం॥ల సర్వీస్ కూడా లేకుండానే 1998 డిఎస్‌సి టీచర్లు రిటైరు అయిపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి **MTS టీచర్ల సర్వీస్‌లు రెగ్యులరైజ్ చేయాలి. వారికి పదవీ విరమణ వయస్సు 62 సం॥లకు పెంచాలి.**

**18. ప్లస్ టూ పాఠశాలల్లో పిజిటి పోస్టులకు ప్రమోషన్లు ఇవ్వాలి:**

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన 292 ప్లస్ టూ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ తరగతులకు బోధించేందుకు స్కూల్ అసిస్టెంట్లను డెప్యుటేషన్ ప్రాతిపదికపై నియమించారు. ఇందుకు గాను వారికి ఒక ఇంక్రిమెంట్‌కు సమానమైన వేతనాన్ని చెల్లిస్తున్నారు. పిజిటిలకు రెగ్యులర్ నియామకాలు కల్పిస్తే ఆ పాఠశాలలు పుంజుకునే అవకాశం ఉంది. కనుక ప్లస్ టూ పాఠశాలల్లో పనిచేస్తున్న **పిజిటి పోస్టులలో అర్హులైన వారికి రెగ్యులర్ ప్రాతిపదికన ప్రమోషన్లు ఇవ్వాలి.**

**19. స్కూల్ గ్రాంట్లు, మెయింటెనెన్స్ గ్రాంట్లు వెంటనే మంజూరు చేయాలి :**

గత 2 సం॥లుగా పాఠశాలలకు స్కూల్ గ్రాంట్లు గాని, మెయింటెనెన్స్ గ్రాంట్లు గాని విడుదల చేయడం లేదు. దీనివలన పాఠశాలకు అవసరమైన సుద్దముక్కలు, డస్టర్‌లు వంటి చిన్న చిన్న వస్తువులు కూడా కొనుగోలు చేయలేని పరిస్థితి. విద్యుత్ చార్జీలు వేల రూపాయల మేరకు బకాయి చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉపాధ్యాయులే తమ జేబునుండి విద్యుత్ చార్జీలు చెల్లిస్తున్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అన్ని పాఠశాలలకు స్కూల్ గ్రాంట్లు, మెయింటెనెన్స్ గ్రాంట్లు వెంటనే మంజూరు చేయాలి.

**20. వేసవి సెలవుల్లో నాడు-నేడు, ప్లస్ టూ తరగతులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవు మంజూరు చేయాలి :**

'నాడు-నేడు' ఫేజ్-2లో భాగంగా తరగతి గదులు నిర్మాణం కొరకు, పాఠశాలలను అందంగా తీర్చిదిద్దడం కొరకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు 2023-24, 2024-25 వేసవి సెలవుల్లో పనిచేసి యున్నారు. అట్లే 2024-25 వేసవి సెలవుల్లో ప్లస్ టూ పాఠశాలల ఉపాధ్యాయులు ఇంటర్ ఫెయిల్ అయిన వారికి తరగతులు బోధించడంతో బాటు జూన్ 1నుండి ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహించియున్నారు. వీరెవరూ వేసవి సెలవులు పూర్తిగా వినియోగించుకోలేదు. కావున ప్రభుత్వ నిబంధనల ప్రకారం వీరందరికీ సంపాదిత సెలవు నమోదు చేసేందుకు తగు ఉత్తర్వులు జారీ చేయాలి.

పై సమస్యల పరిష్కారానికై దశల వారీ కార్యాచరణ ప్రకటించడం జరిగింది.

- **జూలై 22 - 30 వరకు - అధికారులకు విజ్ఞాపనలు**
- **ఆగష్టు 5 - 15 వరకు - ఎమ్మెల్యేలకు విజ్ఞాపనలు**
- **ఆగష్టు 20 - 30 వరకు - 3వేల సంతకాలతో మంత్రులకు వినతులు**
- **సెప్టెంబర్ 1 - 10 వరకు - ముఖ్యమంత్రికి 50వేల పోస్టుకార్డులు**

కార్యాచరణ జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి.

# ప్రశ్నోత్తరాలు



E-Mail Id ikyopadhyaya1975@gmail.com

నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు ఆగష్టు నెలలో ఉద్యోగ విరమణ చేయుచున్నారు. ఆయన 35 సం॥ల సర్వీసు పూర్తి చేసారు. పెన్షన్ లెక్కించే సమయం లో ఎంత వెయిటేజ్ కలుపుతారు?

**- జి.కృష్ణమూర్తి,** నెల్లూరు

**జవాబు** : ఒక ఉద్యోగికి పెన్షన్ లెక్కించేటప్పుడు గరిష్టంగా 33 సం॥లు మాత్రమే తీసుకొంటారు. అంతకన్నా తగ్గినప్పుడు 5 సం॥లు మించకుండా వెయిటేజ్ ఇస్తారు. మీరు తెలిపిన ఉపాధ్యాయుడు 33 సం॥ల కన్నా ఎక్కువ సర్వీసు చేసారు కాబట్టి వెయిటేజ్ ఉత్పన్నం కాదు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు గత సంవత్సరం 24 సం॥ల సర్వీసు పూర్తి చేసారు. ఆయన ఆ తర్వాత డిపార్ట్ మెంట్ టెస్ట్లు పాస్ అయ్యారు. ఆయనకు 24 సం॥ల స్కేలు వర్తించదంటున్నారు. వాస్తమేనా?

**- షేక్ హుస్సేన్,** అనంతపురం
**- బి.సుధాకర్,** తాడేపల్లిగూడెం

**జవాబు** : డిటిఏ లేఖ Fin02-18022/29/2018-H Sec-DTA తేదీ.11.03.2020 ప్రకారం ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంట్ స్కేలు తేదీ దాటి, తర్వాత డిపార్ట్మెంట్ టెస్ట్లు పాస్ అయినా ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ వర్తించదు.

**ప్రశ్న** : ఒక ఉద్యోగి 45 సం॥ల వయస్సు నిండినది. డిపార్ట్మెంట్ పరీక్షలు పాస్ కాలేదు. పదోన్నతి ఇస్తారా?

**- ఎన్.వాసుదేవ రావు,** దుగ్గిరాల

**జవాబు** : జిఓ ఎంఎస్ నం.225 జిఏడి; తేదీ.18.05. 1999 ప్రకారం 45 సం॥లు నిండిన ఉద్యోగికి డిపార్ట్ మెంట్ పరీక్షలు ఉత్తీర్ణత కాకపోయినా అర్హత లుంటే మొదట పదోన్నతి ఇవ్వవచ్చు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయిని 2024 ఆగష్టు 9వ తేదీ వరకు ప్రసూతి సెలవులో వున్నారు. ఆమె ఇంక్రిమెంట్ మాసం జూలై. ఇంక్రిమెంట్ ఎప్పటినుండి ఇస్తారు?

**- పి.మాలతి,** శ్రీకాకుళం

**జవాబు** : సెలవులో వుండగా వేతన పెంపుదల ఉండదు. ఆమె ప్రసూతి సెలవులు అనంతరం ఆగష్టు 10న విధుల్లో చేరినట్లయితే జూలై ఒకటవ తేదీ నుండి ఇంక్రిమెంట్ మంజూరు చేస్తూ ఆర్థిక లాభం ఆగష్టు 10 నుండి ఇస్తారు.

**ప్రశ్న** : ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను ప్రామాణిక తగ్గింపు 50వేల నుండి 75వేలకు పెంపుదల చేసారు. ఈ పెంపుదల అందరూ ఉద్యోగులకు వర్తిస్తుందా?

**- సిహెచ్.నరసింహరావు,** విజయవాడ

**జవాబు** : మినహాయింపులు/తగ్గింపులు వర్తించని నూతన పన్ను విధానాన్ని ఎంచుకునే ఉద్యోగులకు ఈ పెంపుదల వర్తిస్తుంది. మినహాయింపు/తగ్గింపులు వర్తించే పాత పన్ను విధానాన్ని ఎంచుకున్న ఉద్యోగులకు ఇది వర్తించదు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయునికి ఏపిజిఎల్ఐ బాండ్లు నాలుగు న్నవి. మూడు బాండ్లకు చివరి ప్రీమియం చెల్లింపు తేదీ ముగిసింది. చివరి బాండుకు గడువు ఇంకా వుంది. మొదటి మూడు బాండ్ల ప్రీమియంను ఆపేయవచ్చా? లేక నాలుగవ బాండు గడువు ముగిసే వరకు కొనసాగించాలా?

**- బి.పి.ఆచార్యులు,** మచిలీపట్నం

**జవాబు** : అవసరంలేదు. బాండులో పేర్కొన్న ప్రకారం ఏ బాండు ప్రీమియం గడువు ముగిస్తే ఆ బాండుకు సంబంధించిన ప్రీమియం ఆపుకోవచ్చు.

**ప్రశ్న** : శిశు సంరక్షణ సెలవు ఒక స్పెల్ లో గరిష్టంగా ఎన్నిరోజులు వాడుకోవచ్చు? ప్రొబేషన్ కాలంలో వాడుకుంటే ప్రొబేషన్ వాయిదా పడుతుందా?

**- ఎస్.నిర్మల,** ఒంగోలు

**జవాబు** : జి.ఒ.ఎం.ఎస్. నెం. 199 తేది 19-10-2022 ప్రకారం గరిష్టంగా 10 విడతలో వాడుకోవచ్చు అని మాత్రమే ఇచ్చారు. ఒక్కొక్క విడతలో ఎన్ని రోజులనేది లేదు. ప్రొబేషన్ పీరియడ్లో వాడుకుంటే ఆ మేరకు ప్రొబేషన్ వాయిదా పడుతుంది.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

"ఐక్యఉపాధ్యాయ" మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్య మాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్త రాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా:** "ఐక్యఉపాధ్యాయ" యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తి వారివీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

ఇ-మెయిల్ :ikyopadhyaya1975@gmail.comకి పంపవచ్చు.

**- సంపాదకవర్గం**

(తరువాయి 20వ పేజీ )

# రైతు వర్ధిలాలి

ప్రకృతి రమణీయత ఏమీ కనిపించవు. పరిసరాలతో పాటు మనము మారిపోవచ్చు. ఫ్యాక్టరీల్లో యంత్రాల్లాగా మన మనసులు కూడా యాంత్రికంగా మారిపోతాయి. ఇప్పటి నవ్వులు,ఆత్మీయతలు,ఆర్ద్రత, అనుబంధాలు, సత్కాలక్షేపాలు ఆ తర్వాత ఉండకపోవచ్చు. మీరొకటి గమనించాలి. ఇప్పుడు శ్రీమంతులంతా ఫామ్ హౌసులని, ఎస్టేట్లని, విల్లాలని పేర్లు పెట్టుకుని నిశ్శబ్దంగా పొలాల్లోని, పల్లెల్లోని కాలుష్యానికి దూరంగా ఉండడానికి ప్రయత్నిస్తున్నారు. మనమేమో ఉన్న వాతావరణాన్ని పాడుచేసుకుని .. పట్నాలని, ఫ్యాక్టరీలని జోగుతున్నాం."" ఇప్పుడు చెప్పండి మనకి ఫ్యాక్టరీ కావాలా ఇప్పటిలాగే ...ఎప్పటికీ ఆత్మీయంగా స్వచ్ఛమైన బ్రతుకు కావాలా? మీరే తేల్చుకోండి! మా పెద్దబ్బాయి ముంబై జూట్ మిల్లులో ఉద్యోగం మీకు తెలుసుగా?!. మా చిన్న కోడలు ఢిల్లీ చక్కర ఫ్యాక్టరీలో సీనియర్ కెమిస్ట్. ఊర్లో ఫ్యాక్టరీ వచ్చేస్తే నాక్కూడా బిడ్డలంతా ఇక్కడే ఉంటారు. సమాజానికి ఫ్యాక్టరీలు కూడా అవసరమే. వద్దని నేననను. కానీ పండే భూముల్లో కాకుండా. బంజర నేలల్లోనూ, పట్నాల్లోనూ, కొండననేలల్లో జనావాసాలకు దూరంగా ఇండస్ట్రియల్ క్యారిడార్లలో ఉంటే అందరికీ శ్రేయస్కరం" అనేసి కృష్ణారావు కూర్చుండిపోయాడు. కృష్ణారావు మాటలు వాళ్ళ మనసుల్ని తొలిచేశాయి. అందరూ ఆలోచించారు. కృష్ణారావు చెప్పిందే వాస్తవం అన్న నిర్ణయానికి వచ్చారు. "పెద్దలు.. అనుభవజ్ఞులు.. ఎప్పుడూ గ్రామం శ్రేయస్సు కోరేవారు. మీ మాటే! మా మాట సార్! ఇక ఊళ్లోకి రావద్దని ఫ్యాక్టరీ వాళ్ళకి ఫోన్ చేసి చెప్పేయండి! సార్" అన్నారు వాళ్లంతా. "కంగారు పడకండి నేను మాట్లాడుతాను" అనేసి ముగించాడు కృష్ణారావు.

***

ఫ్యాక్టరీ మేనేజర్ వైవి రావు,సి ఎస్ ఆర్ మేనేజర్ తాతారావు మర్నాడు ఒక బ్రీఫ్ కేస్‌తో కృష్ణారావు ఇంటికొచ్చారు. ఆయనకి బొకే ఇచ్చి నమస్కారించారు.వాళ్లని చిరునవ్వుతో స్వాగతించిన కృష్ణారావు "రండి పొలంకు వెళ్లొద్దాం!"మంటూ తీసుకెళ్లాడు. అక్కడ కుప్పగా వేసిన వరి పంటను నూరుస్తున్నారు. కూలీలు, చుట్టుపక్కల రైతులు, ధాన్యం కొనుగోలు దారులు, గ్రామంలో వృత్తి పనివాళ్ళు, కళాకారులతో నూర్పిడి కళ్ళం అంతా కోలాహలంగా ఉంది. ఎవరి పనుల్లో వాళ్ళు నిమగ్నమై ఉన్నారు. పొలంలో వాగు పక్కన గట్టుమీద రావి చెట్టు కింద రాతిబండ పైన గడ్డి పరిచి దానిమీద పరిచిన గోనె సంచులతో అక్కడ ఒక పాన్పు సింహాసనం లా ఉంది. అది కృష్ణారావు. మిత్రులు కూర్చునే జాగా. తనతో పాటు వాళ్ళని కూడా అక్కడ కూర్చోబెట్టాడు కృష్ణారావు. ఒకపక్క జాలువారే నీటిలో నావ ప్రయాణాలు, మరోపక్కకూ చుకు చుకుమంటూ రైళ్లూ, చల్లగా సేదతీరుస్తున్న పిల్ల గాలులు, పక్షుల సైర్విహారం. అక్కడి వాతావరణం వాళ్ళ కళ్ళను కట్టిపడేస్తోంది. ఇంతలో శంకరుడు గబగబా అరిటాకు కోసేసి వాటిలో కేకుల్లాంటి జున్ను ముక్కలు పెట్టి, తాటిబద్దల్ని స్పూన్లుగా చెక్కేసి వాళ్ల చేతులకి అందించాడు. వాళ్లు కాస్త మొహమాటపడుతుండగా "తినండి స్వచ్ఛమైన బెల్లం, కమ్మని పాలతో చేసిన జున్ను. "కల్తీ లేనిది రుచి, ఆరోగ్యం కూడా" అన్నాడు కృష్ణా రావు. అది తింటుంటే ఎంత మధురంగా ఉందో వాళ్ళ మొహాలు చూస్తేనే తెలుస్తోంది. ఎదురుగా పొలంలో కొందరు ధాన్యం ఎగరబోస్తున్నారు. ఇంకొందరు కూలీలు బస్తాల్లోకి ఎగుమతి చేస్తున్నారు. అవతలి గట్టుమీద కొందరు పనోళ్ళు నేల మీదే గుండ్రంగా కూర్చుని హాయిగా భోజనాలు చేసేస్తున్నారు. చుట్టూతా చేరిన కుక్కలకి కూడా వాళ్లు అరిటాకు వేసి తాము తింటున్న దాంట్లో కొంచెం వడ్డించటం ఆశ్చర్యం అనిపించింది రావు గారికి. "ఇది ఇక్కడ పని వాళ్ళకి నిత్యకృత్యం" అన్నాడు కృష్ణారావు వాళ్ల మొహం వైపు చూస్తూ... పక్కనే కొంచెం దూరంలో ఓ ముసలాయన మోటారు షెడ్డులో కూర్చుని వరి పనలతో తదేకంగా ఏదో అల్లుతున్నాడు. కృష్ణారావు అతను వైపు చూపిస్తూ ఆయన మా అయ్య. వయసు 90 సంవత్సరాలు. పక్షుల కోసం వరి కుచ్చులు అల్లుతున్నాడు అని చెప్పాడు. ఈ వయసులో కూడా ఆయన అలాగా?" అంటూ వాళ్ళు ఆశ్చర్యపోయారు. ఇంతలో భట్రాజు లొచ్చి "ధనము కలిగి... ధాన్యము కలిగి... ఐశ్వర్య మిచ్చి... శుభోజయం కలిగి... పట్టిందల్లా బంగారమై... ముట్టిందల్లా మేడ మిద్దెలై... మహారాజులా వర్ధిల్లాలి! చేతి నిండా దానధర్మాలు చేయాలి!"అంటూ దీవించేశారు. ఉద్దారకుడు గంగయ్య వారికి ఒక సంచి నిండా ధాన్యం కొలిసి సాగనంపాడు. గంగిరెద్దుల వాళ్ళు, కమ్మరి వాళ్లు, మా స్టీట్లు, జంగం దేవరలు, కొమ్మదాసులు, బుడబుక్కళ్ళు, హరిదాసులు, పగటివేష గాళ్ళు, పిట్టలదొరలు, దొమ్మరి మేళం ఇలా వృత్తి పనివారు కళాకారులు వస్తూన్నారు. గంగయ్య వాళ్లకి బస్తాల్లో ధాన్యం కొలిసి పంపిస్తున్నాడు. వాళ్లు వెళ్తూ వెళ్తూ కృష్ణారావుకి నమస్కరిస్తూ ఉన్నారు. ఏమిటండీ ఇదంతా అన్నాడు సి ఎస్ ఆర్ మేనేజర్ తాతారావు నివ్వెరపోతూ. కృష్ణారావు సమాధానం చెప్పేలోపే పొలంలోంచి సూరిబాబు మద్ది ఆకుల్లో బొప్పాయి ముక్కలు వేసి వాళ్లకిచ్చాడు. ఇంత మధురమైన బొప్పాయి పళ్ళు తాము ఎప్పుడు తినలేదని వాళ్లు సూరిబాబుకి కితాబిచ్చారు. అణువణువూ క్షణం క్షణం మధురానిభూతి పొందుతున్న వాళ్లు స్పందించకుండా ఉండలేకపోయారు. "ఇక్కడ పొలం పనులు జరుగుతున్నట్లు లేవు. ఏవో తిరునాళ్లు జరుగుతున్నట్లు అంతా పండగ వాతావరణం కనిపిస్తుంది" అన్నారు ఫ్యాక్టరీ ప్రతినిధులు కృష్ణా రావుతో. కృష్ణారావు మాట్లాడుతూ..." నిజమే మానవ మనుగడకి మూలాధార మైన తిండినిచ్చే పంట పొలాల్లో జరిగే ప్రతి సన్నివేశమూ ఒక పండగే మరి. ఇప్పుడంటే ఏవేవో సెలబ్రేషన్స్ వచ్చేశాయ్! రైతు, కూలి, పంటా అంతా అందరికీ శీతకన్నైపోయింది. కానీ గత కాలంలో సంబరాలన్నీ రైతు, పొలాల చుట్టూ ఉండేవి" అన్నాడు కృష్ణారావు. ఒక నిమిషం ఆగి మళ్లా "దుక్కు దున్నితే పండగ,నారు పోస్తే పండుగ, నాట్లు వేస్తే పండగ, చేను కోస్తే పండగ, కుప్పనూరుస్తే పండుగ. చదువుకున్నవాళ్లే వ్యవసాయం దండగ, నమ్ముకున్న భూమిని అమ్ముకుంటుంటేనే పండగంటున్నారు. భవిష్యత్ తరాలు గురించి ఆలోచిస్తుంటే చాలా బాధేస్తుందండి! కార్మిక,కర్షక శ్రమ జీవన సౌందర్యంతో తొణికిసలాడే ఇలాంటి సజీవ చిత్రాలు చెరిపేసి... పొగ గొట్టాల ఫ్యాక్టరీలు నిర్మించేస్తే మాలాంటి హృదయాలు కాంక్రీట్ కట్టడాలైపోతాయంటూ"కృష్ణారావు కళ్ళు ఆర్ద్రత చమర్చాయి. తమాయించుకునేలోపు సైదులు కొబ్బరి బొండాలు చెక్కేసి బొప్పాయి కాడల్ని స్ట్రాలగా మలిచి తాగండి బాబు స్వచ్ఛమైన తీయని కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి ఎంతో మేలంటూ వాళ్లకి ఇచ్చాడు. కొబ్బరి నీళ్లు తాగేసి వాళ్లు ఉన్నఫళంగా ఒకసారిగా లేచి కృష్ణారావు కాళ్ళకి సాష్టాంగ నమస్కారం చేశారు. "ఇకపై ఏ పంట పొలాన్ని పరిశ్రమలకు రికమండ్ చేయం. రైతు వర్ధిల్లాలి!" అంటూ కారెక్కేశారు.

# సామెతలు - వర్గ కోణం



ఎన్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

**ఏ మాటల వెనుక ఏం అర్థం ఉందో తెలుసుకోనంతకాలం ప్రజలు పదేపదే మోసపోతుంటారని** ఒక ప్రముఖ తత్వ శాస్త్రవేత్త చెప్పారు.

ఆ,యా కాలాల సమాజంలో ప్రజలు కొన్ని సామెతలు, వ్యాఖ్యలు, సూక్తులు వాడుతూ ఉంటారు. ఏదో సాదాసీదాగా వాడుతున్నారని అనుకుంటాం. ఈ సామెతలు నిజమే కదా... పాటిస్తే మన మంచికే కదా అనుకునేంతగా మన జీవితంతో సామెతలు పెనువేసుకుపోయాయి. సామెతలు చుట్టూ కథలు ఏమి చెప్పినా. ప్రజల మధ్య పాపులర్ అయిన ఈ మాటలు ఎవరి ప్రయోజనం కోసం ఉపయోగపడతాయో పరిశీలించాలి. సామెతలకు ప్రయోజనం ఏమిటి? వీటికి ఏ వర్గ ప్రయోజనం ఉంటుంది? అర్థం కావాలంటే మనం నివసిస్తున్న సమాజం స్వరూపం తెలియాలి.

వర్గం అంటే ప్రకృతిలో ఉన్న వనరులను తన శ్రమ ద్వారా పనిముట్టుగా మార్చి, ఆ పనిముట్లు ఉపయోగించి వస్తువులను తయారు చేసే వారు కొందరు ఒక వర్గం అయితే, ఆ వస్తువులలో ఉన్న శ్రమను లాభంగా మార్చుకొని అనుభవించే మరొక వర్గం సమాజంలో ఉన్నారు. అంటే శ్రమ చేసే వర్గం, శ్రమ మీద పెత్తనం చేసే వర్గం. ఇరువర్గాలు మన సమాజంలో ఉన్నాయి. ఇవి పరస్పరం తమ ప్రయోజనం కోసం పనిచేస్తాయి. ఆ,యా సందర్భాల్లో ఘర్షణ పడతాయి. సహజంగానే పెత్తనం చేసే వర్గాల యొక్క భావాలు, సామెతలు చలామణి అవుతాయి. ఎందుకంటే వారి అదుపులో మీడియా, ప్రసార సాధనాలు అన్నీ ఉంటాయి. అవి మనందరి భావాలుగా, ప్రజలందరికీ ఉపయోగపడే భావాలుగా ప్రజల్లో షికారు చేయిస్తాయి. ప్రజల బుర్రల్ని ప్రభావితం చేసి వాటికి అనుగుణంగా మనల్ని నడుచుకునేటట్లు చేస్తాయి. కనుక ప్రతి మాటకు వర్గకోణం ఉంటుంది. లోతుగా పరిశీలిస్తే బోధపడుతుంది.

### ఆ,యా కాలాలలో....

బానిస కాలంలో బానిసలు ఆస్తి. వారిని సంతలో పశువుల మాదిరి క్రయవిక్రయాలు చేసుకోవచ్చు. కనుకనే కట్టుకున్న భార్యను, కన్నకొడుకును, తుదకు తనకు తానే అమ్ముడుపోయిన సత్యహరిచంద్ర కథ అంత పాపులర్ అయింది. బానిసల్ని అమ్ముకోవడం తప్పుకాదు అనేది ఆనాటి సమాజం సంప్రదాయంగా ఉంది కనుక... బానిసలు, పశువులు సమానం అనే భావం ఏర్పడింది.

కులంకు పునాదిపడి దానికి బలం చేకూర్చే భూస్వామ్య విధానంలో **కులవృత్తులకు మించిన వృత్తి లేదురా** గువ్వల చెన్నా అనే పద్యాలు ప్రజల మెదడులో నూరి పోశారు. యంత్రం మీద కష్టపడితే కూలి డబ్బులు రాని యాంత్రిక (పెట్టుబడిదారీ) సమాజంలో **కష్టపడు ఫలితాన్ని ఆశించకు,** జరగాల్సింది జరగక మానదు, జరిగేవన్నీ మంచికని అనుకోవడమే మనిషి పని, ఇలా పుంఖాను పుంఖాలుగా సామెతలు, భావాలు ప్రాచుర్యంలోకి వచ్చాయి.

### ప్రస్తుత సమాజంలో...

పేదవాని కోపం పెదవికి చేటు అంటే శ్రమ చేసే పేదవాడు, కార్మికుడు, మధ్యతరగతి వర్గం ఆవేశపడకూడదు, ఇది మన ఖర్మ అని సర్దుకుపోవాలి. పోటీ ప్రపంచంలో **ఎలా గెలిచేమన్నది కాదు గెలవడం ముఖ్యం** అంటే నైతికతకు విలువలేదని చెప్పడం. **ఉల్లి మల్లి ఒకటి కాదు.. కాకి కోకిల ఒకటి కాదు** దీని అర్థం అందరూ సమానం కాదు. కులాలు, మతాలు ఉండటం తప్పు కాదు అనే భావనలకు ప్రాధాన్యత ఇవ్వడం; **పుణ్యంకొద్ది పురుషుడు.. దానం కొద్ది బిడ్డలు,** అడవారు తిరిగితే చెడతారు.... మగవారు తిరగకపోతే చెడతారు లాంటి సామెతలు స్త్రీలను తక్కువ చేసి చూపడానికి పురుషాధ్యికత సమాజ లక్షణాన్ని తెలియజేస్తాయి. మార్కెట్‌లోకి వచ్చే **కొత్త వస్తువులు వెంటనే కొను, లేకపోతే జీవశ్చవం తోసమానం...**మార్కెట్లులో కొత్త వస్తువుల మీద మోజులు పెంచడం.

అడగందే అమ్మయినా అన్నం పెట్టదు... అంటే హక్కుల్ని అడుక్కోవాలి తప్ప పోరాడకూడదు. పరిగెత్తి పాలు తాగే కంటే నిలబడి నీళ్లు తాగడం మంచిది... ఉన్నదానిలోనే సర్దుకుపోవాలి అని; అందరూ బాగుండాలి అందులో నేనుండాలి...ప్రస్తుత సమాజంలో అందరూ బాగుండటం సాధ్యమే కాదు...నీవు మంచిగా ఉంటే, సమాజం దానంతట అదే మంచిగా ఉంటుంది. అంటే ప్రస్తుతం ఉన్న సమాజంలో మంచిని గ్రహించాలి తప్ప రుగ్మతులమీద ప్రశ్నించకూడదు అని చెప్పటం.

### పాలకవర్గ భావజాలానికి ప్రత్యామ్నాయం

పాలకవర్గ భావజాలానికి వ్యతిరేకంగా ప్రజల యొక్క భావజాలాన్ని ముందుకు తీసుకువచ్చిన చార్వాకులు చెప్పిన వాటిని, సోవియట్ యూనియన్‌లో సాహిత్య రంగంలో కృషి చేసిన మాక్సిం గోర్కీ రచనలు, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా వేమన సృష్టించిన పద్యాలు, మతతత్వ ఆచారాలను చీల్చి చెండాడిన కందుకూరి, గురజాడ రచనలు, కులతత్వంపై కత్తి దూసిన పూలేదంపతులు, అంబేద్కర్, పెరియార్, పోతులూరి, జాషువ, సుందరయ్యల సాహిత్యాన్ని, భావాలను నేటి బాలలకు భవిష్యత్ దేశ నిర్మాతలకు నేర్పాలి. **శ్రమ వల్లే వస్తువులకు విలువ, నైతికతే మానవత్వానికి సాక్ష్యం, అవసరం మేరకే వస్తువుల కొనుగోలు, పోరాడకుండా ఏమీ రాదు, ప్రశ్నించడం మానవ సహజ లక్షణం, అందరూ సమానమే, అందరికీ సంపద చెందాలి, పేదవాని కోపం సమాజ మార్పుకు ఉపయోగం** అనే ప్రజలందరి ప్రయోజనా లు నెరవేర్చే, కాపాడే సామెతలు, సాహిత్యంను సృష్టించాలి. దాని కోసం కృషి చేయాలి.

# విద్యారంగానికి జాంబియా ఒక స్ఫూర్తి



ఐ.ప్రసాదరావు
ఐక్యఉపాధ్యాయ
సంపాదక వర్గ సభ్యులు

ఆఫ్రికా ఖండంలోని అతిపేద దేశం జాంబియా. రుణ ఊబిలో కొట్టుకుంటున్న ఈ పేద దేశం ఇటీవలే ఒక వాస్తవాన్ని గ్రహించి అమలు చేస్తుంది. అభివృద్ధి చెందాలంటే విద్య ద్వారానే సాధ్యం అని గ్రహించి, ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి ఏకంగా ఈ సంవత్సరం 100 కోట్ల డాలర్ల రూపాయలు కేటాయించింది. వందల సంఖ్యలో నూతన పాఠశాల భవనాలు నిర్మించాలని, వేల సంఖ్యలో ఉపాధ్యాయులను నియమించాలి అని నిర్ణయించారు. ఈ నిర్ణయం పట్ల ఐక్యరాజ్యసమితి బాలల యునెసెఫ్ సంస్థ అభినందనలు తెలిపారు. జాంబియా ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో 2019లో క్లాస్ లో 40 మంది కంటే తక్కువ ఉండే విద్యార్థులు, నేడు 100 కి పైబడి ఉండుట ఆశ్చర్యం కలుగుతుంది. బడికి సమయానికి కంటే ముందే విద్యార్థులు పాఠశాలలకు చేరుకుంటున్నారు. ఆలస్యంగా వస్తే, కూర్చోవడానికి ఖాళీ ఉండదని... ఆహా! ఎంత మార్పు.

ప్రభుత్వాలు విద్యపై శ్రద్ధ తీసుకుంటే, ఎన్ని మార్పులు వస్తాయో జాంబియా దేశాన్ని చూస్తే అర్థమవుతుంది. దీనికి విరుద్ధంగా మనదేశంలో, మన రాష్ట్రంలో విద్యను ప్రైవేటీకరణ చేయడం జరుగుతుంది. దేశ వ్యాప్తంగా చూస్తే ఈనాటికీ కూడా కొఠారి కమిషన్ చెప్పినట్లు జిడిపిలో 6% నిధులు నేటికీ విద్యకు కేటాయించడం లేదు. ఇంకా 3% శాతం వద్దే ఉంటుంది. జాతీయ స్థాయిలో ఉన్న యన్.ఐ.టిలు, ఐఐటీలు, విశ్వవిద్యాలయాల్లో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం. లేబరేటరీలు గ్రంథాలయాలు లేకపోవడం జరుగుతుంది. ఛాన్సలర్ల నియామకాలు లేవు. నిధులు మంజూరు అవసరాలకు అనుగుణంగా లేవు. రాజకీయ జోక్యం పెరగడంతో పాటు కాషాయికరణ జరుగుతుంది. ఐఐటీలు , నిట్ లో చదివిన విద్యార్థులకు సైతం ఉద్యోగ అవకాశాలు లేకపోవడం జరుగుతుంది. అనగా ఉత్తీర్ణత సాధించినా, నైపుణ్యాలు లేక నిరుద్యోగంతో బాధపడుతున్నారు. మూఢ నమ్మకాలు, విశ్వాసాలను, వాస్తు, జ్యోతిష్య శాస్త్రం వంటి చదువులకు ప్రాధాన్యత సంతరించు కుంది. ఈ ఆధునిక కాలంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, స్టెమ్, సామాజిక శాస్త్రాలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. 2020 నూతన విద్యా విధానం సక్రమంగా లేదు అని గత నాలుగు సంవత్సరాలుగా అభ్యుదయ భావాలు కలిగిన వారు, మేధావులు గొంతెత్తి, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నా, నేటికీ మార్పులు చేర్పులు చేయడం లేదు.. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం పలువురు సూచనలను పరిగణనలోకి తీసుకోవాలి. ముఖ్యంగా విద్యారంగానికి ఎక్కువ నిధులు మంజూరు చేయాలి. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా విద్యావిధానం ఉండేటట్లు చూసుకోవాలి..

ఇక మన రాష్ట్రంలో పాఠశాలలకు కొన్ని మౌలిక సదుపాయాలు ఇటీవల కాలంలో ఏర్పాటు చేసినా, గత ప్రభుత్వం జీవో 117 ద్వారా ప్రభుత్వ విద్యా రంగాన్ని ధ్వంసం చేశారు. తెలుగు మీడియం రద్దు చేయడం, మెర్జింగ్ పేరుతో ప్రాథమిక విద్యను సర్వనాశనం చేసారు. ప్రాథమిక పాఠశాలలు దాదాపు మూసి వేసే పరిస్థితి నెలకొంది. ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారిపోతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వమైనా విద్యా రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. 117 జీవో రద్దుకు ఆలోచన చేయాలి. ఇంగ్లీష్ మీడియాకు సమాంతరంగా తెలుగు మీడియంకు అమలు చేయాలి. ప్రభుత్వం ఇచ్చే పథకాలు రాయితీలు ముఖ్యంగా ఆర్థిక సహకారం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే అందించుట సమంజసం. పుట్టగొడుగుల వలె పుట్టుకొచ్చే ప్రైవేటు పాఠశాలలపై నియంత్రణ ఉంచాలి. ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ మానుకోవాలి. రికగ్నిషన్ ఇచ్చే ముందు అన్ని నిబంధనలు పాటిం చాలి. ఉపాధ్యాయులపై అదనపు భారం తగ్గించాలి. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించాలి. బాలికా విద్యకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్రాథమిక విద్య నుంచి విశ్వవిద్యాలయం చదువు వరకు నాణ్యమైన చదువు,ఆరోగ్యం అందించేందుకు కృషి చేయాలి. ర్యాగింగ్ , మత్తు పదార్థాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా విద్యార్థులకు నైపుణ్యాలు పెంపొందించే “స్కిల్ డెవలప్‌మెంట్”కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. దీంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగుతారు. . అప్పుడు మాత్రమే వికసిత భారత్, వికసిత ఆంధ్రప్రదేశ్ సాధ్యం అవుతుంది.

జాంబియా వంటి చిన్న దేశం విద్యాభివృద్ధికి ఎంత కంకణం కట్టుకుని కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నదో, అనేక రకాలుగా కొంతమేరకు అనేక విధాలుగా బలంగా ఉన్న మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగాన్ని బలోపేతం చేయాలి. పేద, మధ్యతరగతి, గిరిజన, మైనారిటీ బాలల విద్య కోసం మరెన్నో మెరుగైన చర్యలు తీసుకోవాలి. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించాలి. లేబరేటరీలు, గ్రంథాలయాలు, సైన్స్ ల్యాబ్ తదితర అంశాలపై దృష్టి సారించాలి. ముఖ్యంగా విద్యార్థులు నిష్పత్తి ప్రాతిపదికన ఉపాధ్యాయులు ఉండే విధంగా చూసుకోవాలి. ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలి. టెట్, డిఎస్సీ ప్రతీ సంవత్సరం నిర్వహించి, నియామకాలు చేపట్టాలి. ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తూ వృత్తి నైపుణ్యాలు పెంచాలి. ఒత్తిడి తగ్గించాలి. అదనపు భారం తగ్గించాలి. యాప్ లు నుంచి విముక్తి కల్పించాలి. ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం చూపాలి. ఉపాధ్యాయులు కూడా అంకిత భావంతో పనిచేయాలి. విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులతో మంచి సంబంధాలు కలిగి ఉండాలి. సమాజంలో భాగస్వామ్యం కావాలి. ఇలా ప్రభుత్వాలు, ఉపాధ్యాయులు కలిసి విద్యార్థుల చదువు పైనే అందరి అభివృద్ధి ఆధారపడి ఉంది అని గ్రహించాలి. గుర్తించాలి.. అప్పుడు మాత్రమే సర్వతోముఖాభివృద్ధి సాధ్యం అనే వాస్తవాన్ని మరువరాదు...

# అభ్యసనానికి అవరోధంగా పాల్ ల్యాబ్



ఎస్.రవి
రాజమహేంద్రవరం

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని, గణితము, ఆంగ్లము మరియు తెలుగు సబ్జెక్టులలో అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రవేశపెట్టబడిన పాల్ ల్యాబ్ (పర్సనల్ అడాప్టివ్ లెర్నింగ్) లేక పాల్ ప్రోగ్రాం వలన విద్యార్థుల అభ్యసన ప్రగతి కుంటుపడుతూ ఉండగా నిర్వహణ విషయంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

2019 సంవత్సరంలో పైలట్ ప్రాజెక్టుగా 20 పాఠశాలలో ప్రారంభించబడిన ఈ ప్రోగ్రాం 2024 సంవత్సరం నాటికి 564 పాఠశాలలకు విస్తరించడం జరిగింది. వీటిలో 524 పాఠశాలలలో కన్వెజీనియస్, 20 పాఠశాలలలో ఎంబైబ్ మరొక 20 పాఠశాలలో మైండ్ స్పార్క్ సంస్థ లచే నిర్వహించబడుతున్నాయి.

ఈ పాఠశాలల్లో ల్యాబ్ నిర్వహణ కొరకు. ఎఫ్.ఎల్.ఎన్. ఫీల్డ్ లెవెల్ మేనేజ్మెంట్. ఉద్యోగులను రాష్ట్రవ్యాప్తంగా ఈ సంస్థ నియమించుకుంది. ఈ ప్రోగ్రాం కింద 6 ,7 ,8, 9 తరగతులకు తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం లలో ప్రవేశపెట్టారు.

**పాల్ ల్యాబ్ అంటే ఏమిటి :**

పాల్ లాబ్ అంటే పాఠశాలకు 30 టాబ్లెట్స్ ఇస్తారు. ఇవ్వబడిన ట్యాబ్ లో సిజి స్లేట్ అనే యాప్‌ను. ఇన్‌స్టాల్ చేసి ఉంచుతారు. విద్యార్థులు ఈ యాప్ లోని కంటెంట్ ను చూసి అభ్యసన చేయడం జరుగుతుంది. ఈ పద్ధతి ప్రభుత్వం ఇచ్చిన టాబ్లలో బైజుస్ ట్యాబ్ ను ఉపయోగించే విధంగానే ఉంటుంది. ప్రస్తుతం గణితం సబ్జెక్టుకు కంటెంట్ దీనిలో పొందుపరిచారు. వారంలో ప్రతి తరగతి నుండి రెండు పీరియడ్లు దీనికి కేటాయించారు.

**విద్యా ప్రగతికి అవరోధాలు ఏమిటి :** విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో కెల్లా కఠినంగా భావించే గణిత సబ్జెక్టులో వారానికి 2 పీరియడ్లు పాల్ ల్యాబ్ కేటాయించడం వల్ల మిగిలిన 6 పీరియడ్లలో సిలబస్ ను పూర్తి చేయడం ఉపాధ్యాయులకు కష్ట సాధ్యంగా ఉండగా, విద్యార్థుల అభ్యసన సామర్థ్యం కుంటుపడుతుంది.

తెలుగు, ఇంగ్లీషు సబ్జెక్టులతో సమానంగా ఆరు పీరియడ్‌లను కేటాయించడం గణిత శాస్త్ర బోధనకు, అభ్యసనానికి శాస్త్రీయమైనది కాదు.

ఈ కారణంగా నెలలో 8 గంటల సబ్జెక్టులు పీరియడ్లు గణిత బోధనకు, అభ్యసనానికి అందుబాటులో లేకుండా పోయాయి.

తరగతి రోల్‌తో సంబంధం లేకుండా స్కూలుకు 30 ట్యాబ్ లతో నిర్వహణ కష్ట సాధ్యంగా మారింది. ఉన్నత పాఠశాలల్లో ఒక్కొక్క తరగతిలో 45 నుండి 60 మంది విద్యార్థులు ఉండగా 30 ట్యాబ్ల తోనే నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు. దీనివల్ల సగం మంది విద్యార్థులు వారానికి 1 పీరియడ్ మాత్రమే పాల్ ల్యాబ్‌లో పాల్గొనేందుకు అవకాశం ఉంది. కానీ విద్యార్థుల సరాసరి ట్యాబ్ వినియోగం పెంచాలని పాల్ ప్రోగ్రాం ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు ఒత్తిడి తీసుకొస్తున్నారు. 500 పైబడి రోలు ఉన్న ఉన్నత పాఠశాలలో కూడా పాల్ ల్యాబ్ ప్రవేశపెట్టడం వల్ల నిర్వహణ పరంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కొన్ని జిల్లాల్లో తరగతి గదులు అందుబాటులో లేకపోయినా దీన్ని ప్రవేశపెట్టారు. దీనివలన తరగతులు వరండాలలో నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడింది. ట్యాబులు భద్రపరచడం కూడా ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు సవాలుగా మారింది. విద్యార్థులు ట్యాబులు, ఎస్డీ కార్డులు, చార్జర్లు, హెడ్ ఫోన్స్ దొంగిలించడం మరియు పాఠశాలకు భద్రత లేకపోవడం ఇబ్బందికరంగా ఉంది. పాఠశాలలోని విద్యార్థులందరూ వాడే 30 ట్యాబ్‌లకు కనీసం స్క్రీన్ కార్డులు, బ్యాక్ కవర్ లాంటివి ఇవ్వకపోవడం వల్ల ట్యాబ్‌లు వివిధ సందర్భాల్లో పగిలిపోతున్నాయి. వీటన్నిటిని ఉపాధ్యాయు లు ప్రధానోపాధ్యాయులు సొంత డబ్బుతోనే రిపేరు చేయించు కోవాలని ఆదేశించడంతో. ఈ ఖర్చుల ను భరించలేక ప్రధాన ఉపాధ్యాయులు తలలు పట్టుకున్నారు. 100, 200 రూపాయలకు బయట మార్కెట్లో లభించే ఎస్డి కార్డులు. పాల్ ప్రతినిధుల వద్ద సుమారు 1000 రూపాయలతో కొనాల్సి రావడం కూడా పాల్ ప్రాజెక్ట్ వారి వ్యాపార ధోరణిని తెలియజేస్తుంది. సాంసంగ్ కంపెనీ వారు ఉచితంగా సర్వీస్ చేస్తారని చెప్పగా సర్వీస్ సెంటర్ వారు సొంత డబ్బులతో చేయించుకోవాలని తెలియజేయడం కూడా ప్రధానోపాధ్యాయులు జేబుకు చిల్లు పెడుతుంది.

**అభ్యసన స్థాయిలు ఏ విధంగా ఉన్నాయి :** పాల్ ట్యాబ్‌లలో అభ్యసన చేస్తున్న విద్యార్థులలో అధిక శాతం విద్యార్థులు అభ్యసనలో పై స్థాయిలకు అభ్యసనం చేయలేకపోతున్నారు. విద్యార్థులు ఇంకా పై స్థాయిలకు చేరే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుంది. ట్యాబ్‌లు హ్యాంగ్ అయ్యి, పనిచేయక పోవడం, ఎస్‌డి కార్డ్ ఎర్రర్లు రావడంతో వారాల తరబడి, కొన్ని నెలల తరబడి, కొన్ని ట్యాబ్లో ఆగిపోతున్నాయి. పాల్ ప్రతినిధులు సాఫ్ట్వేర్ను సరిగా మెయింటైన్ చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన ట్రైనింగ్ ప్రోగ్రాంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్ ప్రోగ్రాం ప్రతినిధులకు, విద్యా శాఖ అధికారులకు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. అయినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరం.

**గణిత ల్యాబ్ ఎలా ఉండాలి :** గణిత ప్రయోగశాల అనేది విద్యార్థులు నమూనాలను తయారు చేయడం మరియు ఆలోచనలను ప్రయోగాలు చేసి అన్వేషించే ప్రదేశం. దీనిలో ఆటలు, పజిల్స్ బోధన మరియు అభ్యసన సామాగ్రి కలిగి ఉంటుంది. కానీ విద్యార్థులకు ట్యాబ్ లు ఇచ్చి దానికి ల్యాబ్ అని పేరు పెట్టడం సముచితం కాదు.

**పరిష్కార మార్గాలు :** ప్రతి పాఠశాలలో ఇప్పటికే గణితం ,సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి సబ్జెక్టు ల్యాబ్ లు నిర్వహిస్తున్నారు. ఈ ల్యాబ్‌లకు సామాగ్రిని అందజేసి మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చు .ప్రత్యేక గదుల్లో నిర్వహిస్తే మరింత సమర్థవంతంగా పనిచేస్తుంది.

విద్యార్థులు ప్రయోగాత్మకంగా సబ్జెక్టులు నేర్చుకుంటారు.

గత ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన బైజూస్ ట్యాబ్‌లోనే ఈ యాప్‌ను ప్రవేశపెడితే సరిపోతుంది. ప్రత్యేకంగా అకాడమిక్ పీరియడ్ల వృథా చేయవలసిన అవసరం కూడా ఉండదు.

**నిధులు మరియు పారదర్శకత :** పాల్ ప్రోగ్రాంకు సంబంధించి. ప్రైవేటు సంస్థలకు ఎంత డబ్బు చెల్లిస్తున్నారో తెలియజేయాలి. ఎంత కాలానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అగ్రిమెంట్ చేశారో తెలియాల్సి ఉంది. ఇంతవరకు నిర్వహించబడిన పాల్ ప్రోగ్రామ్‌లో విద్యా ప్రగతి ఏమైనా సాధించినదా లేదా మదింపు చేయాలి. ప్రభుత్వం ఆశించిన విద్యా లక్ష్యాలు సాధించబడ్డాయా లేదా సమీక్షించాలి. పాఠశాల విద్యాశాఖ స్వయంగా గణిత ల్యాబ్‌లు నిర్వహించే అవకాశం ఉన్నప్పటికీ ప్రైవేటు సంస్థలకు ఎందుకు ఇవ్వబడినదో తెలియజేయాల్సిన అవసరం ఉంది. సదరు సంస్థ వారు రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్.ఎం.ఎస్ ఉద్యోగులను నియమించుకుని వారికి జీతభత్యాలు. చెల్లిస్తున్నారు.

ఈ పాల్ సంస్థ ఉద్యోగులు సాఫ్ట్‌వేర్‌కి సంబంధించిన సమస్యలు గానీ, ల్యాబ్‌లో ఏర్పడుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు సరిదిద్దడం లేదు. ఇవ్వబడిన 30 ట్యాబ్‌లలో ఎక్కువ శాతం పని చేయకుండానే ఉంటున్నాయి. ఈ పాల్ సంస్థ ఉద్యోగులపై విద్యాశాఖ అధికారుల నియంత్రణ లేదు.

కనుక తక్షణం ప్రభుత్వము పాల్ ప్రాజెక్టు విషయమై పూర్తిస్థాయిలో సమీక్ష చేసి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు విద్యారంగ ప్రముఖులతో చర్చించి, చర్యలు తీసుకొని విద్యార్థుల విద్యా ప్రగతికి అవరోధాలు లేకుండా చర్యలు తీసుకోవాలి.

## స్వర్ణోత్సం పిలుస్తోంది... రా!

- చిలుకూరి శ్రీనివాసరావు, తూర్పుగోదావరి

పుంకాను పుంకాలై
తరలివస్తోంది
గురు తరుణం,
దారులెల్లజి
ఉరికి పడుతోంది
బోధనా తేజం,
విజ్ఞాన వీచికలు
పోటెత్తి,
కనుజూపుమేరజి
సందళ్లు చేస్తుంటే...!
కాకినాడ నగరం
సాగర తీరం
ఉత్తుంగ తరంగమై
ఉప్పొంగుతోంది జ్ఞాన చైతన్యం-
ఉవ్వెత్తున ఎగురుతోంది
రెపరెపల అరుణ పతాకం-
ఉద్యమ శిఖరమై కదులుతోంది
ఐక్య ఉపాధ్యాయ సమూహం-
తెలుగు నేలపై
అక్షర విత్తులు నాటి,
విజ్ఞాన సేద్యం చేస్తున్న
విద్యా కృషీవలురు వారు-
భావి భారత పౌరుల్ని
నాలుగు గోడల మధ్య
తీర్చిదిద్దే జ్ఞాన శిల్పులు వారు-
హక్కులూ,బాధ్యతలు
రెండు నేత్రాలై-
అవినీతికి అంకుశమై-
క్రమశిక్షణ,పోరాటాలే
ఆయుదాలుగా-
అధ్యాపనమే పెట్టుబడిగా-
సామాజిక స్పృహే
ధ్యేయంగా వర్ధిల్లే...
అజేయప్రస్థానమది!
రండీ! గురువుల్లారా!
యుటిఎఫ్ 50వ వసంతోత్సవాన్ని
కనులారా వీక్షిద్దాం!
మనమంతా ఆస్వాదిద్దాం!
మనసంతా అఘ్రాణిద్దాం!
నోరూరించే
గోదావరి రుచులు-
పచ్చని ఆకులో
వెచ్చని భోజనమై,
ఆత్మీయ విందుకి
ఆతిథ్యమిచ్చి
ఆహ్వానిస్తుంటే....
నగరమంతా
పోటెత్తే ప్రదర్శనలు-
వీధులన్నీజి
హెూరెత్తే నినాదాలు-
ఎటు చూసినా...
పతాకాల విన్యాసం-
డప్పుల దరువుకి
ఎర్రదండులు చేసే
లయబద్ధ కవాతులు-
అడుగడుగనా అబ్బురం
అణువణువూ వినోదం
శృతి కట్టి, గొంతెత్తి పాడే
సాంస్కృతిక దళాల
స్వరమాధుర్యంలో ...
పిడికెళ్ళు బిగించిన సమ్మెలు
గర్జించిన పోరాటాలు
సాధించిన విజయాలు
అలనాటి త్యాగాలు
అమరులు ఆశయాలు
చరణ రాగాలై
పల్లవిస్తూజి
ఉద్యమ స్ఫూర్తిని
రగిలిస్తుంటే....
విద్యా గోష్ఠులు,
బోధనా సమస్యలు
శాస్త్రీయ పరిణామాలు
మేథో ప్రసంగాలు,
వర్తమాన సందేశాలు
నిరంతరాయంగా
సభా వేదికలపై
ప్రతిధ్వనిస్తుంటే....
బుక్ స్టాల్స్
టిఎల్ఎం మేళాలు
విజ్ఞాన ప్రదర్శనలు
ఇంకా ఇంకా ఎన్నెన్నో...
జ్ఞాన దప్పికను
తీరుస్తుంటే...
కొంగ్రొత్త ఆలోచనల్ని
రేకెత్తిస్తుంటే...
ఈ ఐక్య ఉద్యమ రాగానికి
మనమో గొంతౌదాం!
ఈ చారిత్రక సంబరంభానికి
మన పిడికెలూ బిగిద్దాం!
స్వర్ణోత్సవ విజయానికి
మనమూ ఆర్థిక ఊతమై నిలుద్దాం!
స్వర్ణోత్సవమంటే...
ఒట్టి ఆడంబరాల వేడుక కాదు
గట్టి విజయాల వేదిక
ఎన్నో జ్ఞాపకాల మాలిక
వందల ఉద్యమాల కానుక
భవిష్యత్ కర్తవ్యాల సూచిక

# ప్రాతినిధ్యాలు

**08.07.2024**

గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న పండిట్, పిఇటిలను అప్‌గ్రేడ్ చేసి ప్రమోషన్స్ ఇచ్చియున్నారు. గత ఆరు నెలల నుండి పొజిషన్ ఐ.డి.లు, కేడర్ స్ట్రంత్ అప్‌డేషన్ లేకపోవడం వల్ల అప్‌గ్రేడ్ అయిన ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించి యుండలేదు. దీనివలన ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

కావున, అప్‌గ్రేడ్ అయిన పండిట్, పిఇటిలకు వెంటనే జీతాలు చెల్లించే విధంగా పొజిషన్ ఐ.డి., కేడర్ స్ట్రంత్‌లను అప్‌డేషన్ చేయించడానికి తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ గిరిజన సంక్షేమ శాఖ డైరక్టర్ మరియు ట్రెజరీస్ & అకౌంట్స్ వారికి జూలై 8న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**18.07.2024**

2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడిచాయి. అయితే ఇప్పటికి అకడమిక్ క్యాలెండర్ ప్రకటించలేదు. 2024-25 విద్యా సంవత్సరానికి అకడమిక్ క్యాలెండర్ తక్షణమే ప్రకటించాలి. గతంలో మీ సూచనలు అనుసరించి ఉపాధ్యాయులు డిజిటల్ లెసన్ ప్లాన్స్ వినియోగిస్తున్నారు. కాని, కొందరు ఆర్‌జెడిలు, డిఇఓలు డిజిటల్ లెసన్ ప్లాన్స్‌ను వినియోగించడాన్ని అంగీకరిం చడం లేదు. డిజిటల్ లెసన్ ప్లాన్స్ వినియోగాన్ని అనుమతించేలా తగు ఉత్తర్వులు ఇవ్వవలసి ఉంది.

ఎఫ్ఏసి, ఎస్ఏ కొన్ని పరీక్షలకు ప్రభుత్వం పేపర్లు సప్లయ్ చేస్తూండగా, మరికొన్ని పరీక్షలకు ఉపాధ్యాయులను బోర్డుమీద పరీక్షా పేపర్లు వ్రాసే విధంగా వుంటున్నది. మొత్తం పేపర్లు ప్రభుత్వమే సప్లయ్ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవలసి ఉంది. ప్రభుత్వం రెండు మీడియంలు కొనసాగించేలా వాగ్దానం చేసి యున్నందున ఈ విద్యా సంవత్సరం కూడా 10వ తరగతి పరీక్షలు రెండు మీడియంలలో నిర్వహించేందుకు తగు నిర్ణయం తీసుకోవలసి యున్నది. కావున పై అంశాలన్నిటిని స్పష్టతనిచ్చే విధంగా తగు ఉత్తర్వులు జారీ జేయవలసిందిగా కోరుతూ ఎస్.సి.ఇ.ఆర్.టి. డైరక్టర్‌కు జూలై 18న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**18.07.2024**

పాఠశాల విద్యా పరిధిలో పనిచేస్తున్న పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం 'మెనూ' కారణంగా విద్యార్థులు పాఠశాలలో భోజనం చేయడానికి ఆసక్తి చూపడం లేదు. మెనూలోని ఆహార పదార్థాలు ఆ,యా ప్రాంతాలకు తగినట్లుగా లేకపోవడం వల్ల కూడా విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు.

90%మంది విద్యార్థులు పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందుతున్న భోజనాన్ని తినకుంటే సంబంధిత ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖాధికారులు మెమోలు జారీ చేస్తున్నారు. వాస్తవ పరిస్థితిని గమనించకుండా ఉపాధ్యాయులకు మెమోలు ఇవ్వడం సరికాదు. ప్రధానోపాధ్యాయులకు మెమోలు ఇచ్చే పద్ధతికి స్వస్తి పలికి ఎక్కువమంది విద్యార్థులు మధ్యాహ్న భోజనంను తినే విధంగా మెనూను సవరించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ మధ్యాహ్న భోజన పథకం డైరక్టరుకు జూలై 18న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**18.07.2024**

రాష్ట్రంలో అమలు జరిపిన విద్యారంగ సంస్కరణల ఫలితంగా రాష్ట్ర విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. అలాగే వివిధ మేనేజ్‌మెంట్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా వున్నాయి. కావున ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ జూలై 18న పాఠశాల విద్య కమీషనర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**22.07.2024**

ఏపిజిఎల్ఐ బాండ్స్ మెచ్యూర్ అయిన తదుపరి నగదుగా మార్చుకొనుటకు నిధి పోర్టల్ సైట్ అవకాశం లేకుండా వున్నది. కావున నిధి పోర్టల్ సైట్‌ను అప్‌డేట్ చేయవలసినదిగా కోరుతూ ఏపిజిఎల్ఐ డైరక్టర్‌కు జూలై 22న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**24.07.2024**

ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్‌లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను మరియు ప్రిన్సిపాల్‌లను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసి వారికి 010 హెడ్ జీతాలు ఇవ్వమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. వీరికి పాత ఇన్స్యూరెన్స్‌ని కొనసాగించుకునే విధంగా ప్రీమియంని నెలవారీ చెల్లించే విధంగా తగు ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా కోరుతూ ఏపిజిఎల్ఐ డైరక్టర్‌కు జూలై 24న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**24.07.2024**

1989 డిఎస్‌సిలో సెలెక్టు కాబడిన అన్‌ట్రైన్డ్ ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

2000, 2001 డిఎస్‌సి అన్‌ట్రైన్డ్ ఎస్‌టి ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. 1996 స్పెషల్ డిఎస్‌సిలో అన్‌ట్రైన్డ్‌గా వుండి సెలెక్టు కాబడి ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వలేదు. కావున 1996 డిఎస్‌సి అన్‌ట్రైన్డ్ వారికి కూడా నోషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తూ తగు ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా కోరుతూ పాఠశాల విద్య కమీషనర్ & డైరక్టర్‌కు జూలై 24న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

# నూతన క్రిమినల్ చట్టాలు సమాజానికి హానికరం




కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన క్రిమినల్ చట్టాలు సమాజానికి హానికరమైనవని ఐలు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్. రమేష్ బాబు అన్నారు. 'నూతన క్రిమినల్ చట్టాలు – పర్యవసానం', 'ప్రత్యామ్నాయ విద్యా విధానం' అనే అంశాలపై యుటిఎఫ్ ఆధ్వర్యాన జూలై 21న అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీలక్ష్మి అధ్యక్షత వహించారు.

నూతన క్రిమినల్ చట్టాలపై రమేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన క్రిమినల్ చట్టాలు ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని తెలిపారు. ప్రజాస్వామ్య హక్కులకు భంగకరమైనవని పేర్కొన్నారు. ఐపిసి చట్టాలను భారత సంహిత పేరుతో అమలు చేయడాన్ని గర్హిస్తున్నామని, ప్రభుత్వం చేసే ఏ చట్టాలైనా ప్రజల హక్కులను పరిరక్షించేవిగా ఉండాలేగానీ.. హక్కులను ఖననం చేసేవిగా ఉండరాదన్నారు. జ్యుడీషియల్ వ్యవస్థను తగ్గించి, పోలీసులకు ప్రత్యేక అధికారాలను కట్టబెట్టేవిగా, ప్రజా ఉద్యమాలను అణచివేసేవిగా నూతన క్రిమినల్ చట్టాలు ఉన్నాయని వివరించారు. ఆ చట్టాలను నియంతృత్వంగా అమలు చేయడా న్ని ఖండిస్తున్నట్లు తెలిపారు.

యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ ప్రత్యామ్నాయ విద్యా విధానంపై మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం క్షీణ దశకు చేరుకుంటోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలు ఒకే రకమైన సిలబస్ ను, ఒకే రకమైన పరీక్ష విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలుగు, ఇంగ్లీష్ రెండు బోధనా మాధ్యమాలను ఉన్నత పాఠశాలల్లో కొనసాగించాలని కోరారు. మినిమం టైమ్ స్కేల్ ఉపాధ్యా యులను రెగ్యులర్ చేయాలని, జిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు రెడ్డి మోహన రావు, ఎస్.కిషోర్‌కుమార్, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, ప్రధానకార్యదర్శి టి.ఆర్.అంబేద్కర్, శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పాఠకుల అభిప్రాయాలు

ఐక్య ఉపాధ్యాయ జూలై సంచిక లోని జాషువా గారు వ్రాసిన గబ్బిలం పై పుస్తక సమీక్ష బాగుంది. అలాగే జోగిరాజు గారి చిన్నకథ "ఓ గిరిజ కథ" చదువుపై ఆసక్తి ఉండి, పట్టుదల వుంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపింది. "పద వికాసం" ఆసక్తికరంగా వుంది. రోగం ఒకటైతే మందు మరొకటి వేసినట్లుగా, మనం నిత్య జీవితం లో వాస్తవానికి విరుద్ధంగా ఎలా ప్రవర్తిస్తామో, ఎన్.వెంకటేశ్వర్లు గారు "హేతువు తిరగబడింది" వ్యాసంలో చాలా చక్కగా తెలియజేసారు.

– ఆర్.కె.యు.ఎస్.భాస్కరరావు,
**వల్లూరు, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.**

## ఉపాధ్యాయులకు ఆహ్వానం

పాఠశాలలో బోధన ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యం. ఆ బోధన ఎంత సులువుగా ఉంటే విద్యార్థులు అంత తేలికగా అర్థం చేసుకో గలుగుతారు. అందువలన పాఠ్యాంశములలోని అంశాలను ఎంత సులువుగా బోధించవచ్చునో వివరిస్తూ వ్రాయగలిగే ఉపాధ్యాయులకు ఇదే మా ఆహ్వానం.

ఏదైనా ఒక పాఠ్యాంశాన్ని తీసుకొని (సబ్జెక్ట్ ఏదైనాసరే) దానిని సులభంగా విద్యార్థులకు ఎలా బోధించవచ్చునో చిత్రపటాలతో సహా వివరించండి. మీరు పంపే పాఠ్యాంశం రెండు పేజీలకు మించరాదు.

మీరు పంపే పాఠ్యాంశాలు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండిన పక్షంలో ఐక్యఉపాధ్యాయ పత్రికలో ప్రచురిస్తాం.

**మీరు పంపవలసిన చిరునామా : యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.**

**మెయిల్ :** ikyopadhyaya1975@gmail.com

# ఉద్యమ వార్తలు

### పార్వతీపురం

గత ఐదేళ్లు పరిపాలించిన ప్రభుత్వం విద్యారంగాన్ని సర్వనాశనం చేసిందని, ప్రస్తుతం దాన్ని సరి చేసేందుకు రాష్ట్రంలో అందరికీ ఒకే స్కూల్, ఒకే సిలబస్ ఉండేలా కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ కోరారు. జూలై 14న స్థానిక ఎస్‌విడి కళాశాలలో జరిగిన 'ప్రత్యామ్నాయ విద్యా విధానం' అన్న అంశంపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రస్తుత విద్యా విధానంలో సిబిఎస్ఇ సిలబస్, ఎస్.సి.ఇ.ఆర్.టి. కొనసాగుతున్నా యన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో అంతరాలు పెరిగి పోతున్నాయ న్నారు. కనుక ఒకే సిలబస్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రాథమిక పాఠశాల వ్యవస్థ పటిష్టంగా ఉండేలా చర్యలు ప్రారంభించా లన్నారు. యుకెజిని ప్రారంభించి ప్రాథమిక పాఠశాలలో 3,4,5 తరగతులను హైస్కూళ్లలో విలీనం చేసే చర్యలను ఆపాలని కోరారు. సర్కులర్ నంబర్ 172ను, దాంతోపాటు 117 జీవోను వెంటనే రద్దు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్.కిశోర్ కుమార్, ఆర్.మోహనరావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు




టి.రమేష్, ఎస్.మురళీమోహనరావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.భాస్కర రావు, రాష్ట్ర కౌన్సిలర్లు మధురాజ మణి, రాజకుమారి, పిబి రాయుడు, వి.జ్యోతి, కె.మురళి పాల్గొన్నారు.

### డా॥ బి.ఆర్.అంబేద్కర్

యుటిఎఫ్ సంఘం ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా కాకినాడలో నాలుగు రోజులు పాటు జరిగే స్వర్ణోత్సవా లను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలని కోనసీమ జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెంకె వెంకటేశ్వరరావు, ఎమ్ టీవీ సుబ్బారావు పిలుపునిచ్చారు. జూన్ 19న అమలాపురం యుటియఫ్ హోమ్‌లో యుటిఎఫ్ జిల్లా స్థాయి విస్తృత సమావేశం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి ఎస్.జ్యోతి బస్సు ముఖ్యఅతిథిగా పాల్గొని రానున్న రోజుల్లో కార్యకర్తలు చేపట్టాల్సిన కర్తవ్యాలను వివరించారు. అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వరరావు, సుబ్బారావు మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాలు సకాలంలో సభ్యత్వ రుసుము వసూలు చేయాలని, స్వర్ణోత్సవ నిర్వహణకు ఫండ్ క్యాంపైనింగ్ చేయాలని, కవాతుకు వాలంటీర్లు ప్రతి మండలం నుంచి సిద్ధం కావాలన్నారు. అలాగే స్వర్ణోత్సవాల్లో వివిధ బాధ్యతలను నిర్వహించేందుకు కూడా వాలంటీర్లు సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు ఆయా మండలాల వారీగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో సమీక్ష జరిగింది. అలాగే పాఠశాలల నిర్వహణలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చర్చించారు. 'ప్రభుత్వ బళ్లను బలోపేతం చేద్దాం!' అన్న అంశం మీద చర్చించారు. జిల్లా సంఘం గౌరవ అధ్యక్షులు బేతినీడి శ్రీనివాసరావు, వివిధ మండలాల, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

### ఎన్.టి.ఆర్.

యు.టి.ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం విజయవాడ యు.టి.ఎఫ్. రాష్ట్ర కార్యాలయంలో జూలై 6న జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యు.టి.ఎఫ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యస్.యస్. ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా రంగంలో అమలుపరచిన చర్యల వల్ల ప్రభుత్వ విద్యారంగం పూర్తి గా దెబ్బతిన్న పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం పాఠశాలలో రోలు గణనీయంగా తగ్గిందన్నారు. ఈ నేపథ్యంలో నూతన ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడటం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. 117 జీవోని రద్దుచేసి, ప్రాథమిక పాఠశాలలో ఒకే చోట 5 తరగతులు నిర్వహించాలన్నారు.

రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్ మాట్లాడుతూ సబ్జెక్టు టీచర్ల కొరత రాష్ట్ర వ్యాప్తంగా వుంది. కావున డీ.యస్సీ నిర్వహించే లోపు తాత్కాలిక సర్దుబాటు చేయాలని నూతన ప్రభుత్వంను కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య మాట్లాడుతూ డీ యస్సీఇచ్చేలోపు ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలన్నారు. కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టారు.

ఈ సమావేశంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. శ్రీనివాసరావు ఏ సుందరయ్య, జిల్లా సహాధ్యక్షులు ఎం కృష్ణయ్య, డి అపర్ణ, జిల్లా గౌరవాధ్యక్షుడు మచ్చా శ్రీనివాస్, జిల్లా కోశాధికారి పి.నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు కె.గంగరాజు, డి.హరిప్రసాద్, బి.రెడ్ స్టార్, జే.సుదానంద్, ఏ.అనంత్ కుమార్, పి.భవాని, ఏ.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### తిరుపతి

తిరుపతిలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జూలై 21న ఉద్యమ శిక్షణా తరగతులు జరిగాయి. రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు మాట్లాడుతూ 117 జీవో ద్వారా ప్రాథమిక పాఠశాలలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, దానిద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేరే పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని, పాఠశాలల విలీనానికి కారణమైన 117 జీఓ ను రద్దు చేసి, ప్రాథమిక పాఠశాలు ఒకటి నుండి 5వ తరగతి వరకు నడిచేటట్లు చూడాలని ఆయన కోరారు.

రాష్ట్ర సహాధ్యక్షుడు సురేష్ కుమార్ మాట్లాడుతూ యుటిఎఫ్ మొదటి నుండి విద్యారంగం శ్రేయస్సు కోసం పనిచేస్తుందని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా యుటిఎఫ్ పనిచేస్తుందని తెలియజేశారు.

రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేసే యుటిఎఫ్, 50 ఏళ్ల

# సిపిఎస్ ఉద్యోగులకు జిపిఎస్ అమలు చేస్తూ గెజిట్ విడుదల పట్ల రాష్ట్రవ్యాప్త నిరసనలు




సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆకాంక్షలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జిఓ 54, తేదీ. 12.06.2024 పేరుతో జూలై 12న జిపిఎస్ అమలు గెజిట్ విడుదల చేసారు. 2023 అక్టోబర్ నుంచే సిపిఎస్ ఉద్యోగులు అందరికి జిపిఎస్ అమలు అవుతుందని ఉత్తర్వులలో పేర్కొన్నారు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎస్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురి అయ్యారు. ఆం.ప్ర.ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ జిపిఎస్ అమలు గెజిట్‌ను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది.

యుటియఫ్ జిల్లా శాఖలు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు జూలై 13,14 తేదీలలో అన్ని జిల్లా, డివిజన్ కేంద్రాలలో జిపిఎస్ గెజిట్ కాపీలను దగ్ధం చేసి తమ నిరసన వ్యక్తం చేసారు. ఉపాధ్యాయుల, ఉద్యోగులు ఎప్పటినుండో కోరుతున్న పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన చేసారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల్లో పెల్లుబికిన ఆగ్రహావేశాలను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం జిపిఎస్ జిఓ, గెజిట్ లను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది.

ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని స్వర్ణోత్సవ సంవత్సరంలో అడుగు పెట్టిందని, ఈ మహాసభలు జయప్రదం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.జె. రాజశేఖర్, ముత్యాల రెడ్డిలు, పూర్వ జిల్లా గౌరవాధ్యక్షులు రాధాకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల, జిల్లా సహాధ్యక్షులు కె.ఎస్. బి. సూర్యప్రకాష్, కందల శ్రీదేవి, కోశాధికారి రమేష్ నాయుడు, జిల్లా కార్యదర్శులు దండు రామచంద్రయ్య, కుమారస్వామి, కె ప్రభాకర్, హరిబాబు, శేఖర్, పద్మజ, మోహన్ బాబు, వెంకటకృష్ణ, విజయకుమార్, గీతమ్మ, విజయశ్రీ, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, సురేష్, దాసరి మునెయ్యతో పాటు వివిధ మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

### చిత్తూరు

చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురంలో జూలై 21న యూటీఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల వ్యవస్థ బలోపేతం కాకుండా మాధ్యమిక, ఉన్నత పాఠశాల వ్యవస్థ బలోపేతం అయ్యే అవకాశం లేదని తెలిపారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం తక్షణం జీవో నెంబర్ 117ని తక్షణం రద్దు చేస్తున్నట్లుగా ప్రకటన చేయాలని కోరారు.

రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ 504 ప్లస్ టు పాఠశాలల్లోని అధ్యాపక పోస్టులన్నింటినీ పర్మినెంట్ చేయాలని, 2003 డిఎస్సీ ద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, 1998, 2008 ఎంటిఎస్ ఉపాధ్యాయులందరినీ రెగ్యులర్ చేయాలని కోరారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్.ఎస్.నాయుడు, జివి రమణలు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన ఆర్థిక బకాయిలను తక్షణం చెల్లించడం కోసం చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం. సోమశేఖర్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మణి గండన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. దీనావతి, టి.రఘుపతి రెడ్డి, నాయకులు, జి రాధా కృష్ణ,పి ఆర్ మునిరత్నం, ఎస్. రెహానా బేగం, సిపి ప్రకాష్, ఎస్ పి భాషా,కె. రెడ్డెప్ప నాయుడు, డి.ఏకాంబరం, బి. ఈశ్వర మహేంద్ర, కె. సరిత, ఎం పార్థ సారథి, పంటపల్లి సురేష్, కె.గణేష్ కుమార్, పిసి బాబు, సాధన కుమార్,వంశీకృష్ణ, వెంకటేష్,బాలాజీ, ఎం.మోహన్, రాఘవుల నాయుడు,డి రాజేంద్ర, మోహనరెడ్డి, కోదండన్, హరిబాబు, సోహన్, పాపయ్య, మహా లక్ష్మి, వసుంధర, ఇంద్రాణి, గణపతి, మోహన్ నాయుడు, పల్లవి, అరుణ, సుధాకర్ నాయుడు, దొడ్డా బాబు తదితరులు పాల్గొన్నారు.

### కడప

యుటియఫ్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో జూలై 20న యుటిఎఫ్ భవన్ లో మహాసభల కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. అనంతరం జరిగిన సమావేశంకు మాదన విజయకుమార్ అధ్యక్షత వహించారు.

రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా ప్రసంగిస్తూ యుటియఫ్ ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా రాజీలేని సమరశీల పోరాటాలు చేస్తున్నదన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి పాలెం మహేష్ బాబు జిల్లాలోని ప్రతి ఉపాధ్యాయుడు మహాసభల జయప్రదం కోసం తమ వంతు భాగస్వామ్యం ఉండేలా ప్రతి ఒక్కరూ ఆర్థికంగా విరివిగా విరాళాలు అందించి ఉద్యమ సంఘానికి ఊతమివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్ నాయకులు బత్తుల చంద్రశేఖర్, గోపీనాథ్, కృష్ణారెడ్డి, పోతురాజు చంద్రశేఖర్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

UTF ఉద్యమ వార్తలు

# జిల్లాల ప్రాతినిధ్యాలు

### అల్లూరి సీతారామరాజు

ఏజెన్సీలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా యుటిఎఫ్ బాధ్యులు జూన్ 28న పాడేరు ఐటిడిఏ ఉపసంచాలకులకు వినతి పత్రం సమర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వి మహేశ్వరరావు, ఉపాధ్యక్షులు సిహెచ్ నాగేశ్వరరావు కార్యదర్శి పి. దేవుడు ఉపసంచాలకులను కలిసి పలు సమస్యలపై చర్చించారు. ఇంగ్లీషు, బయాలజీ, సోషల్ స్టడీస్, ఎల్ ఎఫ్ ఎల్ తదితర ఉపాధ్యాయ పోస్టులు ఎస్ జి టి లకు ప్రమోషన్లు ఇవ్వాలని, ఆదివాసి మాతృభాష వాలంటీర్లు పునర్నియామకం చేయాలని, తల్లిదండ్రులు కోరుకున్న పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోవాలని, గిరిజన ఉపాధ్యాయుల ప్రమోషన్లకు అవసరమైన స్టడీ లీవ్ మంజూరు చేయాలని, ఉపాధ్యాయ బదిలీలు చేపట్టాలని కోరారు.

### రంపచోడవరం

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా యుటిఎఫ్ జిల్లా శాఖ జూన్ 29న రంపచోడవరం ఐటీడీఏ పిఓ తురాజ్ గొనారేకు వినతి పత్రం సమర్పించింది. పిఓని జిల్లా బాధ్యులు స్వయంగా కలిసి సమస్యలపై ప్రాతినిధ్యం చేశారు. ఉపాధ్యాయ బదిలీలు చేయాలని, ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే పూర్తి చేయాలని, చిన్ని చిన్ని లోపాలకు ఉపాధ్యాయుల జీతాలు నిలుపుదల చేయటం సమంజసం కాదని, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న అందరి విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ఇవ్వాలని, అలాగే ట్రంకు పెట్టలు అందించాలని కోరారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మరియు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 2001 నుంచి పనిచేస్తున్న 77 మంది అన్ ట్రైన్డ్ ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు. అన్ని సమస్యలపై పిఓ సానుకూలంగా స్పందించి వీలైనంత తొందరగా సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వై విల్సన్ బాబు, జిల్లా కార్యదర్శి వి మహేశ్వరరావు ఐటీడీఏ సబ్ కమిటీ కన్వీనర్ కె ఆదిరెడ్డి, జిల్లా కార్యదర్శి జి విశ్వరాజ్, ఐ.టి.డి.ఏ. సబ్ కమిటీ కో-కన్వీనర్ కె.సూరిబాబు పాల్గొన్నారు.

### గుంటూరు

మున్సిపల్ టీచర్లకు ప్రావిడెంట్ ఫండ్ లోన్లు మంజూరు చేయాలని యుటిఎఫ్ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి యం.చిన్నయ్య, కె.ప్రభాజీ కోరారు. జూలై 17న జిఎంసి అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మికి మెమోరాండం అందజేశారు. కుటుంబ అవసరాలు, అనారోగ్య సమస్యలు, పిల్లల ఫీజులు మొదలైన భవిష్యత్ అవసరాల కోసం దాచుకునే పిఎఫ్ ఖాతాల నుంచి లోన్లు మంజూరు కాక రెండు సంవత్సరాల నుంచి ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అడిషనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి, పార్ట్ ఫైనల్ రూపంలో మంజూరు చేస్తామని, అవసరం అయిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్, బి.ప్రసాద్, బాజీబాబా, అజరుకుమార్, ఎ.ప్రసాద్ తదితరులు ఉన్నారు.

### నెల్లూరు

**ఏపిజిఎల్ఐ :** ఏపిజిఎల్ఐ ఆన్ లైన్ ప్రక్రియలో భాగంగా మిస్సింగ్ క్రెడిట్ మరియు రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల క్లోజర్స్, లోన్లు మొదలగు అంశాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం యుటియఫ్ నెల్లూరు జిల్లా శాఖ ఏపిజిఎల్ఐ అసిస్టెంట్ డైరెక్టర్‌ని జూలై 16న కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ ఈ సమస్యను రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించుటకు కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ, జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి, ఖాజావలి, బాలయ్య మరియు కుటుంబ సంక్షేమ బోర్డు జిల్లా కోశాధికారి జమీర్ అహ్మద్, నెల్లూరు రూరల్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

**మెడికల్ రీయింబర్స్‌మెంట్ :** మెడికల్ బోర్డు అసిస్టెంట్ డైరెక్టర్ ని యుటియఫ్ నెల్లూరు జిల్లా శాఖ జూలై 16న కలిసి ఉపాధ్యాయుల మెడికల్ రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన సమస్యల గురించి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్స్ అప్రూవల్ చేయటంలో జాప్యాన్ని తగ్గించాలని, ఏప్రిల్ నెల తర్వాత వచ్చే బిల్స్ ప్రభుత్వ ఉత్తర్వులు లేని కారణంగా తీసుకొనకపోవడం సరికాదని ఆరు నెలల లోపల సబ్మిట్ చేసుకొనకపోతే ల్యాప్స్ అవుతాయి కాబట్టి తీసుకొని ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చిన తర్వాత శాంక్షన్ చేయవలసిందిగా కోరడం జరిగింది. అసిస్టెంట్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శి సివి రమణ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ నాయకులు బత్తుల చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయుల కొరత :** ఉపాధ్యాయుల కొరత ఎక్కువగా ఉన్న పాఠశాలలకు డిప్యుటేషన్‌పై ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని డి.ఇ.ఓ.కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ, జిల్లా సొసైటీ అధ్యక్షులు ఎం.సి.అచ్చయ్య, జిల్లా కార్యదర్శి ఎన్. మధుసూదన్ రావు మరియు నెల్లూరు నగర శాఖ నాయకులు పాల్గొన్నారు.

## మాష్టారు మీనా కబ్బారావు కుటుంబానికి యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి చెక్ పంపిణీ

అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలో ఉపాధ్యా యుడిగా పని చేస్తూ ఇటీవల మరణించిన ఉపాధ్యాయుడు మీనా కబ్బారావు కుటుంబానికి జూలై 7న యు.టి.ఎఫ్. కుటుంబ సంక్షేమ నిధి నుండి మూడు లక్షల రూపాయలు చెక్‌ను మీనా కబ్బారావు మాస్టారు సతీమణి శ్రీమతి సుజాతకి యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి జిల్లా ప్రధాన కార్యదర్శి యన్.గోవింద రాజులు యు.టి.ఎఫ్. జిల్లా అధ్యక్షులు వై.విల్సన్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావుల అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.కిష్టయ్య, జిల్లా సహాధ్యక్షురాలు యం.కవిత, ఆంధ్రయ్య, ఐ.టి.డి.ఏ.సబ్ కమిటీ కన్వీనర్ యు.వెంకటనారాయణ, జిల్లా కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, సమీప మండలాల అధ్యక్ష, ప్రధాన



కార్యదర్శులు బి.ముత్తయ్య, పి.కన్నారావు ఎ.నాగేశ్వరరావు, మరియు ముఖ్య నాయకులు కె.బ్రహ్మయ్య, కె,భీమయ్య, బి.నాగేశ్వరరావు, బి.నారాయణ, కెవాసు, యన్.రామకృష్ణ, కె.తులసి, బి.సీత, సత్యవతి, కె.శాంత, ధనలక్ష్మీ, కె.రత్న కుమారి, యం.సుజాత, యన్.ప్రసాద్, బి.ఆనంద్, విజయ్, కె.ప్రభాకర్, బి.సత్యనారాయణ, కె.ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ కుటుంబాలకు అండగా నిలవడమే యుటిఎఫ్ లక్ష్యం

సూళ్లూరుపేటలో జూలై 10న గుండె పోటుతో మరణించిన దావులూరు అరుణ గారికి నివాళులు అర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు తిరుపతి జిల్లా యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ సంఘం తరపున ఒక లక్ష రూపాయల చెక్కును అందించారు.

ఈ సందర్భంగా తిరుపతి జిల్లా యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్ ఎస్ నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యా యులు అనేక కష్ట నష్టాలు కోర్చి జీవితాలను కొనసాగిస్తున్నారని, అలాంటి సందర్భంలో అకాల మరణం చెందడం ద్వారా వాళ్ల కుటుంబాలకు తక్షణం ఆర్థికపరమైన భరోసాని ఇవ్వడానికి యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ సంఘం ఏర్పడిందని, ఈ సంఘం ద్వారా మరణించిన ఉపాధ్యాయ కుటుంబాలకు అప్పటికప్పుడు లక్ష రూపాయల వరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జి జే రాజశేఖర్, కుటుంబ సంక్షేమ సంఘం కార్యదర్శి మోహన్ బాబు, కోశాధికారి రాజేష్ బాబు, జిల్లా సహాధ్యక్షులు కె.ఎస్.బి.సూర్యప్రకాష్, జిల్లా కార్యదర్శులు మస్తానయ్య, ప్రభాకర్, నాయంకులు కె.ఎం.ఎస్.సునీల, భక్తవత్సలం, శివకుమార్, బాబు, రామమూర్తి, జనార్దన్, నవీన్, వెంకటస్వామి, సుబ్రమణ్యం, భాస్కర్, ఉషారాణి, రాజేశ్వరి, యామిని మరియు అరుణ మేడం గారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### అన్నమయ్య

అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి ఎస్.ఎస్.సి. మూల్యాంకన విధుల్లో పాల్గొన్న ఉపాధ్యా యులు, ప్రధానోపాధ్యా యులకు వెంటనే వారికి చెల్లించాల్సిన టిఎ, డిఎ రెమ్యునరేషన్ చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని, పరిష్కరించకపోతే డీఈఓ కార్యాలయం దగ్గర ఆందోళన చేపడతామని యుటియఫ్ అన్నమయ్య జిల్లా శాఖ ప్రాతినిధ్యం చేసింది.

అలాగే అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ని కలిసి విన్నవించడం జరిగిందని సమస్య పరిష్కారం గత సంవత్సర మూల్యాంకన రెమ్యునరేషన్ చెల్లింపులో అలసత్వం ప్రదర్శించిన సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శు హరిప్రసాద్, జాబీర్, చంద్రశేఖర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కడప

1998, 2008 డీఎస్సీకి సంబంధించిన ఎంటీఎస్ ఉపాధ్యా యులకు వేసవిలో నిర్వహించిన శిక్షణా తరగతులకు రెమ్యునరేషన్‌ను చెల్లించాలని జూలై 10న కడప జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో పరిపాలనాధి కారి మునీర్ ఖాన్‌ను ఎం.టి.ఎస్ ఉపాధ్యాయులతో కలిసి వినతి పత్రం సమర్పించారు.

శిక్షణా తరగతుల రుసుము చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎం.టి.ఎస్ ఉపాధ్యాయులకు 11 నెలల వేతనం మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తున్నదని మే నెల జీతం చెల్లించడం లేదని తెలిపారు. అందువల్ల మే నెలలో జరిగిన శిక్షణా తరగతులకు ఐదు రోజుల జీతం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట మండల అధ్యక్షులు సుబ్బారెడ్డి,ఎమ్ టి ఎస్ ఉపాధ్యాయులు సుభాన్ భాష, వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మధ్యంతర కౌన్సిల్




**నెల్లూరు**

కావలి లోని మన్నెం గోపాలకృష్ణారెడ్డి కళ్యాణమండపంలో యు.టి.ఎఫ్. జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం అధ్యక్షులు ఏ.వి. శేషులు గారి అధ్యక్షతన జూలై 21న జరిగింది.

ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ – విద్యా రంగానికి పునాది తరగతులు నిర్వహించే ప్రాథమిక పాఠశాలల వ్యవస్థను పరిరక్షించే బాధ్యతను ఉపాధ్యాయులు, ప్రభుత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక పాఠశాలు బలహీనపడిపోతే భవిష్యత్ లో ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థ వుండని పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. ఎస్.సి.ఇ.ఆర్.టి. ని మరుగుపర్చి ఎన్.సి.ఇ.ఆర్.టి. సిలబస్ ప్రవేశపెట్టడం సరికాదన్నారు.

రాష్ట్ర కార్యదర్శి ఎన్ నవకోటేశ్వరరావు మాట్లాడుతూ... ప్లస్ టూ పాఠశాలలలో పర్మినెంట్ అధ్యాపకులను నియమించాలని, 2003 డి.ఎస్.సి. ఉపాధ్యాయులకు పాత పెన్షనను అమలు చేయాలని, బోధనేతర కార్యక్రమాలను రద్దు చేయాలని కోరారు.

జిల్లా అధ్యక్షులు వి.వి. శేషులు మాట్లాడుతూ తల్లిదండ్రులూ , ఉపాధ్యాయుల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా విద్యా రంగాన్ని ప్రభుత్వం బలోపేతం చేయడానికి కృషి సలపాలని కోరారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి. చలపతి శర్మ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి దశలవారి విజ్ఞాపన పత్రాలను ఇవ్వాలని రాష్ట్ర సంఘం పిలుపు నిచ్చిందని, అందులో భాగంగా జిల్లా అధికారులకు, శాసనమండలి సభ్యులకు, మంత్రులకు, విజ్ఞాపనలు – తదుపరి – ముఖ్యమంత్రికి ఉత్తరాల ద్వారా విజ్ఞాపన చేయాలనీ, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విస్తృతంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యురాలు బి. శ్రీదేవి, జిల్లా గౌరవాధ్యక్షులు కె వెంకటేశ్వర్లు సహాధ్యక్షులు ఎం.సి. అచ్చయ్య, కోశాధికారి ఎ. మురళీధరరావు, జిల్లా కార్యదర్శులు బి. మాధవరావు, కె.నాగిరెడ్డి, ఎస్.కె. ఖాజావలి, ఎన్ సురేంద్ర బాబు, జి.దయాకర్, ఎన్ మధుసూదనరావు. ఇ.బాలరాగయ్య, కె.వి. శ్రవణకుమార్, ఎం. రవిబాబు, ఎం. గంగాధరం, పి. వెంకటేశ్వర్లు మరియు జిల్లా కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## ఫలించిన యుటిఎఫ్ రాయబారం
## విధుల్లోకి ఆదివాసి మాతృభాషా వాలంటీర్లు

అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలో పాఠశాలలలో నెలకొన్న పలు సమస్యలను మన్యం జిల్లా యుటిఎఫ్ శాఖ జూన్ 27న ఐటీడీఏ, పాడేరు గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు దృష్టికి తీసుకెళ్లింది. ఆదివాసి మాతృభాషా వాలంటీర్ల పోస్టులను కూడా పునరుద్ధరించాలని వినతి పత్రంలో యుటిఎఫ్ కోరింది. ఈ మేరకు అధికారులతో కూడా చర్చలు జరిపింది. వారు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని సూత్రప్రాయంగా తెలిపారు. మన్యం మారుమూల గ్రామాల్లో ఆదివాసి మాతృభాష వాలంటీర్లును విధుల్లోకి తీసుకోవాలని ఐటీడీఏ పీవో వి అభిషేక్ జూలై 3న ప్రకటించడంతోపాటు ఉత్తర్వులు జారీ చేశారు. యుటిఎఫ్ జరిపిన రాయబారం ఫలించడంతో తిరిగి విధుల్లో చేరిన ఆదివాసి మాతృభా వాలంటీర్లు సంతోషం వ్యక్తం చేశారు.



### ఐక్యఉపాధ్యాయ

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సం॥ల చందా | రూ. | 375.00 |
| అర్థ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 850.00 |

# ప్రభుత్వ ఉత్తర్వులు

**తల్లికి వందనం, స్టూడెంట్ కిట్స్ పథకాల కొరకు నోటిఫికేషన్ ఉత్తర్వులు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**ABSTRACT**

School Education - Applying for Sub AUA (Authentication user Agency) under Regulation 15 of Aadhaar (Authentication) Regulation, 2016 - Notification under section 7 of the Aadhaar (Targetted Delivery of Financial and other subsidies, benefits and service) Act, 2016(Act No.18 of 2016) for the schemes of “Talliki Vandanam” “Student kits” etc. - Orders - Issued.

**G.O.Ms.No. 29** **Dated:09.07.2024**

**Read the following**

**SCHOOL EDUCATION (GENERAL) DEPARTMENT**

From the Commissioner of School Education, file No. 9048451/2024/GENERAL-ESE01 (Computer No.1275405)

***

**ORDER:**

The following Notification shall be published in the extraordinary issue of Andhra pradesh Gazette, Dated: 09.07.2024.

**NOTIFICATION**

Whereas, the use of Aadhaar as an identity document for delivery of services or benefits or subsidies simplifies the Government delivery process, brings in transparency and efficiency, and enables beneficiaries to get there entitlements directly in a convenient and seamless manner by obviating the need to produce multiple documents to prove one’s identity;

And whereas the School Education Department administers Disbursement of Entitlements to Students under “Talliki Vandanam” program and the “Student Kits” Distribution etc. These program(s) aim to provide essential support to students and Government schools across the state. This includes providing school supplies such as Textbooks, Notebooks, Uniforms, Shoes, Belt, Tie, Socks, and other materials, as well as offering financial assistance to mothers or guardians of school-going children. The Department provides these benefits to the respective beneficiaries under the mentioned schemes:

| Scheme | Description |
|---|---|
| TALLIKI VANDANAM | As a part of Government Assured Flagship Programs, the Government under “TALLIKI VANDANAM” scheme is providing financial assistance of Rs.15,000/- per annum to each mother or recognized guardian who is below poverty line household and sending their children to schools/colleges i.e., from Classes I to XII. |
| STUDENT KITS | Under Vidya Kanuka, the Government school students of Classes I to XII are provided with the following benefits:<br>(i) Bilingual Textbooks (English content on one page and Telugu version on the opposite page)<br>(ii) Notebooks and Workbooks<br>(iii) Three pairs of Uniforms with stitching charges<br>(iv) A pair of Shoes and two pairs of Socks<br>(v) A Belt and a School Bag<br>(vi) Pictorial dictionary, Oxford dictionary |

**TALLIKI VANDANAM:**

Talliki Vandanam, aims to ensure that no child misses out on education due to poverty. This innovative scheme supports mothers in sending their children to school regularly, significantly reducing t he dropout rate.

The government provides a direct annual financial assistance of Rs.15,000/- to mothers whose children are studying from Class-I to ClassXII, ensuring a 75% attendance duly processing the required validations for identifying the eligible BPL families.

**STUDENT KITS:**

To provide basic entitlements and give a feeling of dignity and selfrespect to the child and cause equality among the ch ildren in the schools, the Government is supplying Students kit consisting of a Bag, 3 pairs of Uniforms including stitching charge, a Belt, a pair of Shoes and two pairs of Socks, Textbooks, Notebooks, Workbooks, and an English to Telugu Oxford Dictionary.

This significant al location has led to a notable enhancement in the dignity of government school students and a considerable surge in student enrolment in government schools.

And whereas, the Scheme involves recurring expenditures incurred from the consolidated fund of State Government of Andhra Pradesh; Now, therefore, in pursuance of Section 7 of the Aadhaar (Targeted delivery of Financial and Other Subsidies, Benefits, and Services) Act, 2016 (18 of 2016) (hereinafter referred to as the said Act), the Government of Andhra Pradesh hereby notifies the following, namely: -

1.( 1) An individual desirous of availing the benefits under the schemes shall hereby be required to furnish proof of possession of the Aadhaar number or undergo Aadhaar authentication.

(2) Any individual desirous of availing the benefit under the schemes, who does not possess the Aadhaar number or, has not yet enrolled for Aadhaar, shall be required to make application for Aadhaar enrolment subject to the consent of his parents or guardians (in case of minor students), before registering for the schemes provided that he is entitled to obtain Aadhaar as per section 3 of the said Act and such individuals shall visit any Aadhaar enrolment centre (list available at the Unique Identification Authority of India (UIDAI) website www.uidai.gov.in) to get enrolled for Aadhaar.

(3) As per the regulation 12 of the Aadhaar (Enrolment and Update) Regulations, 2016, the Department shall offer Aadhaar enrolment facilities for the beneficiaries who are not yet enrolled for Aadhaar and in case there is no Aadhaar enrolment centre located in the respective area, the Department shall provide Aadhaar enrolment facilities at convenient locations in coordination with the existing Registrars of UIDAI or by becoming a UIDAI Registrar themselves:

Provided that till the time Aadhaar is assigned to the individual, the benefits under the schemes shall be given to such individual subject to production of the following documents, namely: -

a. If he has enrolled, his Aadhaar Enrolment identification slip; and
b. Any one of the following documents, namely;-
i. Bank or Post Office Passbook with Photo; or
ii. Permanent Account Number **(PAN)** Card; or
iii. Passport; or
iv. Ration Card; or
v. Voter Identity Card; or
vi. MGNREGA card; or
vii. Kisan Photo Passbook; or
viii. Driving license issued by the Licensing Authority under the Motor Vehicles Act, 1988 (59 of 1988); or
ix. Certificate of identify having photo of such person issued by a Gazetted Officer or a Tahsildar on an official letter head; or
x. Any other document as specified by the Department: Provided further that the above documents may be checked by an officer specifically designated by the Department for that purpose.

2. In order to provide benefits to the beneficiaries under the schemes conveniently, the Department shall make all the required arrangements to ensure that wide publicity through media shall be given to the beneficiaries to make them aware of the requirement of Aadhaar under the schemes.
3. In all cases, where Aadhaar authentication fails due to poor biometrics of the beneficiaries or due to any other reason, the following remedial mechanisms shall be adopted, namely:-
   a. In case of poor fingerprint quality, ins scan or face authentication facility shall be adopted for authentication, thereby the Department through its implementing Agency shall make provisions for iris scanners or face authentication along with finger-print authentication for delivery of benefits in seamless manner;
   b. In case the biometric authentication through fingerprints or iris scan or face authentication is not successful, wherever feasible and admissible authentication by Aadhaar One Time Password or Time-based OneTime Password with limited time validity, as the case may be, shall be offered;
   c. In all other cases where biometric or Aadhaar One Time Password or Time-based One-Time Password authentication is not possible, benefits under the Scheme may be given on the basis of physical Aadhaar letter whose authenticity can be verified through the Quick Response code printed on the Aadhahr letter and the necessary arrangement of Quick Response code reader shall be provided at the convenient locations by the Department through its Implementing Agency.
4. In addition to the above, in order to ensure that no bona-fide beneficiary under the schemes is deprived of his due benefits, the Department shall follow the exception handling mechanism as outlined in the Office Memorandum of DBT Mission, Cabinet Secretariat, Government of India dated 19th December, 2017.
5. The Commissioner of School Education, Andhra Pradesh, shall take necessary action accordingly, in the matter.
6. This notification shall come into effect from the date of its publication in the Official Gazette.

**KONA SASIDHAR**
SECRETARY TO GOVERNMENT

***

జీపీఎస్ గెజిట్ ఉత్తర్వులు

Registered No. HSE-49/2016

RIGHT TO INFORMATION

ఆంధ్ర ప్రదేశ్ రాజపత్రము

## THE ANDHRA PRADESH GAZETTE

**PUBLISHED BY AUTHORITY**

W.No.28 AMARAVATI, FRIDAY, JULY 12, 2024 G.296

## PART I - NOTIFICATIONS BY GOVERNMENT, HEADS OF DEPARTMENTS AND OTHER OFFICERS

--x--

## NOTIFICATIONS BY GOVERNMENT

### FINANCE DEPARTMENT
### (HR.III - PENSION, GPF)

ANDHRA PRADESH GUARANTEED PENSION SYSTEM (APGPS) ACT, 2023 COMING INTO FORCE OF THE ACT-NOTIFICATION UNDER SUB-SECTION (3) OF SECTION 1 OF CHAPTER-I OF THE ACT.

[G.O.Ms.No.54, Finance (HR.III - Pension, GPF), 12th June, 2024.]

### NOTIFICATION

In exercise of the powers conferred by sub-section (3) of Section 1 of Chapter-I of the Andhra Pradesh Guaranteed Pension System (APGPS) Act, 2023 (Andhra Pradesh PAcrt aNso.a31d of 2023), the Government of Andhra Pradesh hereby appoints,the 20th October, 2023 as the date on which the provisions of the said Act shall come into force.

**SHAMSHER SINGH RAWAT**
Special Chief Secretary to Government.

***

మోడల్స్ స్కూల్స్‌లో కాంట్రాక్టు ఉపాధ్యాయుల రెన్యువల్ ఉత్తర్వులు

### GOVERNMENT OF ANDHRA PRADESH
### ABSTRACT

School Education - APMS - Permission for renewal of the services of (282) Contract faculty (211 PGTs & 71 TGTs) who are working in the AP Model Schools on contract basis for a period of 11 months from 01.06.2024 to 30.04.2025 - Accorded - Orders - Issued.

**SCHOOL EDUCATTON (PROG.RRR) DEPARTMENT**

**G.O.Rr.No.306** **Dated.25.07.2024**

**Read:-**

From the Commissioner of School Education, Lr, Rc. No. ESE 02-t7021/5212019-MODAL SCHOOL-CSE, datedi22.04.2024.

***

**ORDER:**

In the circumstances stated by the Commissioner of School Education, in the reference read above, Government, after careful consideration of the matter, hereby accord permission to Director of School Education, for renewal of the services of (282) Contract faculty (211 PGTs & 71 TGTs) who are working in AP Model Schools on contract basis for a period of 11 months from 0t.06.2024 to 30.04.2025 with a break of one month, in principle as'no work - no pay', for the academic year 2024-25, for smooth running of academic class work and administrative works in A.P. Model Schools, subject to the existing terms and conditions.

2. The Director of School Education, shall take further necessary action accordingly, in the matter.
3. This order issues with the concurrence of the Finance (HR.II) Department, vide their U.O.No.2227 050/HR-Ii/FIN01- H R0PDPP(OCE) / L28/ 2023, dated : 0 1. 07 .2024.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**KONA SASIDHAR**
Secretary to Government

***

## మెడికల్ రీయింబర్స్‌మెంట్ 31.03.2025 వరకు పొడిగింపు ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**ABSTRACT**

Health, Medical & Family Welfare Department-Medical Reimbursement Scheme under APIMA Rules, 1972 Further extension of Medical Reimbursement Scheme from 01.04.2024 to 31.03.2025 to the employees and pensioners in parallel with Employee Health Scheme, duly following the comprehensive guidelines issued in the G.O.Rt.No.345, HM&FW (1.1) Department, dated: 21.08.2018-Orders Issued.

**HEALTH MEDICAL AND FAMILY WELFARE (1.1) DEPARTMENT**

**G.O.Rt.No.449** **Dated.19.07.2024**

Read the following:

1. G.O.Rt.No.345, HM&FW(I.1) Dept, Dated: 21.08.2018.
2. G.O.Rt.No.168, HM&FW(I.1) Dept, Dated: 14.03.2019.
3. G.O.Rt.No.482,HM&FW(I.1) Dept, Dated: 25.09.2019.
4.,G.O.Rt.No.321,HM&FW(I.1) Dept,Dated: 16.07.2020.
5. G.O.Rt.No.17, HM&FW(I.1) Dept, Dated: 11.01.2021.
6. G.O.Rt.No.192,HM&FW(I.1) Dept, Dated:21.03.2022.
7. G.O.Rt. No.776,HM&FW(I.1) Dept, Dated: 11.10.2022.
8. G.O.Rt.No.341, HM&FW(I.1) Dept, Dated: 10.05.2023.
9. Representations of all the Employees Associations.

***

**ORDER:**

In the G.O.8th read above, Government have issued orders for extending the Medical Reimbursement Scheme under APIMA Rules, 1972 from 01.04.2023 to 31.03.2024 to the employees and pensioners in parallel with Employee Health Scheme, duly following the comprehensive guidelines issued in G.O.Rt.No.345, HM&FW(I.1) Department, Dated:21.08.2018 and requested the Chief Executive Officer, Dr.YSR AHCT, AP to put in place all required mechanisms to ensure hassle free access to Employee Health Scheme for employees and pensioners.

2. Government, after examination of the matter, hereby extend the medical reimbursement scheme for a further period from 01-04-2024 to 31-03-2025 to the employees and pensioners in parallel with Employee Health Scheme (EHS) duly following the comprehensive guidelines issued in the G.O. 1st read above.
3. The Chief Executive Officer, Dr.Nandamuri Taraka Rama Rao Vaidya Seva Trust, AP, Guntur shall take further necessary action in the matter.
4. This order issues with the concurrence of the Finance (FMU, HM&FW) Department vide their U.O.No. FIN01-FMUOPC(HMF1)/65/2022, Computer No.1662056, Dated. 18.07.2024.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**M.T.KRISHNA BABU**
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

***

## మున్సిపల్ స్కూలు అసిస్టెంట్ పదోన్నతులపై వివరణ ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**SCHOOL EDUCATION DEPARTMENT**

**Memo.No:ESE02-13/42/2022-E-VII** **Dt: 04.07.2024**

**Sub :** School Education Department - Municipal Teachers Establishment - Implementation of common orders of the Hon'ble High Court in W.P.Nos.12505, 12344 and 12509 of 2019, dated 03.09.2019, to consider the case of the petitioners for promotion to the post of School Assistatns, Telugu, Hindi and Urdu in the vacancies that arose prior to 10.10.2017 - Clarifiation Issued.

**Ref:**
1. Common orders of the Hon'ble High Court in W.P.Nos. 12505, 12344 and 12509 of 2019, Dated : 03.09.2019.
2. The Hon'ble High Court orders in W.A.No.372 of 2019, Dated:06.11.2019.
3. G.O.Ms.No.84 Municipal Administration and Urban Development (D1) Department, Dated:24.06.2022.
4. Common orders of the Hon'ble High Court in W.A. Nos. 358,359 and 360 of 2019, Dated:27.06.2022.
5. Common orders of the Hon'ble High Court in CC.Nos. 4534,4493 and 4469 of 2022, Dated: 04.11.2023.
6. This office Memo No.ESE02-13/42/2022-E-VII, Dated:02.12.2023.
7. Details received from all the District Edcational Officers in the state (erstwhile districts).
8. This office letter Rc.No.ESE02-13/42/2022-E-VII, Dated : 14.02.2024, addressed to the Government.
9. Govt.Memo.No.1858654/Ser.I/A.2/2022, Dated: 10.03.2024.
10. This office Memo No.ESE02-13/42/2022-E- VII, Dated : 14.03.2024
11. Lr.Rc.No.4534/(D1)/B3/2023, Dt.21.06.2024 of the District Educationl Officer, Guntur.
12. Lr.Rc.No.2133/B2/C1/2024-1, Dated:22.06. 2024 of the District Educational Officer, Kurnool.
13. Representation of Certain petitioners in W.P.Nos. 12505, 12344 and 12509 of 2019.

***

The attention of the District Educational Officer, Guntur, West Godavari, Krishna, Kadapa, Chittoor and Kurnool are invited to the references cited and he is requested to prepare the common seniority list as per pre-amended Rules issued in G.O.Ms.No.322, dated: 07. 12.2016 and G.O.Ms.No.320 dated:07.12.2016 and G.O.Ms. No.324, dated : 07.12.2016 and as per the directions of Hon'ble Court Judgement in W.P.Nos. 12505, 12509 and 12344 of 2019 and issue promotions to the eligible candidates upto the vacancies as on 10.10.2017 and revert the LP Candidates who were promoted as per G.O. Ms.No.82, Finance (HR.II) Dept., Dt.16.05.2017 and not come into the zone of consideration as per common seniority list to avoid further legal complications in the matter.

**MUVVA RAMALINGAM**
Joint Director (SER)

***

# జీపీఎస్ గెజిట్ విడుదల - నిరసనలు




శ్రీకాకుళం



మన్యం




విజయనగరం




విశాఖ



అనకాపల్లి



కోనసీమ




తూర్పుగోదావరి




కాకినాడ




పశ్చిమగోదావరి




ఏలూరు



కృష్ణా



గుంటూరు



పల్నాడు



బాపట్ల



ప్రకాశం

RNI : APMUL/2019/80460 VOL - 5 ISSUE - 08 KRISHNA/VIJAYAWADA PAGES - 36 Date of Pub: 27/07/2024 Date of Posting : 1,2 /08/2024 Lic.No.D/VJ/159/2024-26

# జిపిఎస్ గెజిట్ విడుదల - నిరసనలు



నెల్లూరు




తిరుపతి




చిత్తూరు




అన్నమయ్య




కడప




నంద్యాల




కర్నూలు



అనంతపురం



శ్రీసత్యసాయి

## జిల్లాల ప్రాతినిధ్యాలు



గుంటూరు



నెల్లూరు



అన్నమయ్య



విజయనగరం

TO